

# చైతన్యరథం



సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు


## గ్రంథాలయాలకు రూ.1.40 కోట్ల విలువైన పుస్తకాలు

- ముందుకొచ్చిన ఎమెస్కో విజయకుమార్
- అభినందించిన సీఎం చంద్రబాబు

5



## రైల్వే ప్రాజెక్టుల్లో ఏపీ బెంచ్ మార్క్ కావాలి

- ఉద్యాన ఉత్పత్తుల రవాణాకు కనెక్టివిటీ ఉండాలి
- అమరావతితో కలిపేలా ప్రణాళికలు సిద్ధం చేయాలి
- పోర్టులతో పొరుగు రాష్ట్రాల హింటర్ ల్యాండ్ లింక్
- 2027 నాటి కల్లా 73 అమృత్ రైల్వేస్టేషన్ల అభివృద్ధి
- రాజమండ్రి, విజయవాడ స్టేషన్ల ఆధునికీకరణ
- రైల్వే ప్రాజెక్టులపై సమీక్షలో సీఎం చంద్రబాబు ఆదేశం

2

ఏపీలో లాజిస్టిక్స్ వ్యవస్థను ప్రపంచ స్థాయికి చేర్చడమే లక్ష్యంగా పనిచేస్తున్నాం.. రైల్వే ప్రాజెక్టుల విషయంలో ఏపీని బెంచ్ మార్క్‌గా నిలిపేలా కార్యాచరణ రూపొందించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు రైల్వే శాఖ అధికారులకు సూచించా రు. రాష్ట్రంలో ఉత్పత్తి అవుతున్న 225 లక్షల మెట్రిక్ టన్నుల ఉద్యాన ఉత్పత్తులను దేశంలోని వివిధ మార్కెట్లకు రవాణా చేసేలా ఏపీలో రైల్వే కనెక్టివిటీ పెరగాలని స్పష్టం చేశారు. సచివాలయంలో బుధవారం రాష్ట్రంలోని రైల్వే ప్రాజెక్టులపై  ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించారు.  పొరుగు రాష్ట్రాల్లోని హింటర్ ల్యాండ్‌ను ఏపీ పోర్టులతో అనుసంధానించేలా ప్రణాళి కలు రూపొందించాలని స్పష్టం చేశారు.

## నియోజకవర్గానికో సూపర్‌స్పెషాలిటీ ఆస్పత్రి



- ప్రజారోగ్యంపై అవగాహనకు ఓ టాస్క్‌ఫోర్స్
- సిటిజన్ హెల్త్ స్క్రీనింగ్‌కు ప్రాధాన్యం ఉండాలి
- 72.73 లక్షల మందికి ఆరోగ్య పరీక్షలు
- ఏప్రిల్ 1 నుంచి యూనివర్సల్ హెల్త్ పాలసీ
- రాష్ట్ర వ్యాప్తంగా త్వరలో సంజీవని ప్రాజెక్టు విస్తరణ
- వైద్యారోగ్య శాఖపై సమీక్షలో సీఎం చంద్రబాబు
- మేల్ ఎంపీహెచ్‌ఏల నియామకానికి గ్రీన్‌సిగ్నల్
- వారిని వెంటనే విధుల్లోకి తీసుకోవాలని ఆదేశం

6

ప్రజల ఆరోగ్య వివరాలను నమోదు చేసి పర్యవేక్షించేలా చేపట్టిన సంజీవని ప్రాజెక్టును త్వరలో రాష్ట్ర వ్యాప్తంగా విస్తరిం చాలని ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారులను ఆదేశించారు. ప్రజారోగ్యాన్ని మెరుగుపర్చేలా దిశానిర్దేశం చేశారు. ఏప్రిల్ నుంచి రాష్ట్రంలో యూనివర్సల్ హెల్త్ పాలసీ అమల్లోకి రానున్న క్రమంలో ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారనే అంశంపై ముఖ్యమంత్రి ఆరా తీశారు. మేల్ ఎంపీహెచ్‌ఏల నియామకానికి గ్రీన్‌సిగ్నల్ ఇచ్చారు.

## కృష్ణవేణి జీవితం ఈ తరానికి మార్గదర్శకం

- పుస్తకాన్ని ఆవిష్కరించడం సంతోషంగా ఉంది సీఎం చంద్రబాబు నాయుడు
- 'మీర్జాపురం రాణి-కృష్ణవేణి' పుస్తకావిష్కరణ

2



# ఏపీ క్యాబినెట్‌లో 35 అంశాలకు ఆమోదం

- పీపీపీ పద్ధతిలో పిడుగురాళ్ల వైద్యకళాశాల అభివృద్ధి
- అర్జున గ్రహీత జ్యోతికి గ్రూప్ 1 ఉద్యోగం, స్థలం
- హడ్కో నుంచి రూ.4,451 కోట్ల ప్రభుత్వ రుణం
- అమరావతిలో వీధిపోటు ప్లాట్లకు ప్రత్యామ్నాయ ప్లాట్లు
- అక్కడ భూములు లేని పేదలకు పించన్ల మంజూరు
- తితిదే పరిధిలో పలు పోస్టుల అప్‌గ్రేడ్, భూకేటాయింపులు
- కృష్ణాపట్నం పోర్టుకు అటవీ భూముల బదిలీకి నిర్ణయం
- లడ్డూ తయారీలో కల్తీ నెయ్యి నివేదికపైనా చర్చ
- వివరాలు వెల్లడించిన మంత్రి కొలుసు పార్థసారథి

3

ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన బుధవారం సచివాల యంలో క్యాబినెట్ సమావేశం జరిగింది. సీఎం చంద్రబాబు అధ్యక్షతన జరిగిన ఈ భేటీలో 35 అజెండా అంశాలకు కేబినెట్ ఆమోదం తెలిపింది. అమరావతిలో వీధిపోటు ప్లాట్లకు ప్రత్యామ్నాయ ప్లాట్లు, అక్కడ భూములు లేని పేదలకు పింఛన్ల మంజూరు, తితిదే పరిధిలో పలు పోస్టుల అప్‌గ్రేడ్, భూ కేటాయింపులు, పీపీపీ పద్ధతిలో పిడుగురాళ్ల  వైద్యకళాశాల అభివృద్ధికి ఆమోదం తెలిపారు. అర్జున గ్రహీత జ్యోతికి గ్రూప్ 1 ఉద్యోగం, స్థలం, హడ్కో నుంచి రూ.4,451 కోట్ల రుణానికి నిర్ణయం తీసుకున్నారు. తితిదే లడ్డూ తయారీలో ఉపయోగించే నెయ్యిలో కల్తీపై సిట్ ఇచ్చిన నివేదికపై కూడా మంత్రివర్గ భేటీలో చర్చ జరిగింది. సిట్ నివేదికపై వైకాపా చేస్తున్న దుష్ప్రచారంపై చర్చించారు. సిట్ నివేదిక అధికారికంగా వచ్చిన తర్వాత..దానిపై స్పందించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు మంత్రులకు సూచించారు. పలు అంశాలపై తీసుకున్న నిర్ణయాలను మంత్రి కొలుసు పార్థసారథి మీడియాకు వివరించారు.

# మహాపాపం చేసి బుకాయించుకుంటారా..

- లడ్డూలో కల్తీ నిర్ధారణ నివేదికలో బహిర్గతం
- ప్రసాదాన్ని అపవిత్రం చేయటం క్షమించరాని నేరం
- అయినా కూడా వక్రీకరించి తప్పుదోవ పట్టిస్తున్నారు
- జగన్‌రెడ్డిపై మంత్రి నారా లోకేష్ ధ్వజం

7

తిరుపతి లడ్డూలో కల్తీ నెయ్యి వ్యవహారంలో మహాపాపం చేసి బుకాయించుకుంటున్నారని జగన్‌రెడ్డిపై మంత్రి నారా లోకేష్ ధ్వజమెత్తారు. పవి త్రమైన తిరుపతి లడ్డూలో కల్తీ జరిగిందని నిర్ధారణ అయ్యాక కూడా నివేదికను వక్రీకరిస్తూ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని మండిపడ్డారు. పాలే లేని కల్తీ నెయ్యిని సృష్టించి దేవుడి ప్రసాదాన్ని అపవిత్రం చేయటం క్షమించరాని నేరమన్నారు.



## గంజాయి, డ్రగ్స్ నిర్మూలనపై ప్రజల్లో సంతృప్తి

- 70 శాతం మంది సానుకూలంగా ఉన్నారు
- పూర్తిగా అరికట్టే వరకు అప్రమత్తంగా ఉండాలి
- ఎన్జీవోల ఆధ్వర్యంలో డీ-అడిక్షన్ కేంద్రాలు
- కేజీ నుంచి పీజీ వరకు డ్రగ్-ఫ్రీ ఏపీ కరిక్యులమ్
- మంత్రుల ఉపసంఘం సమావేశంలో మంత్రి లోకేష్
- గంజాయి, మాదక ద్రవ్యాల నియంత్రణపై సమీక్ష

7



## చిన్నారులను సోషల్ మీడియాకు దూరంగా ఉంచాలి

- నిషేధంపై ఇతర దేశాల విధానాల అధ్యయనం
- ఫేక్ పోస్టులు పెట్టే వారిపై కఠినచర్యలు చేపట్టాలి
- సుప్రీంకోర్టు గైడ్ లైన్స్‌తో మార్గదర్శకాలు రూపొందించాలి
- మంత్రుల బృందం సమావేశంలో నారా లోకేష్

7

## వెలిగొండ పూర్తి కాకుండానే జాతికి అంకితం

- క్రెడిబిలిటీ కోల్పోయి క్రెడిట్ చోరీ గురించి మాటలా
- దమ్ముంటే ప్రాజెక్టులపై అసెంబ్లీకి వచ్చి చర్చించాలి
- సాక్ష్యాలతో సహా వైసీపీకి మంత్రి నిమ్మల కౌంటర్


11






# రైల్వే ప్రాజెక్టుల్లో ఏపీ బెంచ్ మార్క్ కావాలి

అమరావతి(చైతన్యరథం): ఏపీలో లాజిస్టిక్స్ వ్యవస్థను ప్రపంచ స్థాయికి చేర్చడమే లక్ష్యంగా పనిచేస్తున్నాం.. రైల్వే ప్రాజెక్టుల విషయంలో ఏపీని బెంచ్ మార్క్‌గా నిలిపేలా చూడాలని ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు రైల్వే శాఖ అధికారులకు సూచించారు. రాష్ట్రంలో ఉత్పత్తి అవుతున్న 225 లక్షల మెట్రిక్ టన్నుల ఉద్యాన ఉత్పత్తులను దేశంలోని వివిధ మార్కెట్లకు రవాణా చేసేలా ఏపీలో రైల్వే కనెక్టివిటీ పెరగాలని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. దీనికి అనుగుణంగా యాక్షన్ ప్లాన్ సిద్ధం చేయాలని సీఎం అధికారులను ఆదేశించారు. సచివాలయంలో బుధవారం రాష్ట్రంలోని రైల్వే ప్రాజెక్టులపై ముఖ్యమంత్రి ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించారు. పొరుగు రాష్ట్రాల్లోని హింటర్ ల్యాండ్‌ను ఏపీ పోర్టులు అన్నింటితో అనుసంధానించేలా ప్రణాళికలు రూ పొందించాలని స్పష్టం చేశారు. తెలంగాణా, ఛత్తీస్‌ఘడ్, మధ్య ప్రదేశ్ తదితర రాష్ట్రాల నుంచి ఏపీ పోర్టులకు రైల్ రవాణాకు నెలకొన్న అవకాశాలనూ చర్చించారు. రాష్ట్రంలో ప్రతీ 50 కిలో మీటర్లకు ఒక పోర్టు, ఫిషింగ్ హార్బర్లు వస్తున్నాయని... మూలపేట, విశాఖ, కాకినాడ, మచిలీపట్నం, రామాయపట్నం, కృష్ణపట్నం పోర్టులతో ప్రధాన లైన్లను త్వరితగతిన కనెక్టు చేయాలని సీఎం అన్నారు. తిరుపతి-రేణిగుంట ప్రాంతం కూడా పారిశ్రామిక హబ్‌గా తయారవుతోందని, దీనిని కూడా ప్రధాన రైల్వే మార్గాలతో అనుసంధానిస్తే పారిశ్రామిక ఉత్పత్తులను వేగంగా, తక్కువ వ్యయానికే రవాణా చేసేందుకు వీలుంటుందని చెప్పారు. ఇచ్ఛాపురం-తడ మధ్య 4 వరుసల రైల్వే లైన్లు నిర్మిం చేందుకు కార్యాచరణ చేపట్టాలని ముఖ్యమంత్రి సూచించారు. వచ్చే మూడేళ్లలో ఇది కార్యరూపం దాల్చేలా డీపీఆర్ తయారు చేయాలని రైల్వే శాఖ అధికారులను ఆదేశించారు. ఈ మార్గంలో ఎక్కడ 2 లైన్లు, ఎక్కడ 3 లైన్లు ఉన్నాయనే దానిపై అధ్యయనం చేసి 4 వరుసల లైన్ నిర్మాణానికి యాక్షన్ ప్లాన్ రూపొందించా లన్నారు. ఇందుకు అవసరమైన భూమిని కేటాయించేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. రైల్వే ప్రాజెక్టుల పర్యవేక్షణ, భూసేకరణ... తదితర ప్రక్రియలకు రాష్ట్రంలోని 25 పార్లమెంటు నియోజకవర్గాల వారీగా డిప్యూటీ



- ఉద్యాన ఉత్పత్తుల రవాణాకు కనెక్టివిటీ ఉండాలి
- అమరావతితో కలిపేలా ప్రణాళికలు సిద్ధం చేయాలి
- పోర్టులతో పొరుగు రాష్ట్రాల హింటర్ ల్యాండ్ లింక్
- 2027 నాటి కల్లా 73 అమృత్ రైల్వేస్టేషన్ల అభివృద్ధి
- రాజమండ్రి, విజయవాడ స్టేషన్ల ఆధునికీకరణ
- రైల్వే ప్రాజెక్టులపై సమీక్షలో సీఎం చంద్రబాబు ఆదేశం

తహసిల్దార్లను నియమించాలని రాష్ట్ర ఉన్నతాధికారులను సీఎం ఆదేశించారు. దేశంలో జాతీయ రహదారుల నిర్మాణం ఎంత వేగంగా సాగుతుందో, అంతే వేగం రైల్వే లైన్లు, రైల్వే ప్రాజెక్టుల నిర్మాణం జరగాల్సి ఉందన్నారు. ఏపీని యూనిట్‌గా తీసుకుని రైల్వే ప్రాజెక్టుల పనులను త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. అమృత్ పథకం కింద ఎంపికైన రాష్ట్రంలోని 73 రైల్వే స్టేషన్లను 2027 కల్లా అభివృద్ధి చేయాలని అధికారులకు ముఖ్యమంత్రి స్పష్టం చేశారు.

## రాయలసీమ - కోస్తాంధ్ర మధ్య కనెక్టివిటీ పెంచండి

రాయలసీమ - కోస్తాంధ్ర మధ్య కనెక్టివిటీ పెంచేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. విశాఖ, విజయవాడ, గుంతకల్, గుంటూరు, రేణిగుంట తదితర రైల్వే జంక్షన్లలో రద్దీ తగ్గించే అంశంపైనా పరిష్కారాన్ని చూపాలని నిర్దేశించారు. రాజధాని అమరావతిని కలుపుతూ ఎర్రుపాలెం-నంబూర్ కొత్త రైల్వేలైన్ నిర్మాణ ప్రతిపాదనను త్వరగా పట్టాలెక్కించాలని రైల్వే అధికారు లకు సూచించారు. బెంగళూరు, హైదరాబాద్, చెన్నై సహా అన్ని ప్రధాన నగరాలను అమరావతి కోర్ కేపిటల్‌తో కలిపేలా ప్రణా ళికలు సిద్ధం చేయాలని ముఖ్యమంత్రి ప్రతిపాదించారు. కడప- బెంగుళూరు కొత్త బ్రాడ్ గేజ్ లైన్ పైనా వేగంగా చర్యలు చేపట్టాలన్నారు. విజయవాడ, గుంటూరులలో ప్రస్తుతం ఉన్న టెర్మినళ్లను విస్తరించాలని, అమరావతి, గన్నవరం టెర్మినళ్లను నూతనంగా నిర్మించే ప్రతిపాదనల్ని త్వరితగతిన కార్యరూపంలోకి తేవాలని సీఎం దిశానిర్దేశం చేశారు. గోదావరి పుష్కరాల నాటికి రాజమహేంద్రవరం రైల్వే స్టేషన్?ను పూర్తిగా ఆధునీకరించాలని అధికారులకు సీఎం సూచించారు. పుష్కరాలకు వచ్చే భక్తులకు ఇబ్బందులు లేకుండా రైల్వే శాఖ ఇప్పటి నుంచే సన్నద్ధంగా ఉండాలని చెప్పారు. రద్దీని దృష్టిలో పెట్టుకుని అదనంగా 1,012 ప్రత్యేక రైల్ సర్వీసులను నడిపేందుకు, 2,370 రైల్వే కోచ్?లను ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకుంటున్నట్టు రైల్వే అధికారులు వివరించారు. విజయవాడ రైల్వే స్టేషన్‌ను పీపీపీ విధానంలో చేపడుతున్నామని రైల్వేశాఖ అధికారులు ముఖ్యమంత్రికి వివరిం చారు. 2028లో జరిగే కృష్ణా పుష్కరాలను దృష్టిలో ఉంచుకుని ఈ పనులను పూర్తి చేయాలని సీఎం స్పష్టం చేశారు. రాష్ట్రంలో ప్రస్తుతం 808 వరకూ ఉన్న రైల్వే క్రాసింగ్స్‌కు పరిష్కారం చూపేలా... రైల్వే లెవల్ క్రాసింగ్స్ ఇబ్బందులు లేకుండా ఆర్వోబీ, ఆర్‌యూబీల నిర్మాణం చేపట్టాలని సీఎం చెప్పారు. నడికుడి-శ్రీకాళహస్తి రైల్వే లైన్ 2029 మార్చి కల్లా పూర్తి చేయాలని సూచించారు.

## నిర్మాణ దశలో రూ.34,310 కోట్ల విలువైన ప్రాజెక్టులు

రాష్ట్రంలోని గిరిజన ప్రాంతాల నుంచి వివిధ ప్రాంతాలకు రైల్ కనెక్టివిటీ పెంచడంపైనా, విజయవాడ బైపాస్, భద్రాచలం రోడ్-కొవ్వూరు సహా రాష్ట్రంలో వివిధ కొత్త రైల్వే మార్గాలపైనా ముఖ్యమంత్రి సమీక్షించారు. హైదరాబాద్-చెన్నయ్, చెన్నయ్-బెంగళూర్, హైదరాబాద్-బెంగళూరు లైన్లను హై స్పీడ్ రైల్వే కారిడార్లుగా అభివృద్ధి చేసేలా ప్రణాళికలు సిద్ధం చేయాలన్నారు. బెంగళూరు నుంచి చిత్తూరు, తిరుపతి మీదుగా అమరావతికి హైస్పీడ్ రైల్ ప్రాజెక్టు వచ్చేలా చూడాలన్నారు. హైస్పీడ్ రైల్ కారిడార్ కోసం సర్వేలు చేపట్టామని... 864 కిలోమీటర్ల పొడవున చేపట్టే ఈ కారిడార్ కోసం రూ.1,90,907 కోట్ల మేర వ్యయం అవుతుందని ముఖ్యమంత్రికి అధికారులు వెల్లడించారు. ప్రస్తుతం ఏపీలో 2,318 కిలోమీటర్ల పొడవున రూ.34,310 కోట్ల విలువైన మొత్తం 39 కొత్త రైల్వే లైన్ల ప్రాజెక్టులు చేపట్టామని ముఖ్యమంత్రికి రైల్వే అధికారులు వివరించారు. ఈ ఏడాది 201 కిలోమీటర్ల రైల్వే లైన్? నిర్మాణం పూర్తి చేస్తామని తెలిపారు. రైల్వే రూట్ డెన్సిటీ పరంగా రాష్ట్రంలో ప్రతీ వెయ్యి చదరపు కిలోమీటర్ల విస్తీర్ణానికి ఏపీలో 24.82 కిలోమీటర్ల మేర మాత్రమే రైల్వే లైన్లు ఉన్నాయని, తమిళనాడుతో పోల్చుకుంటే చాలా తక్కువగా ఉందని అభిప్రాయం వ్యక్తం చేశారు. రాయలసీమను కోస్తా జిల్లాలతో అనుసంధానించేలా ప్రణాళికలు చేయాలని సూచించా రు. ఈ సమీక్షకు దక్షిణ మధ్య రైల్వే, తూర్పు కోస్తా రైల్వే, దక్షిణ కోస్తా రైల్వే డివిజన్ల జనరల్ మేనేజర్లు, రాష్ట్ర రవాణా, ఆర్థిక, రెవెన్యూ శాఖల ఉన్నతాధికారులు హాజరయ్యారు.

# కృష్ణవేణి జీవితం ఈ తరానికి మార్గదర్శకం

- పుస్తకాన్ని ఆవిష్కరించడం సంతోషంగా ఉంది
- ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు
- 'మీర్జాపురం రాణి-కృష్ణవేణి' పుస్తకావిష్కరణ

అమరావతి(చైతన్యరథం): అలనాటి మేటినటి, దివంగత కృష్ణవేణి జీవిత చరిత్ర 'మీర్జాపురం రాణి-కృష్ణవేణి' అనే పేరుతో సీనియర్ జర్నలిస్ట్ భగీరథ రాసిన పుస్తకాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు బుధవారం సచివాలయంలో ఆవిష్కరించారు. ఆ తరం నటీమణి,గాయని స్టూడియో అధినేత అయిన కృష్ణవేణి జీవితం ఈ తరం వారికి మార్గదర్శకంగా ఉంటుందని, ఈ పుస్తక ఆవిష్కరించడం సంతోషంగా ఉందని సీఎం చంద్రబాబు ఈ సందర్భంగా వ్యాఖ్యానించారు. పుస్తకా విష్కరణలో కృష్ణవేణి కుమార్తె అనురాధాదేవి, నంద మూరి రామకృష్ణ, టీడీపీ సీనియర్ నేత టీడీ జనార్దన్, నిర్మాతలు డీవీకే రాజు, ఉమామహేశ్వర రావు, పర్వత నేని రాంబాబు, కాకాణి బ్రహ్మం, కొత్తపల్లి శ్రీధర్, యువ హీరో అభిరామ్, గుమ్మడి గోపాలకృష్ణ పాల్గొ న్నారు. తన పుస్తకం సీఎం చంద్రబాబు ఆవిష్కరించడం మర్చిపోలేని అనుభవమని రచయిత సంతోషం వ్యక్తం చేశారు.






# ఏపీ క్యాబినెట్‌లో
# 35 అంశాలకు ఆమోదం

అమరావతి(చైతన్యరథం): ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన బుధవారం సచివాలయంలో క్యాబినెట్ సమా వేశం జరిగింది. సీఎం చంద్రబాబు అధ్యక్షతన జరిగిన ఈ భేటీలో 35 అజెండా అంశాలకు కేబినెట్ ఆమోదం తెలిపింది. తితిదే లడ్డూ తయారీలో ఉపయోగించే నెయ్యిలో కల్తీపై సిట్ ఇచ్చిన నివే దికపై కూడా మంత్రివర్గ భేటీలో చర్చ జరిగింది. సిట్ నివేదికపై వైకాపా చేస్తున్న దుష్ప్రచారంపై చర్చించారు. దీనిపై సిట్ నివేదిక తెప్పించాలని కేబినెట్ కోరింది. ఇప్పటికే సీబీఐ ఆధ్వర్యంలోని సిట్ ఛార్జిషీట్ వేసిన విషయాన్ని అధికారులు చెప్పారు. సిట్ నివేదిక అధికారికంగా వచ్చిన తర్వాత..దానిపై స్పందించాలని ముఖ్య మంత్రి చంద్రబాబు మంత్రులకు సూచించారు. పలు అంశాలపై తీసుకున్న నిర్ణయాలను రాష్ట్ర సచివాలయం నాల్గవ భవనం ప్రచా ర విభాగంలో సమాచార పౌర సంబంధాలు, గృహ నిర్మాణ మంత్రి కొలుసు పార్థసారథి మీడియాకు వివరించారు.

- పీపీపీ పద్ధతిలో పిడుగురాళ్ల వైద్యకళాశాల అభివృద్ధి
- అర్జున గ్రహీత జ్యోతికి గ్రూప్ 1 ఉద్యోగం, స్థలం
- హడ్కో నుంచి రూ.4,451 కోట్ల ప్రభుత్వ రుణం
- అమరావతిలో వీధిపోటు ప్లాట్లకు ప్రత్యామ్నాయ ప్లాట్లు
- అక్కడ భూములు లేని పేదలకు పింఛన్ల మంజూరు
- తితిదే పరిధిలో పలు పోస్టుల అప్‌గ్రేడ్, భూకేటాయింపులు
- కృష్ణాపట్నం పోర్టుకు అటవీ భూముల బదిలీకి నిర్ణయం
- లడ్డూ తయారీలో కల్తీ నెయ్యి నివేదికపై చర్చ
- వివరాలు వెల్లడించిన మంత్రి కొలుసు పార్థసారథి



### కేబినెట్ భేటీలో కీలకాంశాలు..

- పిడుగురాళ్ల వైద్యకళాశాలను పీపీపీ పద్ధతిలో అభివృద్ధి చేసే ప్రతిపాదనకు గ్రీన్ సిగ్నల్ ఎస్వీ వర్సిటీ పరిధిలోని 33 ఎకరాల భూమిని వ్యవసాయ మార్కెట్ కమిటీకి బదిలీపై చర్చ
- పలమనేరులో లైవ్ రీసెర్చ్ స్టేషన్ ఏర్పాటుకు భూ బదిలీ ప్రతిపాదనకు ఆమోదం
- అర్జున అవార్డు గ్రహీత జ్యోతికి విశాఖలో 500 చదరపు గజాలస్థలం ఇచ్చేందుకు ఆమోదం. డిగ్రీ తర్వాత గ్రూప్ 1 ఉద్యోగం ఇచ్చే ప్రతిపాదనకు ఆమోదం
- ఏపీ టిడ్కోకు హడ్కో నుంచి రూ. 4,451 కోట్ల ప్రభుత్వ రుణ గ్యారెంటీకి ఆమోదం
- అమరావతి పరిధిలోని వీధిపోటుభూములు పొంది న రైతులకు ప్రత్యామ్నాయ ప్లాట్లకు ఆమోదం
- అమరావతి పరిధిలో భూములు లేని పేదలకు, అనాథ పిల్లలకు పింఛన్ల మంజూరుకు ఆమోదం
- తితిదే పరిధిలో పలు పోస్టుల అప్‌గ్రేడ్, పలు సంస్థలకు భూకేటాయింపులకు ఆమోదం
- అల్లూరి జిల్లా నందకోటలో పర్యాటక శాఖ ఫైవ్ స్టార్ రిసార్ట్, కన్వెన్షన్ సెంటర్, థీమ్ పార్కు ఏర్పాటుకు భూకేటాయింపులకు ఆమోదం
- పలు జలవనరుల ప్రాజెక్టులకు ఆర్థిక అనుమతులకు ఆమోదం
- ఇంధనశాఖలో పలుపరిపాలన అనుమతులకు ఆమోదం
- తిరుపతి, విశాఖపట్నం శిల్పారామం ప్రాజెక్టుల కోసం వీ/ం గార్డెన్సిటీ రియాల్టీ ప్రైవేట్ లిమిటెడ్‌కు జారీ చేసిన ఎల్వోఐలను రద్దు చేసి కొత్తగా ఈఓఐలను ఆహ్వానించాలని మంత్రివర్గ నిర్ణయం
- పీపీపీ విధానంలో గుంటూరు శిల్పారామంలో సాంస్కృతిక కేంద్రం, వినోద జోన్ అభివృద్ధికి నిర్ణయం
క్యాబినెట్‌లో ఆమోదించించిన అజెండా అంశాలు

### ఎస్వీయూ నుంచి ఏఎంసీకి భూమి బదిలీ

*పశుసంవర్థక, డెయిరీ అభివృద్ధి, మత్స్యకార శాఖ:* చిత్తూరు జిల్లా పలమనేరులోని లైవ్ స్టాక్ రీసెర్చ్ స్టేషన్‌కు చెందిన 33 ఎకరాల భూమిని శ్రీ వెంకటేశ్వ ర వెటర్నరీ యూనివర్సిటీ నుంచి అగ్రికల్చర్ మార్కెట్ కమిటీ, పలమనేరుకు బదిలీ చేయడానికి అనుమతి ఇచ్చింది. అగ్రికల్చర్‌మార్కెట్ కమిటీ పరిహార మొత్తం చెల్లించి, నిర్ణయించిన ప్రక్రియ ప్రకారం భూమి స్వాధీనం చేసుకు ని అగ్రికల్చర్ మార్కెట్ కమిటీని స్థాపించడానికి అనుమతి ఇచ్చింది. చిత్తూరు జిల్లా పలమనేరులో వ్యవసాయ ఉత్పత్తులు పెరగడం వల్ల ప్రస్తుతం ఉన్న మార్కెట్ యార్డ్ సరిపోవడం లేదు. అందుకే శ్రీ వెంకటేశ్వర వెటరినరీ యూనివర్సిటీకి చెందిన 33 ఎకరాల భూమిని మార్కెట్ కమిటీకి బదిలీ చేసేందుకు ప్రభుత్వం ఒప్పుకుంది. దీనికి సంబంధించి మార్కెట్ కమిటీ ఇప్పటికే రూ. 1.45 కోట్లకు పైగా పరిహారం చెల్లించింది. ఈ కొత్త యార్డ్ రావడం వల్ల రైతులకు అమ్మకాలు చేసుకోవడానికి స్థలం దొరు కుతుంది, ట్రాఫిక్ ఇబ్బందులు కూడా తగ్గుతాయి. పలమనేరు పట్టణ పరిధిలో ఉన్న ప్రస్తుత వ్యవసాయ మార్కెట్ కమిటీని రైతు బజార్ సొసైటీకి అప్పగించి వాణిజ్య సౌకర్యాలతో కూడిన ఆధునిక రైతుబజార్‌గా అభివృద్ధి చేయాలని ఆదేశించింది.

### పీపీపీ మోడ్‌లో పిడుగురాళ్ల వైద్య కళాశాల అభివృద్ధి

*ఆరోగ్యం, వైద్యం, కుటుంబ సంక్షేమ శాఖ:* పిడుగురాళ్ల లోని ప్రభుత్వ వైద్య కళాశాలను పీపీపీ మోడ్‌లో అప్‌గ్రేడ్ చేయడానికి జీవో 4, 5, 6, ఆరోగ్యం, వైద్యం, కుటుంబ సంక్షేమ శాఖ జారీ చేసిన ఉత్తర్వులను ఆమోదించింది. పిడుగు రాళ్ళలో 100 ఎంబీబీఎస్ సీట్లతో కొత్త మెడికల్ కాలేజీ ఏర్పాటుకు సంబంధించి ఇచ్చిన ఉత్తర్వులను క్యాబినెట్ ఆమోదించింది. జాతీయ వైద్య కమిషన్ (చీవీజ) నిబంధనల ప్రకారం ఇక్కడి ఆసుపత్రి బెడ్ల సంఖ్యను 330 నుంచి 420కి పెంచారు. ఈ కాలేజీ, ఆసుపత్రి నిర్వహణ కోసం మొత్తం 837 పోస్టులను మంజూరు చేశారు. దీనివల్ల స్థానిక ప్రజలకు మెరుగైన వైద్యంతో పాటు, మెడికల్ విద్యార్థులకు మంచి శిక్షణ అందుతుంది.

### ఏపీ శిల్పారామం సొసైటీకి అధికారాలు

*యువజన, పర్యాటక, సాంస్కృతిక శాఖ:* ఏపీ శిల్పారామం ఆర్ట్స్, క్రాఫ్ట్స్ అండ్ కల్చరల్ సొసైటీ ముఖ్య కార్యనిర్వాహక అధి కారికి కింది అంశాలపై నిర్ణయాలు తీసుకునే అధికారం కల్పించింది.

– శిల్పారామం, తిరుపతిలో కన్వెన్షన్ సెంటర్ విత్ గెస్ట్ రూమ్స్/స్పా, విశాఖపట్నంలో బొటీక్ హోటల్/ కన్వెన్షన్ సెంటర్ అభివృద్ధి కోసం వీ/ం గార్డెన్‌సిటీ రియాలిటీ ప్రైవేట్ లిమిటెడ్ కన్సార్టియంకు జారీ చేసిన లెటర్స్ ఆఫ్ ఇంటెంట్ (ఎల్వోఐఎస్) ను రద్దు చేయడానికి. ఏపీ శిల్పారామం ఆర్ట్స్, క్రాఫ్ట్స్/కల్చరల్ సొసైటీతో కాన్సెషన్ అగ్రిమెంట్, లీజ్ డీడ్ అమలు చేసే షరతును పూర్తిగా షరతులు లేకుండా నెరవేర్చడంలో విఫల మవడం దృష్ట్యా ఎల్వోఐ జారీ చేసిన తేదీ నుంచి 30 రోజుల్లోపు ఈ నిర్ణయం తీసుకోవడం జరిగింది.

– వీ/ం గార్డెన్‌సిటీ రియాలిటీ ప్రైవేట్ లిమిటెడ్ చెల్లించిన బిడ్ సెక్యూరిటీ, ఇతర చెల్లింపులను ఆర్ఎఫ్‌పీ షరతుల దృష్ట్యా జప్తు చేయడానికి.

– భూముల కోసం కొత్తగా ఎక్స్‌ప్రెషన్ ఆఫ్ ఇంటరెస్ట్‌ను ఆహ్వానించి, ఆసక్తి ఉన్న పెట్టుబడిదారులందరికీ ప్రస్తుత మార్కెట్ సామర్థ్యాన్ని ప్రతిబింబించే ప్రతిపాదనలను సమర్పించే అవకాశం కల్పించడానికి ఏపీ శిల్పారామం సొసైటీ ముఖ్య కార్యనిర్వాహక అధికారికి అధికారం కల్పించింది.

### జ్యోతికి గ్రూప్ 1 ఉద్యోగం, స్థలం

*యువజన, పర్యాటక, సాంస్కృతిక శాఖ :* అంతర్జాతీయ వేదికలపై ఆంధ్రప్రదేశ్ కీర్తిని చాటిన అగ్రశ్రేణి అథ్లెట్, అర్జున అవార్డు గ్రహీత యర్రాజీ జ్యోతిని ప్రభుత్వం ఘనంగా గౌరవించా లని నిర్ణయించింది. ఒలింపిక్స్‌లో పాల్గొనడం, 2023, 2025 ఆసియా అథ్లెటిక్స్ ఛాంపియన్ షిప్‌లలో వరుసగా బంగారు పతకా లు సాధించడం, ఆసియా క్రీడల్లో రజత పతకాన్ని గెలుచుకోవడం వంటి ఆమె అసమానమైన విజయాలను క్యాబినెట్ ప్రత్యేకంగా అభినందించింది. ఇప్పటికే ప్రభుత్వం ఆమెకు వివిధ పతకాల సాధన కోసం దాదాపు రూ.85 లక్షల నగదు ప్రోత్సాహకాలతో పాటు, విదేశీ శిక్షణ, ఆహారం, ఇతర అవసరాల కోసం సుమారు రూ.3 లక్షల ఆర్థిక సాయం అందించింది. ఆమె సాధించిన ఈ అసాధారణ విజయాలకు గుర్తింపుగా విశాఖపట్నంలో 500 చదరపు గజాల నివాస స్థలాన్ని కేటాయించేందుకు మంత్రి మండలి ఆమోదం తెలిపింది. వీటితో పాటు ఆమె తన డిగ్రీ పూర్తి చేసిన తర్వాత అర్హతను బట్టి రాష్ట్ర ప్రభుత్వంలో గ్రూప్–1 హోదాలో (డిప్యూటీ కలెక్టర్ కాకుండా ఇతర పోస్టులు) ఉద్యోగం ఇచ్చేందుకు కూడా ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. క్రీడాకారుల కృషిని గౌరవించడం ద్వారా రాష్ట్రం లోని ఇతర క్రీడాకారులకు భరోసా కల్పించడం, యువతను క్రీడల వైపు ఆకర్షించడం ఈ నిర్ణయం వెనుక ఉన్న ముఖ్యఉద్దేశం

### గుంటూరులో కల్చరల్ సెంటర్, ఎంటర్‌టైన్‌మెంట్ జోన్

*యువజన, పర్యాటక, సాంస్కృతిక శాఖ :* శిల్పారామం, గుంటూరులో కల్చరల్ సెంటర్, ఎంటర్‌టైన్మెంట్ జోన్‌ను అభివృద్ధి చేయడానికి ఎక్స్‌పర్ట్ కమిటీ సిఫార్సు చేసిన విధంగా 1.47 ఎకరాల భూమిని సీఈవో, ఏపీ శిల్పారామం ఆర్ట్స్, క్రాఫ్ట్ కల్చ రల్ సొసైటీ ప్రతిపాదనకు ఆమోదం తెలిపింది. విజయవంతమైన బిడ్డర్ ఎం/ఎస్ రఘురామ్ హ్యూమ్ పైప్స్ ప్రైవేట్ లిమిటెడ్, గుంటూరుకు లెటర్ ఆఫ్ ఇంటెంట్ లేదా లెటర్ ఆఫ్ అవార్డ్ జారీ చేయడానికి జజూాకి అధికారం కల్పించింది. ఈ సంస్థ సుమారు రూ.25 కోట్లు పెట్టుబడి పెట్టి 1000 మంది పట్టే హాల్, పిల్లల ఆటస్థలం వంటివి నిర్మిస్తుంది. దీనివల్ల ప్రభుత్వానికి ఎలాంటి ఖర్చు లేకుండా కొత్త సౌకర్యాలు వస్తాయి.

### ఏపీ టిడ్కోకు రూ.4,451 కోట్లు రుణం

*పురపాలక/ పట్టణాభివృద్ధి శాఖ:* రాష్ట్రవ్యాప్తంగా హౌసింగ్ యూనిట్లు, మౌలిక సదుపాయాల నిర్మాణం కోసం హడ్కో నుండి రూ.4,451 కోట్ల టర్మ్ లోన్ పొందేందుకు ఏపీ టిడ్కోకు ప్రభుత్వ హామీ ఇచ్చింది. రాష్ట్రవ్యాప్తంగా వివిధ దశల్లో ఉన్న 2.61 లక్షల ఇళ్లను జూన్ 2026 నాటికి పూర్తి చేసి లబ్ధిదారులకు అప్పగించడమే ఈ నిర్ణయం ప్రధాన ఉద్దేశం. పీఎం ఏవై–1.0 కింద ఇళ్లు/ స్థలాలు కావాలని దాదాపు 10లక్షల మంది దరఖాస్తు చేస్తుకున్నారు.. అవి పరిశీలనలో ఉన్నాయి. వీటిలో దాదాపు 7.50 లక్షల వరకూ అర్హులు ఉండవచ్చు. దాదాపు 2.50 లక్షల మందికి ఇళ్ల స్థలాలు లేవని సర్వేలో తెలిసింది. పీఎంఏవై–1.0లో ఉన్న గృహాలను అన్నింటినీ అక్టో బరు కల్లా పూర్తి చేయాలని ముఖ్యమంత్రి ఆదేశిం చారు. తదుపరి 7.50లక్షల గహాలను కూడా చేపట్ట డం జరుగుతుంది. 2029కల్లా రాష్ట్రంలోని అర్హులైన నిరుపేదలకు అందరికీ శాశ్వత గృహాలు, ఇళ్ల స్థలాలు సమకూర్చాలనేది కూటమి ప్రభుత్వ లక్ష్యం.

### అమరావతిలో వీధి పోట్ల ప్లాట్ల రద్దు, ప్రత్యామ్నాయ ప్లాట్లు

*పురపాలక/పట్టణాభివృద్ధి శాఖ:* అమరావతిలో రహదారి అడ్డంకులు ఉన్న ప్లాట్లను (కేటగిరీ ఏ, బీ– అభ్యంతరకరమైన ప్లాట్లు) రద్దు చేయడానికి ఆమోదం తెలిపింది. అథారిటీ తీసుకున్న నిర్ణయాన్ని అమలు చేయడానికి సీఆర్‌డీఏ కమిషనర్‌కు అవసరమైన చర్యలు తీసుకునే అధికారం కల్పించింది. లాటరీ ద్వారా ప్రత్యామ్నాయ ప్లాట్లను కేటాయించే అధికారం ఇచ్చింది. రద్దు, ప్రత్యామ్నాయ కేటాయింపు తర్వాత ఖాళీ అయిన ప్లాట్లను ఇతర ప్రయోజనాలకు ఉపయోగించుకుంటారు.

- (మిగతా వివరాలు 4లో)

# ఏపీ క్యాబినెట్‌లో 35 అంశాలకు ఆమోదం

(3వ పేజీ తరువాయి)

రాష్ట్రవ్యాప్తంగా వివిధ దశల్లో ఉన్న 2.61 లక్షల ఇళ్లను జూన్ 2026 నాటికి పూర్తి చేసి లబ్ధిదారులకు అప్పగించడమే ఈ నిర్ణయం ప్రధాన ఉద్దేశం. అమరావతిలో ల్యాండ్ పూలింగ్ కింద రైతులకు ఇచ్చిన ప్లాట్లలో వాస్తు పరంగా కొన్ని ఇబ్బందులు (రోడ్డు హిట్స్) ఉన్నాయని గుర్తించారు. ఇలాంటి అభ్యంతరాలు ఉన్న 112 ప్లాట్లను రద్దు చేసి వారికి లాటరీ ద్వారా వేరే ప్లాట్లు ఇవ్వనున్నారు. అయితే ఈ సదుపాయం కేవలం ఇంకా ఎవరికీ అమ్మని (మ్యుటేషన్ అవ్వని) ప్లాట్లకు మాత్రమే వర్తిస్తుంది.

***పురపాలక/పట్టణాభివృద్ధి శాఖ:*** తల్లిదండ్రులిద్దరూ మరణించిన కుటుంబాల మైనర్ పిల్లలకు ల్యాండ్‌లెస్ పూర్ పెన్షన్‌ను బదిలీ చేయడానికి కమిషనర్, ఏపీసీఆర్‌డీకు అధికారం కల్పించింది. గతంలో మైనర్లకు పెన్షన్ ఇచ్చే వీలుండేది కాదు, కానీ ఇప్పుడు ఆధార్ ఆధారిత చెల్లింపుల ద్వారా వారి సంరక్షకుల పర్యవేక్షణలో ఈ సాయం అందుతుంది.

– 29 ప్రదేశాలలో భౌతిక మౌలిక సదుపాయాల పనులను రద్దు చేసి మళ్లీ టెండర్ ఇవ్వడానికి, పీఎంఏవై(యూ) – 1.0 కింద బ్యాలెన్స్ పనుల పూర్తికి రూ.226.36 కోట్ల (ఎస్‌వో= 2025-26) సవరించిన అడ్మినిస్ట్రేటివ్ శాంక్షన్‌కు ఆమోదం తెలిపింది.

## టీటీడీలో పోస్టుల అప్‌గ్రేడ్‌కు అనుమతి

***రెవెన్యూ (దేవదాయ) శాఖ:*** తిరుమల తిరుపతి దేవస్థానాల (టీటీడీ) వైద్య విభాగంలో లాబ్ టెక్నీషియన్, రేడియోగ్రాఫర్/ ఫిజియోథెరపిస్ట్‌లో ఒక్కొక్క పోస్ట్‌ను అప్‌గ్రేడ్ చేసి సీనియర్ లాబ్ టెక్నీషియన్, చీఫ్ రేడియోగ్రాఫర్, చీఫ్ ఫిజియోథెరపిస్ట్ పోస్ట్‌లను సృష్టించడానికి అనుమతి ఇచ్చింది. తిరుమల తిరుపతి దేవస్థానాల పరిధిలోని ఆసుపత్రుల్లో అత్యాధునిక వైద్య పరికరాలు పెరగడం వల్ల వాటిని పర్యవేక్షించేందుకు సీనియర్ పోస్టులు అవసరమయ్యాయి. దీనివల్ల చాలా ఏళ్లుగా ఒకే హోదాలో ఉన్న సిబ్బందికి ప్రమోషన్లు లభిస్తాయి, వైద్య సేవలు కూడా మెరుగుపడతాయి.

– శ్రీ వెంకటేశ్వర వేద విశ్వవిద్యాలయం చట్టం, 29 ఆఫ్ 2006లోని సెక్షన్ 37 (1), సెక్షన్ 38 (2)ను సవరించి పేర్కొన్న సెక్షన్ల నుంచి “లెప్రసీ” అనే పదాన్ని తొలగించడానికి ముసాయిదా బిల్లుకు ఆమోదం తెలిపింది. సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు వ్యాధిగ్రస్తులపై వివక్ష చూపకుండా ఉండేందుకు ఈ మార్పు చేశారు.

## రుణ పరిమితి పెంపునకు అనుమతి

***రెవెన్యూ (ఎక్సైజ్) శాఖ:*** షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగలు, వెనుకబడిన వర్గాల సంక్షేమ కార్యక్రమాలకు సహకారం ఇవ్వడానికి అదనపు వనరులను సమీకరించడానికి సంబంధించిన ఉత్తర్వులను ఆమోదించింది. బాండ్ జారీకి సంబంధించిన ఖర్చుకు సంబంధించిన అంశాలను ఆమోదించింది. జీవో 345, రెవెన్యూ (ఎక్సైజ్) శాఖ, తేదీ 22-07-2023లో మంజూరు చేసిన అనుమతిని పునరుద్ధరించడం ద్వారా ఏపీఎస్‌బీసీఎల్ యొక్క రుణ తీసుకునే పరిమితులను అదనంగా రూ.11,850 కోట్లు పెంచి సెబీ నిబంధనలకు అనుగుణంగా రూ.11,850 కోట్ల నాన్-కన్వర్టిబుల్ డిబెంచర్లు (బీజణం) జారీ చేయడానికి అనుమతి ఇచ్చింది. జీవో 345, తేదీ 22-07-2023లో పేర్కొన్న అనెక్చర్‌లోని నిబంధనలు, షరతులకు లోబడి ఈ నిర్ణయం తీసుకున్నారు. ప్రతిపాదిత రూ.11,850 కోట్ల రుణం తీసుకోవడానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, ఇష్యూఆర్, డిబెంచర్ ట్రస్టీ, వీ/ం. బీకన్ ట్రస్టీషిప్ లిమిటెడ్ మధ్య అమలు చేయబడే త్రిపక్ష ఒప్పందం ద్వారా ప్రభుత్వ హామీను విస్తరించడానికి ఆమోదం తెలిపింది.

## దేవాలయ అభివృద్ధికి భూమి

***రెవెన్యూ శాఖ:*** తిరుమల తిరుపతి దేవస్థానాల జగన్నాథపురం H/o I.S.రాఘవపురం (ఎ) ద్వారక తిరుమల మండలంలోని Sy.No. 425/194లో 2 ఎకరాల ప్రభుత్వ భూమిని Smt. కోచర్లకోట లలితమ్మ, W/o వెంకట కామరాజుకు కేటాయించడానికి ఆమోదం తెలిపింది. షిరిడీ సాయిబాబా వారి టెంపుల్ అభివృద్ధి కోసం మార్కెట్ విలువ రూ.30,00,000/- ఎకరాకు (అంటే



రూ.60,00,000/-) చెల్లింపుపై ఈ భూమిని కేటాయించడం జరుగుతుంది. UDA+ DPR & NOC సమర్పణకు లోబడి ఈ భూమి కేటాయింపు జరుగుతుంది. ఈ భూమి ప్రస్తుతం ‘కొండ పోరంబోకు’గా ఉంది, అక్కడ ఇప్పటికే ఆలయ నిర్మాణం చేసి ధార్మిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. దీనిని క్రమబద్ధీకరించాలని కోరుతూ వచ్చిన విజ్ఞప్తి మేరకు, ప్రభుత్వం ఎకరాకు రూ. 30 లక్షల ధరను నిర్ణయించింది. ఈ ప్రాంతం ఆధ్యాత్మికంగా అభివృద్ధి చెందుతుందనే ఉద్దేశంతో ఈ నిర్ణయం తీసుకున్నారు.

## కృష్ణపట్నం పోర్టుకు అటవీ భూముల బదిలీ

14, 16, 27, 28, 29. కృష్ణపట్నం పోర్ట్ – అటవీ భూముల బదిలీ: కృష్ణపట్నం పోర్ట్ దక్షిణ భాగంలో కంటైనర్ కాంప్లెక్స్, రైలు-రోడ్డు కనెక్టివిటీ కోసం కొన్ని ద్వీపాలు అవసరమయ్యాయి. అటవీ భూమిని వాడుకున్నందుకు బదులుగా జిల్లాలోని వివిధ గ్రామాల్లో ఉన్న ‘గాయాలు’ లేదా ‘కొండ పోరంబోకు’ భూములను అటవీ శాఖకు అప్పగించారు. దీనిపై గ్రామసభల్లో అభ్యంతరాలు రాకుండా తహసీల్దార్లు చర్యలు తీసుకున్నారు.

***రెవెన్యూ శాఖ:*** నెల్లూరు జిల్లా, రాపూరు మండలంలోని పంగిలిలో 1532 (పాత సర్వే నెం:1)లో 216 ఎకరాల ప్రభుత్వ భూమిను అటవీ శాఖకు బదిలీ చేయడానికి ఆమోదం తెలిపింది. ముత్తుకూరు మండలంలోని ఎపూర్ ఆర్‌ఎఫ్‌లో 1033 ఎకరాల అటవీ భూమిని డైవర్షన్ చేసి కృష్ణపట్నం ఓడరేవు అభివృద్ధికి ఈ భూమిని కేటాయించడం జరిగింది.

– నెల్లూరు జిల్లా వరికుంటపాడులో 323లో 230 ఎకరాల ప్రభుత్వ భూమిని అటవీ శాఖకు బదిలీ చేయడానికి ఆమోదం తెలిపింది. మూతుకూర్ మండలంలోని ఎపూర్ ఆర్‌ఎఫ్‌లో 1033 ఎకరాల అటవీ భూమిని డైవర్షన్ చేసి కృష్ణపట్నం ఓడరేవు అభివృద్ధికి ఈ భూమిని కేటాయించడం జరిగింది.

– నెల్లూరు జిల్లా, కొండపురం మండలం, తురుపు యెఱ్ఱబల్లి గ్రామంలోని 707లో 468.06 ఎకరాల ప్రభుత్వ భూమిను అటవీ శాఖకు బదిలీ చేయడానికి ఆమోదం తెలిపింది. మూతుకూర్ మండలంలోని ఎపూర్‌ఆర్‌ఎఫ్‌లో 1033 ఎకరాల అటవీ భూమిని డైవర్షన్ చేసి ఉచితంగా కృష్ణపట్నం ఓడరేవు అభివృద్ధికి ఈ భూమిని కేటాయించడం జరిగింది.

– నెల్లూరు జిల్లా సీతారామపురం మండలం, దేవరాజు-సురయపల్లి గ్రామంలోని 317-1, 318-1, 319, 320-1 మొదలైన వాటిలో మొత్తం 27.91 ఎకరాల ప్రభుత్వ భూమిని అటవీ శాఖకు బదిలీ చేయడానికి ఆమోదం తెలిపింది. మూతుకూర్ మండలంలోని ఎపూర్ ఆర్‌ఎఫ్‌లో 1033 ఎకరాల అటవీ భూమిని డైవర్షన్ చేసి ఉచితంగా కృష్ణపట్నం ఓడరేవు అభివృద్ధికి ఈ భూమిని కేటాయించడం జరిగింది.

– నెల్లూరు జిల్లా గుడినారవ గ్రామం, ఉదయగిరి మండలంలోని సర్వే నం.163 (పాత సర్వేనెం.1-2)లో 87.97 ఎకరాల ప్రభుత్వ భూమిను అటవీ శాఖకు బదిలీ చేయడానికి ఆమోదం తెలిపింది. ముత్తుకూరు మండలంలోని ఎపూర్ ఆర్‌ఎఫ్‌లో 1033 ఎకరాల అటవీ భూమిని డైవర్షన్ చేసి ఉచితంగా కృష్ణపట్నం ఓడరేవు అభివృద్ధికి ఈ భూమిని కేటాయించడం జరిగింది.

## సోలార్ ప్రాజెక్టుల కోసం భూములు

15, 20, 21, 23. సోలార్ పవర్ ప్రాజెక్టుల కోసం లీజులు: ఈ ప్రాజెక్టుల కోసం 36 నెలల నిర్మాణ కాలం మరియు 25 ఏళ్ల నిర్వహణ కాలం (మొత్తం 33 ఏళ్లు) కేటాయించారు. ఏపీ క్లీన్ ఎనర్జీ పాలసీ 2024 ప్రకారం ఈ లీజులను ఖరారు చేశారు. భూమి అప్పగించిన నాటి నుండి లీజు అద్దె అమలులోకి వస్తుంది. దీనివల్ల రాష్ట్ర విద్యుత్ అవసరాలు తీరడమే కాకుండా, పర్యావరణానికి మేలు జరుగుతుంది.

రెవెన్యూ శాఖ: తాడిపత్రి మండలం తలారిచెరువు, అలూరులోని 17,18 మొదలైన వాటిలో మొత్తం 2648.08 ఎకరాల (తలారిచెరువు విలేజ్‌లో 2191.57 ఎకరాలు, అలూరు విలేజ్‌లో 456.51 ఎకరాలు) ప్రభుత్వ భూమిను లీజు ప్రాతిపదికన ఆంధ్రప్రదేశ్ సోలార్ పవర్ కార్పొరేషన్ ప్రైవేట్ లిమిటెడ్‌కు కేటాయించడానికి ఆమోదం తెలిపింది. సోలార్ పవర్ ప్రాజెక్ట్ ఏర్పాటు కోసం మార్కెట్ విలువపై 10% చెల్లింపుపై ఈ భూమిని కేటాయించడం జరుగుతుంది. తలారిచెరువు విలేజ్‌లో ఎకరాకు రూ.3,15,000/- అంటే ఎకరాకు సంవత్సరానికి రూ.31,500/-, అలూరు విలేజ్‌లో మార్కెట్ విలువ ఎకరాకు రూ.2,50,000/- అంటే ఎకరాకు సంవత్సరానికి రూ.25,000/- చొప్పున లీజు రేటు నిర్ణయించడం జరిగింది. ప్రతి ఐదు సంవత్సరాలకు 10% ఎస్కలేషన్‌తో 33 సంవత్సరాల వరకు లీజు కాలం ఉంటుంది.

– గాళివీడు మండలం తుముకుంటలోని 977/1, 977/2 మొదలన వాటిలో మొత్తం 52.99 ఎకరాల ప్రభుత్వ భూమిని లీజు ప్రాతిపదికన ఆంధ్రప్రదేశ్ సోలార్ పవర్ కార్పొరేషన్ ప్రైవేట్ లిమిటెడ్‌కు కేటాయించడానికి ఆమోదం తెలిపింది. 100 వీఙ అల్ట్రా మెగా సోలార్ పవర్ ప్రాజెక్ట్ ఏర్పాటు కోసం లీజు రేటు ఎకరాకు రూ.31,000/ సంవత్సరానికి చెల్లింపుపై ఈ భూమిని కేటాయించడం జరుగుతుంది. రెండు సంవత్సరాలకోసారి 5% ఎస్కలేషన్‌తో 30 సంవత్సరాల కాలానికి ఏపీ ఇంటిగ్రేటెడ్ క్లీన్ ఎనర్జీ పాలసీ 2024 నిబంధనల ప్రకారం లీజు ఇవ్వడం జరుగుతుంది.

– నంద్యాల జిల్లా గాడివేములా మండలం గాని గ్రామంలోని 748ఏ మొదలైన వాటిలో 542.27 ఎకరాల ప్రభుత్వ భూమిని కేటాయించడానికి ఆమోదం తెలిపింది. వీణ ఉ జజుూ,ాూ్రాూ్రాజూకు కర్నూల్ అల్ట్రా మెగా సోలార్ పార్క్ (1000 ఎండబ్ల్యూ) అభివృద్ధి కోసం లీజు మొత్తంపై 10% చెల్లింపుపై ఈ భూమిని కేటాయించడం జరుగుతుంది. మార్కెట్ విలువ ఎకరాకు రూ.2,00,000/- అంటే ఎకరాకు సంవత్సరానికి రూ.20,000/- చెల్లింపుపై (గాని గ్రామంలో 2015 సంవత్సరంలోనే అడ్వాన్స్ పజెషన్ ఇచ్చినందున) ప్రతి ఐదు సంవత్సరాలకు 10% ఎస్కలేషన్‌తో 33 సంవత్సరాల వరకు లీజు కాలం ఉంటుంది.

– గాళివీడు మండలంలోని తుముకుంట, వేలిగల్లు గ్రామాలలో మొత్తం 1187.58 ఎకరాల (అంటే తుముకుంట గ్రామంలోని సర్వే.197, 200 మొదలైన వాటిలో 1100.03 ఎకరాలు, వేలిగల్లు గ్రామంలోని 432-2, 434-3 మొదలైన వాటిలో 87.55 ఎకరాలు) ప్రభుత్వ భూమిని లీజు ప్రాతిపదికన ఆంధ్రప్రదేశ్ సోలార్ పవర్ కార్పొరేషన్ ప్రైవేట్ లిమిటెడ్‌కు కేటాయించడానికి ఆమోదం తెలిపింది. 500 ఎండబ్ల్యూ అల్ట్రా మెగా సోలార్ పవర్ ప్రాజెక్ట్ ఏర్పాటు కోసం లీజు మొత్తంపై 10% చెల్లింపుపై ఈ భూమిని కేటాయించడం జరుగుతుంది. తుముకుంట గ్రామంలో మార్కెట్ విలువ ఎకరాకు రూ.2,00,000/- అంటే ఎకరాకు సంవత్సరానికి రూ.20,000/- మరియు వేలిగల్లు గ్రామంలో మార్కెట్ విలువ ఎకరాకు రూ.2,50,000/- అంటే ఎకరాకు సంవత్సరానికి రూ.25,000/- చొప్పున లీజు రేటు నిర్ణయించడం జరిగింది. ప్రతి ఐదు సంవత్సరాలకు 10% ఎస్కలేషన్‌తో 33 సంవత్సరాల వరకు లీజు కాలం ఉంటుంది.

## రామాయపట్నం పోర్ట్ ఇండస్ట్రియల్ హబ్‌కు భూములు

17, 24, 25. రామాయపట్నం పోర్ట్ ఇండస్ట్రియల్ హబ్: పోర్టు చుట్టుపక్కల ఉన్న రావూరు, చెవురు గ్రామాల్లో సుమారు 1831 ఎకరాల సేకరణను లక్ష్యంగా పెట్టుకున్నారు. కొన్ని గ్రామ పంచాయతీలు తీర్మానం ఇవ్వడానికి నిరాకరించినా ప్రజలందరికీ మేలు చేసే పారిశ్రామికాభివృద్ధి కాబట్టి ప్రభుత్వం ఆ విజ్ఞప్తిని పరిగణనలోకి తీసుకుంది. ఇక్కడ పరిశ్రమలు రావడం వల్ల వెనుకబడిన ప్రాంతాల రూపురేఖలు మారుతాయి.

రెవెన్యూ శాఖ: గూడ్లూరు మండలం రావురు గ్రామంలోని ూఎ.చీశం.659-9, 660-4 మొదలైన వాటిలో 8.06 ఎకరాల ప్రభుత్వ భూమిని రామాయపట్నం పోర్ట్ దగ్గర ఇండస్ట్రియల్ హబ్ ఏర్పాటుకు ఆంధ్రప్రదేశ్ మారిటైమ్ బోర్డ్‌కు కేటాయించడానికి ఆమోదం తెలిపింది. మార్కెట్ విలువ రూ.15,00,000 ఎకరాకు అంటే రూ.1,20,90,000/- (8.06 ఎకరాలకు) చెల్లింపుపై సాధారణ షరతులకు లోబడి ఈ భూమి కేటాయింపు జరుగుతుంది.

– గూడ్లూరు మండలం రావురు గ్రామంలోని సర్వే నెంబర్లు 39, 48-1 మొదలైన వాటిలో 70.61 ఎకరాల ప్రభుత్వ భూమిని కేటాయించడానికి ఆమోదం తెలిపింది. రామాయపట్నం నాన్-మేజర్ పోర్ట్ దగ్గర ఇండస్ట్రియల్ హబ్ ఏర్పాటు కోసం మార్కెట్ విలువ ఎకరాకు రూ.15,00,000..మొత్తం ఖర్చు అంటే 70.61 ఎకరాలకు రూ.10,59,15,000/- చెల్లింపుపై సాధారణ షరతులకు లోబడి ఆంధ్రప్రదేశ్ మారిటైమ్ బోర్డ్‌కు ఈ భూమిని కేటాయించడం జరుగుతుంది.

– గూడ్లూరు మండలం చెవురు గ్రామంలోని సర్వే నెంబర్లు 185, 198 మొదలైన వాటిలో 16.46 ఎకరాల ప్రభుత్వ భూమిని కేటాయించడానికి ఆమోదం తెలిపింది. రామాయపట్నం పోర్ట్ దగ్గర ఇండస్ట్రియల్ హబ్ ఏర్పాటుకు మార్కెట్ విలువ ఎకరాకు రూ.20,12,133 మొత్తం ఖర్చు అంటే 16.46 ఎకరాలకు రూ.3,31,19,700 చెల్లింపుపై సాధారణ షరతులకు లోబడి ఆంధ్రప్రదేశ్ మారిటైమ్ బోర్డ్‌కు ఈ భూమిని కేటాయిస్తారు.

## బయోగ్యాస్ ప్లాంట్‌కు భూమి

18, 26. రిలయన్స్ బయో గ్యాస్ ప్లాంట్లు: ఈ ప్లాంట్ల వల్ల పంట వ్యర్థాల నుంచి గ్యాస్ తయారవుతుంది, ఇది పర్యావరణానికి ఎంతో మేలు చేస్తుంది. ఎన్‌ఆర్‌ఈడీసీఏపీ ఈ ప్రాజెక్టుకు మధ్యవర్తిగా ఉంటుంది. ఇప్పటికే జిల్లా కలెక్టర్ ద్వారా

- (మిగతా వివరాలు 5లో)

చైతన్యరథం

# ఏపీ క్యాబినెట్‌లో 35 అంశాలకు ఆమోదం



(4వ పేజీ తరువాయి)

ఈ భూములను సదరు సంస్థకు అప్పగించే ప్రక్రియ మొదలైంది.

రెవెన్యూ శాఖ: ప్రకాశం జిల్లా పీసీ పల్లి మండలం పెద్దెర్లపాడులోని సర్వే నెంబరు 652లో 475.57 ఎకరాల ప్రభుత్వ భూమిని కేటాయించడానికి ఆమోదం తెలిపింది. ఎజ ఢ వీణ, చీ=జుణజూా కు వీ/ం రిలయన్స్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ కంప్రెస్డ్ బయోగ్యాస్ ప్లాంట్ ఏర్పాటు కోసం లీజు ప్రాతిపదికన ఎకరాకు రూ.15 వేలు సంవత్సరానికి చొప్పున ఈ భూమిని కేటాయించడం జరుగుతుంది. రెండేళ్లకోసారి 5% ఎస్కలేషన్‌తో గరిష్టంగా 30 సంవత్సరాల వరకు లీజు కాలం ఉంటుంది.

– ప్రకాశం జిల్లా కొనకనమిట్ల మండలం, యగెమడుగు గ్రామంలోని 1069.15 ఎకరాల ప్రభుత్వ భూమిని కేటాయించడానికి ఆమోదం తెలిపింది. NREDCAP కు వీ/ం రిలయన్స్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ కంప్రెస్డ్ బయో గ్యాస్ ప్లాంట్ ఏర్పాటు కోసం లీజు ప్రాతిపదికన ఎకరాకు రూ.15 వేల చొప్పున ఈ భూమిని కేటాయించడం జరుగుతుంది. రెండేళ్లకోసారి 5% ఎస్కలేషన్‌తో గరిష్ఠంగా 30 సంవత్సరాల వరకు లీజు కాలం ఉంటుంది.

### కేంద్రీయ విద్యాలయ స్కూల్‌కు భూ కేటాయింపు

రెవెన్యూ శాఖ: అన్నమయ్య జిల్లా మదనపల్లె మండలం వలసపల్లి గ్రామంలోని సర్వే నెంబర్ 496/2 మొదలైన వాటిలో 6.09 ఎకరాల ప్రభుత్వ భూమిని కేటాయించడానికి ఆమోదం తెలిపింది. న్యూ ఢిల్లీలోని కేంద్రీయ విద్యాలయ సంఘటన్ కేంద్రీయ విద్యాలయ స్కూల్‌ను సివిల్ సెక్టార్‌లో ఏర్పాటుకు ఈ భూమిని కేటాయించడం జరుగుతుంది. స్థానిక పంచాయతీ కూడా దీనికి పూర్తి మద్దతుగా తీర్మానం ఇచ్చింది. ఈ పాఠశాల వల్ల స్థానిక పిల్లలకు కేంద్ర ప్రభుత్వ ప్రమాణాలతో కూడిన విద్య ఉచితంగా అందుతుంది.

### మెగా టెక్స్‌టైల్ పార్కుకు భూమి

రెవెన్యూ శాఖ: కర్నూల్ జిల్లా యెమ్మిగనూర్ మండలం బనవాసి గ్రామంలోని సర్వే నెంబర్లు 343,344/2 మొదలైన వాటిలో 77.37 ఎకరాల ప్రభుత్వ భూమిని కేటాయించడానికి ఆమోదం తెలిపింది. మెగా టెక్స్‌టైల్ పార్క్ ఏర్పాటు కోసం ఈ భూమిని కేటాయించడం జరుగుతుంది.కేంద్ర ప్రభుత్వ ప్లగ్-అండ్-ప్లే పథకంతో దీనిని అనుసంధానించనున్నారు. ఈ భూమిలో ప్రస్తుతం యూకలిప్టస్ చెట్లు ఉన్నాయి, సామాన్య ప్రజలకు ఉపయోగపడేలా ఇక్కడ భారీ ఎత్తున ఉపాధి కల్పన జరగనుంది.

### అమ్యూజ్‌మెంట్ థీమ్ పార్క్‌కు భూమి

రెవెన్యూ శాఖ: అల్లూరి సీతారామరాజు జిల్లా అనంతగిరి మండలం నందకోట గ్రామంలోని సర్వే నెం: 22-1లో 0.30 ఎకరాలు, సర్వే నెం: 22-3లో 2.60 ఎకరాలు, 22-5లో 7.79 ఎకరాలు, 22-6లో 1.90 ఎకరాలు, మొత్తం 12.59 ఎకరాల ప్రభుత్వ భూమిని బదిలీ చేయడానికి ఆమోదం తెలిపింది. అమ్యూజ్‌మెంట్ థీమ్ పార్క్‌తో కూడిన ఫైవ్ స్టార్ రిసార్ట్ కమ్ కన్వెన్షన్ సెంటర్ అభివృద్ధి కోసం విజయవాడలోని ఆంధ్రప్రదేశ్ టూరిజం అథారిటీకి కేటాయింపు జరుగుతుంది. 'ఎకో-ఐల్' (జుఎశీ-×ంశ్రీవ) పేరుతో ఈ పర్యాటక ప్రాజెక్టును చేపడుతున్నారు. నీటి వనరుల శాఖ మరియు రెవెన్యూ శాఖ సంయుక్తంగా తనిఖీ చేసి, ఎలాంటి వివాదాలు లేని 12.59 ఎకరాలను ఎంపిక చేశాయి. గిరిజన ప్రాంతాల్లో పర్యాటక రంగం పెరగడం వల్ల స్థానికులకు కొత్త అవకాశాలు వస్తాయి.

రెవెన్యూ శాఖ:ప్రభుత్వం జీవో నం.575, రెవెన్యూ (అసైన్‌మెంట్ 1) శాఖ, తేదీ 08.12.2017లోని పారా 3 లోని పాయింట్లు I, IIIలో సవరణకు రాష్ట్ర మంత్రి మండలి ఆమోదం తెలిపింది. ఈ సవరణ ప్రకారం రాష్ట్రంలోని ప్రతి నియోజకవర్గ మండల ప్రధాన కార్యాలయంలో జాతీయ రాజకీయ పార్టీలు లేదా గుర్తింపు పొందిన రాష్ట్ర రాజకీయ పార్టీలకు, తమ సొంత భూమి లేదా భవనం లేని పక్షంలో ప్రభుత్వ భూమిని లీజు ప్రాతిపదికన 0.30 ఎకరాల బదులుగా గరిష్ఠంగా 0.50 ఎకరాల వరకు కేటాయించేందుకు అనుమతి ఇవ్వబడింది. ఈ కేటాయింపు నిర్దిష్ట షరతులకు లోబడి ఉంటుంది.. లీజు అద్దె 0.50 ఎకరాల భూమికి సంవత్సరానికి రూ.1,000గా నిర్ణయించబడింది.

### ఆరోగ్య సంరక్షణ, విద్య పరిశోధన కేంద్రానికి భూములు

రెవెన్యూ శాఖ: విశాఖపట్నం జిల్లా విశాఖపట్నం గ్రామీణ మండలం, యెండాడ గ్రామం సర్వే నంబర్ 14/5 లో గల ఎ.9.04 సెంట్ల ప్రభుత్వ భూమిని విశాఖపట్నంలో ప్రపంచ స్థాయి ఆరోగ్య సంరక్షణ, విద్య పరిశోధన కేంద్రం స్థాపన కోసం హైదరాబాద్‌లోని ఆసియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ గ్యాస్ట్రోఎంటరాలజీ హాస్పిటల్స్ చైర్మన్‌కు కేటాయించేందుకు రాష్ట్ర మంత్రి మండలి ఆమోదం తెలిపింది. ఈ భూమి మొత్తం 43,753.6చదరపు గజాలు, మార్కెట్ విలువ రూ.192,51,58,400/- చెల్లించబడుతుంది. అంటే చదరపు గజానికి రూ.44,000/- (సొలాటియం మినహాయించి) లేదా ఎకరానికి రూ.5.00 కోట్లు. ఈ కేటాయింపు ప్రభుత్వం నిర్ణయించిన సాధారణ షరతులకు లోబడి ఉంటుంది. ఏఐజీ సంస్థ 15 ఎకరాల స్థలం కోరినా, ప్రస్తుతం వివాదాలు లేని 9.04 ఎకరాలను ఎంపిక చేశారు. సదరు సంస్థ ఈ స్థలాన్ని తక్కువ ధరకు ఇవ్వమని కోరినా, మార్కెట్ రేటు (చదరపు గజానికి రూ. 44,000) ప్రకారమే చెల్లింపులు చేయాలని ప్రభుత్వం ప్రాథమికంగా నిర్ణయించింది. దీనివల్ల ఉత్తరాంధ్రలో రీసెర్చ్, అకడమిక్ హబ్ ఏర్పాటు అవుతుంది.

### జలవనరుల ప్రాజెక్టులకు ఆర్థిక అనుమతులకు ఆమోదం

జలవనరుల అభివృద్ధి శాఖ: ఈసీఆర్ఎఫ్ డ్యామ్ గ్యాప్-1, గ్యాప్-II, బట్రెస్ డ్యామ్..మెయిన్ డ్యామ్ ప్యాకేజీకి సంబంధించిన ఇతర సంబంధిత పనుల నిర్మాణంలో ఉపయోగించబడే రాతి అవసరాలను దృష్టిలో ఉంచుకుని (అ) అందుబాటులో ఉన్న రాతి డంప్‌ల నుంచి రాతిని వేరు చేయడం, (ఆఅ) హిల్ నంబర్ 902 నుంచి రాతి తవ్వకం ద్వారా లభించే రాతి పరిమాణానికి సంబంధించిన ఆర్థిక ప్రభావాన్ని ఆమోదించడానికి చేసిన ప్రతిపాదనకు ఆమోదం తెలిపింది. ప్రాజెక్ట్ టైమ్‌లైన్, బ్యాలెన్స్ పనుల సకాలంలో పూర్తికి కట్టుబడి ఉండేందుకు ఈ అదనపు పనిని ప్రస్తుతం ఉన్న ఏజెన్సీ M/s. MEIL, హైదరాబాద్‌కు ఎల్ఎస్ కాంట్రాక్ట్ 01/2019-20, తేదీ 08-11-2019 కింద రూ.247.12 కోట్లకు అప్పగించడం జరిగింది. ఈసీఆర్ఎఫ్ డ్యామ్ నిర్మాణానికి సుమారు 71.63 లక్షల క్యూబిక్ మీటర్ల రాయి అవసరం. గతంలో తవ్విన రాళ్లలో సగానికి పైగా పనికిరావని నిపుణులు (సీఎస్ఎంఆర్ఎస్) తేల్చారు. రాయి కొరత వల్ల డ్యామ్ ఆగిపోకూడదని, సమీపంలోని హిల్ నం.902ని సీఎం పర్యటనలో భాగంగా గుర్తించి తవ్వకాలకు ఆదేశించారు.

– పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్ట్ యొక్క ఈపీసీ సిస్టమ్‌లో లెఫ్ట్-సైడ్ కనెక్టివిటీస్ కోసం పీపీహెచ్‌డబ్ల్యూ- ప్యాకేజ్ నెం.66: దాదాపు 890 మీటర్ల పొడవు గల నావిగేషన్ టన్నెల్ నిర్మాణం, సాడిల్ డ్యామ్ 'ఖు', దాని నిర్మాణంతో సహా ఆఫ్-టేక్ రెగ్యులేటర్" పని విషయంలో రూ.4,49,00,484 అదనపు ఆర్థిక పరిణామాలకు ఆమోదం తెలిపింది. సైట్-స్పెసిఫిక్ పరిస్థితుల కారణంగా పరిమా ణాల పెరుగుదల కారణంగా ఈ అవసరం ఏర్పడింది. క్షేత్రస్థాయిలో భూమి లోపల పైపులైన్లు చాలా లోతుగా ఉండటం, కొండ వాటం వల్ల తవ్వకాలు 46 మీటర్ల నుంచి 104 మీటర్ల వరకు పెరిగాయి. ఇలాంటి మార్పులు ముందే ఊహించడం సాధ్యం కాదని టెక్నికల్ కమిటీ ధృవీకరించింది. ఈ నిధులకు సంబంధించి కేంద్రం నుంచి రీయింబర్స్‌మెంట్ కోరనున్నారు.

### ఇంధన శాఖలో 900 కోట్ల రుణానికి ఆమోదం

ఇంధన శాఖ: ప్రభుత్వం జీవో 01 07.01.2026లో జారీ చేసిన ఉత్తర్వులను రాష్ట్ర మంత్రి మండలి ఆమోదించింది. ఈ ఉత్తర్వుల ప్రకారం ఏపీ పవర్ ఫైనాన్స్ కార్పొరేషన్ లిమిటెడ్, విజయవాడ హడ్కో నుంచి రూ.900 కోట్ల ప్రత్యేక గడువు రుణం పొందేందుకు ప్రభుత్వ హామీని అందించింది. ఈ రుణం ద్వారా లభించే నిధులను బొగ్గు కొనుగోలు, విద్యుత్ కొనుగోలు, ఇతర అవసరమైన వ్యయాల కోసం, నిర్దిష్ట షరతులకు లోబడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విద్యుత్ సంస్థలకు ముందస్తు రుణంగా ఇవ్వడం జరుగుతుంది. వేసవిలో బొగ్గు కొరత రాకుండా ఉండాలంటే ముందస్తుగా నిధులు అవసరం. ఈ అప్పు ద్వారా ఏపీ జెన్కో, ఇతర సంస్థలకు ఆర్థిక సాయం అందుతుంది. దీనికి ప్రతిగా విద్యుత్ సంస్థలు 2% గ్యారెంటీ కమిషన్‌ను ప్రభుత్వానికి చెల్లించాల్సి ఉంటుంది.

### ఎలక్ట్రిసిటీ డ్యూటీ చట్ట సవరణ బిల్లుకు ఆమోదం

ఇంధన శాఖ: ఆంధ్రప్రదేశ్ ఎలక్ట్రిసిటీ డ్యూటీ (సవరణ) బిల్లు, 2026ను రాష్ట్ర శాసనసభలో ప్రవేశపెట్టేందుకు రాష్ట్ర మంత్రి ఆమోదం తెలిపింది. ఈ బిల్లు, ఆంధ్రప్రదేశ్ ఆర్డినెన్స్ నెం.8 ఆఫ్ 2025 అంటే ఆంధ్రప్రదేశ్ ఎలక్ట్రిసిటీ డ్యూటీ (సవరణ) ఆర్డినెన్స్, 2025 స్థానంలోకి వస్తుంది. ఈ బిల్లుతో ఆంధ్రప్రదేశ్ ఎలక్ట్రిసిటీ డ్యూటీ చట్టం, 1939లో అవసరమైన సవరణలు చేయడం లక్ష్యం. గతంలో ప్రభుత్వం వసూలు చేసిన సుంకంపై హైకోర్టులో వివాదం నడుస్తోంది. సుప్రీంకోర్టు ఆదేశాల ప్రకారం రాష్ట్రానికి వచ్చే ఆదా యాన్ని కాపాడుకోవడానికి ఈ చట్ట సవరణ చాలా ముఖ్యం. దీనివల్ల పాత వసూళ్లకు చట్టబద్ధత రావడమే కాకుండా భవిష్యత్తులో గందరగోళం ఉండదు. ఈ సమావేశంలో సమాచార పౌర సంబంధాల శాఖ సంచాలకులు కె.ఎస్.విశ్వనాథన్ పాల్గొన్నారు.

## గ్రంథాలయాలకు రూ.1.40 కోట్ల విలువైన పుస్తకాలు

- ముందుకొచ్చిన ఎమెస్కో విజయకుమార్
- అభినందించిన సీఎం చంద్రబాబు

అమరావతి(చైతన్యరథం): రాష్ట్రంలోని ప్రభుత్వ గ్రంథా లయాలకు రూ.1.40 కోట్ల విలువైన ప్రచురణలను అందించేందుకు ఎమెస్కో సంస్థ ముందుకొచ్చింది. ఎమెస్కో విజయ కుమార్ సచివాలయంలో బుధవారం సీఎం చంద్రబాబును కలిసి ఈ విషయాన్ని తెలిపారు. రాష్ట్రంలోని గ్రంథాలయాలకు రూ.1.40 కోట్ల విలువైన ప్రచురణలను విరాళంగా అందించేందుకు తమ సంస్థ పాలకమండలి నిర్ణయం తీసుకున్నట్లు వివరించారు. ఈ మేరకు పుస్తకాల జాబితాను సీఎంకు అంద జేశారు. గ్రంథాలయాలకు ప్రచురణలు చేరేందుకు అవస రమైన ఏర్పాట్లు చేసేలా ఆ సంస్థను ఆదేశించాలని కోరారు. ఈ సందర్భంగా ఆయనను సీఎం చంద్రబాబు అభినందించారు. గ్రంథాలయాలు సమాజంలో జ్ఞాన విస్తరణకు కీలక పాత్ర పోషిస్తున్నాయని, పుస్తకాలు పంచడం అంటే జ్ఞానాన్ని పంచినట్లేనని అన్నారు. ప్రచురణల వితరణ ద్వారా విద్యార్థులు, ప్రజలకు మేలు జరుగుతుందని ప్రశంసించారు.



చైతన్యరథం

# నియోజకవర్గానికో సూపర్‌స్పెషాలిటీ ఆస్పత్రి

- ప్రజారోగ్యంపై అవగాహనకు ఓ టాస్క్‌ఫోర్స్
- సిటిజన్ హెల్త్ స్క్రీనింగ్‌కు ప్రాధాన్యం ఉండాలి
- 72.73 లక్షల మందికి ఆరోగ్య పరీక్షలు
- ఏప్రిల్ 1 నుంచి యూనివర్సల్ హెల్త్ పాలసీ
- రాష్ట్ర వ్యాప్తంగా త్వరలో సంజీవని ప్రాజెక్టు విస్తరణ
- వైద్యారోగ్య శాఖపై సమీక్షలో ముఖ్యమంత్రి చంద్రబాబు
- మేల్ ఎంపీహెచ్‌ఏల నియామకానికి గ్రీన్‌సిగ్నల్
- వారిని వెంటనే విధుల్లోకి తీసుకోవాలని ఆదేశం



అమరావతి(చైతన్యరథం): ప్రజల ఆరోగ్య వివరాలను నమోదు చేసి పర్యవేక్షించేలా చేపట్టిన సంజీవని ప్రాజెక్టును త్వరలో రాష్ట్ర వ్యాప్తంగా విస్తరించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధికారులను ఆదేశించారు. ప్రజారోగ్యాన్ని మెరుగుపర్చేలా క్షేత్ర స్థాయిలో వివిధ ప్రణాళికల్ని చేపట్టాలని సీఎం దిశానిర్దేశం చేశారు. బుధవారం సచివాలయంలో వైద్యారోగ్యశాఖపై సీఎం సమీక్షించారు. ప్రస్తుతం చిత్తూరు జిల్లాకు విస్తరించిన సంజీవని ప్రాజెక్టును రాష్ట్ర వ్యాప్తంగా అమలు చేసేలా రాష్ట్ర ప్రభుత్వం ప్రణాళికలు చేపడుతున్న క్రమంలో పైలెట్ ప్రాజెక్టు అమలు తీరును అధికారులు సీఎం దృష్టికి తెచ్చారు. వచ్చే ఏప్రిల్ నుంచి రాష్ట్రంలో యూనివర్సల్ హెల్త్ పాలసీ అమల్లోకి రానున్న క్రమంలో ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారనే అంశంపై ముఖ్యమంత్రి ఆరా తీశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సంజీవని ప్రాజెక్టు త్వరలో రాష్ట్ర స్థాయిలో అమలు చేయబోతున్నాం. ప్రస్తుతం చిత్తూరు జిల్లాలో పైలట్ ప్రాజెక్టు అమల్లో ఉంది. ఈ క్రమంలో దీనిపై పూర్తిస్థాయిలో శ్రద్ధ తీసుకోవాలి. టెక్నాలజీని అందుబాటులోకి తెచ్చి... నాణ్యమైన వైద్య సేవలను ప్రజలకు అందించే లక్ష్యంతో ఈ ప్రాజెక్టు చేపడుతున్నాం. శిశువుల నుంచి వృద్ధుల వరకూ సంజీవని ప్రాజెక్టు ద్వారా వైద్య సేవలు అందాలి. ప్రజల హెల్త్ రికార్డులను డిజిటలైజ్ చేసేలా ఈ ప్రాజెక్టును రూపొందిస్తున్నాం. ప్రజలకు వైద్య సేవలు అందించడంతో పాటు ఆరోగ్యంపై అవగాహన కల్పించేలా ఈ ప్రాజెక్టును తీర్చిదిద్దుతున్నాం. ఆరోగ్యాన్ని కాపాడు కునేందుకు ఎలాంటి ఆహారం తీసుకోవాలి.. పోషకాహరాల వల్ల ఉపయోగాలేంటి అనే అంశంపై ప్రజలకు అవగాహన కల్పించాల్సి ఉంటుంది. మొబైల్ యాప్ ద్వారా ప్రజలకు ఆరోగ్యంపై అవగాహన కల్పించేలా చూస్తున్నాం. న్యూట్రిషన్ యాప్ కూడా ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని సూచించారు.

## ఆహార అలవాట్లు మారితే ఆరోగ్యం బాగుంటుంది

ప్రజారోగ్యం ప్రధాన అజెండాగా సంజీవని ప్రాజెక్టును చేపట్టాం. ప్రభుత్వం దగ్గరున్న డేటాను ఆధారంగా తీసుకుని ప్రజల ఆరోగ్యంపై విశ్లేషించడం తో పాటు ప్రజలకు వద్దకు వెళ్లి శాంపిల్ సర్వేలు చేపట్టాలి. అప్పుడు ప్రజారోగ్యంపై పూర్తిస్థాయిలో అంచనాకు రావడానికి వీలుంటుంది. సిటిజన్ హెల్త్ స్క్రీనింగ్ అనే అంశాన్ని ప్రాధాన్యతగా తీసుకోవాలి. దీంట్లో భాగంగా 72.73 లక్షల మందికి హెల్త్ స్క్రీనింగ్ పరీక్షలు చేయాలి. ప్రజల ఆరోగ్యానికి సంబంధించిన డేటా ప్రభుత్వం వద్ద సిద్ధంగా ఉండాలి. ఎనిమీయా, కార్డియాక్, డయాబెటిక్, కిడ్నీ, లివర్ వంటి రోగాలపై స్టడీ చేయాలి. ఎవరైనా రిస్క్ కేటగిరిలో ఉంటే వారిని అలెర్ట్ చేసి మెరుగైన వైద్య సాయం అందేలా చూడాలి.

ఇక సాధారణ ప్రజల్లో కూడా ఆరోగ్యంపై అవగాహన కల్పించాలి. ప్రజారోగ్యంపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు నియోజకవర్గాల్లో ఓ టాస్క్‌ఫోర్స్ ఏర్పాటు చేసుకునే అంశాన్ని పరిశీలించాలి. ప్రజల జీవనశైలి, ఆహారపు అలవాట్లు, జన్యుపరమైన కారణాలు లేదా పర్యావరణ సమస్యల వల్ల ఎలాంటి అనారోగ్య సమస్యలు వస్తాయనే అంశం పైనా ప్రజలకు వివరించాలి. వ్యాయామం, యోగాపై ప్రజలకు అవగాహన కల్పించాలి. రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించడమే కాకుండా... సాధారణ ప్రజలు అనారోగ్య బారిన పడకుండా చూసుకోవడం... ఆస్పత్రులకు వచ్చే రోగుల సంఖ్యను తగ్గించేలా ప్రజల్లో ఆరోగ్య అవగాహన కల్పించడమే లక్ష్యంగా సంజీవని ప్రాజెక్టును అమలు చేయాలి” అని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు.

## ప్రజారోగ్యంపై నిరంతర పర్యవేక్షణ

ప్రతి నియోజకవర్గంలో ఒక సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రి ఉండాలి. నియోజకవర్గాల్లో మల్టీ స్పెషాలిటీ ఆస్పత్రుల నిర్మాణానికి అవసరమైన చర్యలు త్వరగా చేపట్టాలి. దీనికి అవసరమైన ప్రతిపాదనలు సిద్ధం చేయాలి. దీనిపై కేంద్రానికి వివరాలు పంపాలి. రాష్ట్రంలో ఆస్పత్రుల నిర్మాణం, ఏర్పాటు చేసేందుకు ముందుకు వచ్చే ప్రముఖ ఆస్పత్రి యాజమాన్యాలకు, లాభాపేక్ష లేకుండా ఆస్పత్రుల నిర్మాణం, నిర్వహణ చేపట్టే వారికి రాయితీలు ఇస్తాం. క్షేత్రస్థాయిలో ప్రజారోగ్యం, వ్యాధుల తీవ్రత వంటి అంశాలపై నిరంతరం అప్రమత్తంగా ఉండాలి. మలేరియా, టైఫాయిడ్, డెంగ్యూ, స్క్రబ్ టైఫస్ వంటి వ్యాధులపై ఎప్పటికప్పుడు మానిటర్ చేయాలి. దీనికి సంబంధించిన సమాచారాన్ని ఎప్పటికప్పుడు అవేర్-2.0 వ్యవస్థలో అప్డేట్ చేస్తూ ఉండాలి. ఆ డేటా ఆధారంగా క్షేత్రస్థాయిలో అధికారులను అప్రమత్తం చేసే పరిస్థితి రావాలి. కాన్పు అయిన వెంటనే బర్త్ రిజిస్టర్ చేయాలని ఆదేశించారు. ఈ సమీక్షలో మల్టీపర్పస్ మేల్ హెల్త్ అసిస్టెంట్ల నియామకాలకు సంబంధించిన అంశంపై మంత్రి సత్యకుమార్, వైద్యారోగ్య శాఖ అధికారులు ప్రస్తావించారు. 730 మంది ఎంపీహెచ్‌ఏలు ఉంటారని, వీళ్ల నియామకానికి సంబంధించి సుప్రీంకోర్టు కూడా తీర్పు ఇచ్చిందని వివరించారు. వీళ్ల పోరాటం చాలా కాలంగా సాగు తోందని చెప్పారు. మంత్రి, అధికారుల ప్రతిపాదనకు సీఎం చంద్రబాబు అంగీకారం తెలిపారు. ఎంపీహెచ్‌ఏలను విధుల్లోకి తీసుకోవాలని ఆదేశించారు.



### సచివాలయంలో మంత్రి లోకేష్

# వినతుల స్వీకరణ

*సచివాలయంలోని తన చాంబర్‌లో గంజాయి, సోషల్ మీడియాపై మంత్రివర్గ ఉపసంఘం సమావేశం అనంతరం మంత్రి నారా లోకేష్ ప్రజలను కలుసుకున్నారు. వివిధ సమస్యలపై వారి నుంచి వినతులు స్వీకరించారు. ఆయా విజ్ఞప్తులను పరిశీలించి సమస్యల పరిష్కారానికి కృషిచేస్తానని హామీ ఇచ్చారు. అనంతరం అందరితో కలిసి ఫొటోలు దిగారు.*









చైతన్యరథం

# గంజాయి, డ్రగ్స్ నిర్మూలనపై ప్రజల్లో సంతృప్తి

- 70 శాతం మంది సానుకూలంగా ఉన్నారు
- పూర్తిగా అరికట్టే వరకు అప్రమత్తంగా ఉండాలి
- ఎన్జీవోల ఆధ్వర్యంలో డీ-అడిక్షన్ కేంద్రాలు
- కేజీ నుంచి పీజీ వరకు డ్రగ్-ఫ్రీ ఏపీ కరిక్యులమ్
- మంత్రుల ఉపసంఘం సమావేశంలో మంత్రి లోకేష్
- గంజాయి, మాదక ద్రవ్యాల నియంత్రణపై సమీక్ష




అమరావతి(చైతన్యరథం): రాష్ట్రంలో గంజాయి, డ్రగ్స్ నిర్మూలనకు కూటమి ప్రభుత్వంచేపట్టిన చర్యలు పట్ల 70శాతం మంది ప్రజలు సంతృప్తిగా ఉన్నారు.. మిగిలిన 30శాతంపై కూడా దృష్టి పెట్టాలని అధికారులను విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ ఆదేశించారు. రాష్ట్రంలో గంజాయి, డ్రగ్స్ ముప్పును అరికట్టేందుకు ఇప్పటివరకు తీసుకున్న చర్యలు, ప్రణాళికలపై హోంమంత్రి వంగలపూడి అనిత అధ్యక్షతన రాష్ట్ర సచివాలయంలో జరిగిన కేబినెట్ సబ్ కమిటీ భేటీలో మంత్రి నారా లోకేష్ పాల్గొన్నారు.

ఈ సందర్భంగా మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ రాష్ట్రంలో గంజాయి, డ్రగ్స్ నియంత్రణకు ప్రభుత్వం చేపట్టిన కఠిన చర్యలు సత్ఫలితాలను ఇస్తున్నాయి. పూర్తిగా అరికట్టే వరకు అధికారులు అప్రమత్తంగా ఉండాలి. ఎన్జీవోల ఆధ్వర్యంలో డీ అడిక్షన్ కేంద్రాల నిర్వహణకు కార్యా చరణ రూపొందించాలి.. డ్రగ్స్‌పై విద్యార్థుల్లో అవగాహన కలిగించేలా కేజీ నుంచి పీజీ వరకు డ్రగ్-ఫ్రీ ఏపీ కరిక్యులమ్ అమలుకు చర్యలు తీసుకోవాలి.. ఈగల్ యాప్‌ను లీప్ యాప్‌కు అనుసంధానించాలని ఆదేశించారు.

## గంజాయి సాగును పూర్తిగా అరికట్టాం

గంజాయి, డ్రగ్స్ నియంత్రణకు ఈగల్(ఎలైట్ యాంటీ-నార్కోటిక్స్ గ్రూప్ ఫర్ లా ఎన్‌ఫోర్స్‌మెంట్) ఆధ్వర్యంలో ఇప్పటివరకు చేపట్టిన చర్యలను ఈ సందర్భంగా అధికారులు వివరించారు. రాష్ట్రంలో గంజాయి సాగును పూర్తిగా అరికట్టిన ట్లు తెలిపారు. జీరో గంజాయి సాగు రాష్ట్రంగా ఏపీ మారింది. ఎన్ కార్డ్ ప్రణాళికతో పూర్తిగా అనుసంధానం కావడం జరిగింది. ప్రణాళికాబద్ధంగా గంజాయి, డ్రగ్స్ అక్రమ రవాణ నెట్ వర్క్‌లను ధ్వంసం చేసినట్లు అధికారులు వివరించారు. గంజాయి, డ్రగ్స్ నియంత్రణ చర్యల్లో ఇతర రాష్ట్రాలకు ఏపీ నమూనాగా నిలిచిందని ఈ సందర్భంగా అధికారులు తెలిపారు. ఇప్పటివరకు 1,721 ఎన్డీపీఎస్(నార్కోటిక్ డ్రగ్స్ అండ్ సైకోట్రోపిక్ సబ్ స్టాన్సెస్) కేసులు నమోదు చేసి 4,421 మందిని అరెస్ట్ చేసినట్లు వెల్లడించారు. 40 వేల ఈగల్ క్లబ్స్ ఏర్పాటుచేయడంతో పాటు 35,400 అవగాహనా కార్యక్రమాల ద్వారా విద్యార్థులు, ప్రజల్లో గంజాయి, డ్రగ్స్ వల్ల కలిగే దుష్ప్రభావాలను వివరించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్‌తోపాటు డీజీపీ హరీష్‌కుమార్ గుప్తా, ఈగల్ ఐజీ ఆకే రవికృష్ణ, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# చిన్నారులను సోషల్ మీడియాకు దూరంగా ఉంచాలి



- నిషేధంపై ఇతర దేశాల విధానాల అధ్యయనం
- ఫేక్ పోస్టులు పెట్టే వారిపై కఠినచర్యలు చేపట్టాలి
- సుప్రీంకోర్టు గైడ్ లైన్స్‌తో మార్గదర్శకాలు రూపొందించాలి
- మంత్రుల బృందం సమావేశంలో నారా లోకేష్

అమరావతి(చైతన్యరథం): నిర్ణీత వయసుకు లోబడిన మైనర్లను సోషల్ మీడియాకు దూరంగా ఉంచే విషయమై విధి విధానాలను రూపొందించాలని విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ అధికార యంత్రాంగాన్ని ఆదేశించారు. సోషల్ మీడియా జవాబుదారీతనాన్ని బలోపేతం చేయడంపై సచివాలయంలో ఏర్పాటు చేసిన మంత్రుల బృందం సమావేశానికి మంత్రి లోకేష్ అధ్యక్షత వహించారు. సమావేశంలో మాట్లాడుతూ చిన్నారులపై సోషల్ మీడియా నిషేధం విధించే అంశంపై సింగపూర్, ఆస్ట్రేలియా, మలేషియా, ఫ్రాన్స్‌లో అనుసరిస్తున్న విధానాలను అధ్యయనం చేయాల్సిందిగా సూచించారు. ఈ విషయంపై సుప్రీంకోర్టు గైడ్ లైన్స్‌ను పరిగణనలోకి తీసుకుని మార్గదర్శకాలు రూపొందించాలని అన్నారు. మంత్రి నాదెండ్ల మనోహర్ మాట్లాడుతూ... మలేషియాలో మై డిజిటల్ ఐడీ, పాస్ పోర్టు వివరాలతో ఈ-కేవైసీ అనుసంధానం ద్వారా 16 సంవత్సరాల పైబడిన వారికి మాత్రమే సోషల్ మీడియా యాక్సెస్ ఉందని తెలిపారు. చిన్నారులను సోషల్ మీడియాకు దూరంగా ఉంచాలన్న విషయమై మంత్రుల బృంద సమావేశంలో ఏకాభిప్రాయం వ్యక్తమైంది. అయితే ఎంత వయోపరిమితి విధించాలనే విషయమై వివిధ దేశాల్లో చట్టాలను పరిశీలించా ల్సిందిగా మంత్రుల బృందం అధికారులకు సూచించింది. మంత్రి లోకేష్ మాట్లాడుతూ సోషల్ మీడియాలో ఫేక్ న్యూస్ పోస్టు చేసే వారితో పాటు కులం, మతం, ప్రాంతం పేరుతో విద్వేషపూరిత వ్యాఖ్యలు చేసే హెబిచ్యువల్ అఫెండర్స్‌ను కట్టడి చేసేందుకు కఠిన చర్యలు చేపట్టాలని సూచించారు. దీనిపై చర్చించేందుకు గూగుల్, మెటా, ట్విట్టర్ వంటి సోషల్ మీడియా ప్లాట్ ఫాం కంప్లయన్స్ ఆఫీసర్లను కూడా వచ్చే జీవోఎం సమావేశానికి రప్పించాలని సూచించారు. సోషల్ మీడియాలో విద్వేషపూరిత వ్యాఖ్యలు చేసేవారిపై చర్యలు తీసుకునేందుకు సెక్షన్-46 ఐటీ యాక్ట్ ప్రకారం రాష్ట్రస్థాయి అడ్జుడికేటింగ్ ఆఫీసర్ నియామకంపై నోటిఫికేషన్ విడుదల చేయాలని సమావేశంలో నిర్ణయించారు. కేంద్రప్రభుత్వ అధీనంలోని సహయోగ్ పోర్టల్ ద్వారా కొన్ని కేసుల విషయంలో చర్యలకు ఉపక్రమిస్తున్నట్లు అధికారులు తెలిపారు. కంప్యూటర్ రిలేటెడ్ ఎఫెండర్స్, సైబర్ లా ఎఫెండర్స్ కట్టడి, సైబర్ పోలీస్ స్టేషన్ల ఏర్పాటు తదితర అంశాలపై సమావేశంలో చర్చ జరిగింది. ఈ సమావేశంలో ఐడ పీఆర్ శాఖ మంత్రి కొలుసు పార్థసారథి, హోంమంత్రి వంగలపూడి అనిత, పౌరసరఫరాల మంత్రి నాదెండ్ల మనోహర్, వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్, ఐఅండ్ పీఆర్ డైరెక్టర్ కె.ఎస్.విశ్వనాథన్, ఆకే రవికృష్ణ (ఐజీ, ఈగల్, ఇన్‌చార్జ్, సైబర్ క్రైమ్), పి.కిరణ్ కుమార్ (జాయింట్ డైరెక్టర్, ఐ అండ్ పీఆర్), పి.జయరావు, చీఫ్ జనరల్ మేనేజర్ (సోషల్ మీడియా, డిజిటల్ మీడియా,డిజిటల్ కార్పోరేషన్), ఒ.మధుసూదన (చీఫ్ ఇన్ఫర్మేషన్ ఇంజనీర్, ఐఅండ్‌పీఆర్), ప్రాసిక్యూషన్ డైరెక్టర్ రామకోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# మహాపాపం చేసి బుకాయించుకుంటారా..



- లడ్డూలో కల్తీ నిర్ధారణ నివేదికలో బహిర్గతం
- ప్రసాదాన్ని అపవిత్రం చేయటం క్షమించరాని నేరం
- అయినా కూడా వక్రీకరించి తప్పుదోవ పట్టిస్తున్నారు
- జగన్‌రెడ్డిపై మంత్రి నారా లోకేష్ ధ్వజం



అమరావతి(చైతన్యరథం): తిరుపతి లడ్డూలో కల్తీ నెయ్యి వ్యవ హారంలో మహాపాపం చేసి బుకాయించుకుంటున్నారని జగన్‌రెడ్డిపై మంత్రి నారా లోకేష్ ధ్వజమెత్తారు. మహాపాపం చేసి కూడా బుకాయించుకోవటం జగన్‌కే చెల్లిందంటూ వ్యాఖ్యలు చేశారు. ఉండవల్లి క్యాంపు కార్యాలయంలో మంత్రులతో అల్పాహార విందు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా తిరుపతి లడ్డూలో కల్తీ నెయ్యి అంశాన్ని ప్రస్తావిస్తూ మండిపడ్డారు. పవిత్రమైన తిరుపతి లడ్డూలో కల్తీ జరిగిందని నిర్ధారణ అయ్యాక కూడా నివేదికను వక్రీకరిస్తూ ప్రజలను తప్పుదోవ పట్టిస్తు న్నారని జగన్‌పై మండిపడ్డారు. పాలే లేని కల్తీ నెయ్యిని సృష్టించి దేవుడి ప్రసాదాన్ని అపవిత్రం చేయటం క్షమించరాని నేరమన్నారు. వందల కోట్ల కుంభకోణానికి పాల్పడటమే కాకుండా అసత్యాలతో ప్రజలను తప్పుదోవ పట్టించే యత్నం చేస్తున్నారని విమర్శించారు. వైసీపీ కుట్రలను ధీటుగా తిప్పికొట్టడంతో పాటు వారి బాగోతాన్ని ప్రజల్లోనే ఎండగడ దామని మంత్రులకు సూచించారు. కాగా.. తిరుమల శ్రీవారి ప్రసాదమైన లడ్డూ తయారీలో ఉపయోగించిన కల్తీ నెయ్యి కేసులో సీబీఐ ఆధ్వర్యంలోని సిట్ ఇటీవల తుది ఛార్జ్‌షీట్‌ను దాఖలు చేసిన విషయం తెలిసిందే. ఈ చార్జ్‌షీట్‌లో 36 మందిని నిందితులుగా చేర్చింది. వీరిలో 12 మంది టీటీడీ ఉద్యోగులు కూడా ఉన్నారు. 2019 నుంచి 2024 వరకు రూ.235 కోట్ల విలువైన 60 లక్షల కిలోల కల్తీ నెయ్యిని తిరుమల శ్రీవారి లడ్డూ తయారీకి ఉపయోగించారని సిట్ దర్యాప్తులో తేలిన సంగతి తెలిసిందే.

# మోడల్ స్టేషన్‌గా పిఠాపురం రైల్వేస్టేషన్



◆ పీఎం గతిశక్తిలో రోడ్డు ఓవర్ బ్రిడ్జిని చేర్చండి
◆ రైల్వే మంత్రికి పవన్‌కళ్యాణ్ విజ్ఞప్తి

ఢిల్లీ:ఉపముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్ ఢిల్లీ పర్యటనలో భాగంగా బుధవారం మధ్యాహ్నం కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్విని శ్రీవైష్ణవ్‌తో సమావేశమయ్యారు. పిఠాపురం రైల్వేస్టేషన్ అభివృద్ధి, రోడ్డు ఓవర్ బ్రిడ్జి నిర్మాణంతోపాటు పలు అంశాలపై చర్చించారు. సేతు బంధన్ పథకం కింద మంజూరు చేసిన రోడ్డు ఓవర్ బ్రిడ్జిని పీఎం గతిశక్తి పథకం పరిధిలోకి తీసుకురావాలని విజ్ఞప్తి చేశారు. ఇది 2030 జాతీయ రైల్ ప్రణాళికకు అనుగుణంగా లెవల్ క్రాసింగులు తొలగించేందుకు, ట్రాఫిక్ నియంత్రణకు సహకరిస్తుందని తెలిపారు. పిఠాపురం ఆధ్యాత్మికంగా ముఖ్య పట్టణం అయినందున రైల్వేస్టేషన్‌ను అమృత్ స్కీం కింద మోడల్ రైల్వేస్టేషన్‌గా అభివృద్ధి చేయాలని కోరారు. అష్టాదశ శక్తిపీఠం, శ్రీ పాద వల్లభస్వామి కొలువైన క్షేత్రం పిఠాపురంలో ఉన్నందున దర్శనం నిమిత్తం సుదూర ప్రాంతాల నుంచి వచ్చే భక్తుల సౌకర్యార్థం మౌలిక వసతులు కల్పించాలని విన్నవించారు. వీటితోపాటు రాష్ట్రంలో పెండింగ్‌లో ఉన్న పలు రైల్వే ప్రాజెక్టుల గురించి పవన్‌కళ్యాణ్ చర్చించారు. అశ్వినివైష్ణవ్ సానుకూలంగా స్పందించి నందుకు కృతజ్ఞతలు తెలిపారు.

## అర్జున అవార్డు గ్రహీత జ్యోతికి గ్రూప్1 ఉద్యోగం

◆ విశాఖలో ఇంటి స్థలం మంజూరు
◆ శాప్ చైర్మన్ అనిమిని రవినాయుడు

అమరావతి(చైతన్యరథం): రాష్ట్ర క్యాబినెట్ సమావేశంలో ప్రముఖ అంతర్జాతీయ అథ్లెట్, అర్జున అవార్డు గ్రహీత ఎర్రజి జ్యోతికి గ్రూప్ 1 ఉద్యోగం, విశాఖపట్నంలో 500గజాలు ఇంటి స్థలం మంజూరు చేయడాన్ని ఆమోదించడం జరిగిందని శాప్‌చైర్మన్ రవి నాయుడు తెలిపారు. క్రీడలపై దూరదృష్టితో పనిచేస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలో రాష్ట్ర ప్రభుత్వం, అలాగే శాప్ కలిసి క్రీడాకారుల సంక్షేమం, అభివృద్ధికి అత్యున్నత ప్రాధాన్యం ఇస్తూ నిరంతరం ప్రోత్సాహం అందిస్తున్నాయని తెలిపారు. క్రీడాకారులు దేశానికి, రాష్ట్రానికి గర్వకారణమని పేర్కొ న్నారు. ఎర్రజి జ్యోతికి పెద్ద అన్నయ్యలా అండగా నిలిచి ప్రతిదశలో ప్రోత్సహిం చిన మంత్రి నారా లోకేష్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. క్రీడాకారులను ప్రోత్సహించడంలో లోకేష్ ఎల్లప్పుడూ ముందుంటారని ప్రశంసించారు. ఈ నిర్ణయం ద్వారా క్రీడాకారులకు ఈ రాష్ట్ర ప్రభుత్వం, శాప్ అండగా ఉంటాయని మరోసారి స్పష్టమైందని తెలిపారు. ఈసందర్భంగా ఎర్రజిజ్యోతికి అండగా నిలిచిన ముఖ్యమంత్రి చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్‌కళ్యాణ్, మంత్రి నారా లోకేష్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

# మత్స్యకారుల విడుదలకు తక్షణ చర్యలు

◆ కేంద్ర హోంమంత్రికి సీఎం చంద్రబాబు లేఖ
◆ దౌత్యపరమైన చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి
◆ మంత్రి అచ్చెన్నాయుడు వినతితో స్పందన



అమరావతి(చైతన్యరథం): విజయనగరం జిల్లాకు చెందిన 9 మంది మత్స్యకారులను బంగ్లాదేశ్ నౌకాదళం అరెస్టు చేసిన ఘట నను మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు వెంటనే ముఖ్యమంత్రి చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లారు. దీనిపై ముఖ్యమంత్రి తక్షణమే స్పందించి కేంద్ర హోంమంత్రి అమిత్‌షాకు లేఖ రాసి మత్స్యకారుల విడుదలకు అవసరమైన దౌత్య చర్యలు చేపట్టాలని కోరారు. ఈ సందర్భంగా మంత్రి అచ్చెన్నాయుడు విజయవాడలోని క్యాంప్ కార్యాలయం నుంచి మాట్లాడుతూ విశాఖపట్నం ఫిషింగ్ హార్బర్‌కు చెందిన మెకానైజ్డ్ ఫిషింగ్ బోట్ అక్టోబర్ 13, 2025న ఉదయం 4 గంటలకు లోతు సముద్ర చేపల వేటకు బయలుదేరిన సమయంలో అందులో ఉన్న 9 మంది మత్స్యకారులు వాతావరణ పరిస్థితులు, సముద్ర ప్రవాహాల కారణంగా అనుకోకుండా అంత ర్జాతీయ సరిహద్దులు దాటారని తెలిపారు. ఈ క్రమంలో బంగ్లా దేశ్ నౌకాదళం వారిని అరెస్టు చేసినట్లు వివరించారు. అక్టోబర్ 22, 2025న సమీప ప్రాంతంలో వేట చేస్తున్న మరో పడవ సిబ్బంది ద్వారా ఈ విషయం వెలుగులోకి వచ్చిందని, అప్పట్లో పడవ డ్రైవర్ బంగ్లాదేశ్ నౌకాదళం తమను అదుపులోకి తీసుకు న్నట్లు తెలిపినటు పేర్కొన్నారు. ఈ అంశాన్ని సీఎం చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లగానే మత్స్యకారుల కుటుంబాల పరిస్థితిని పరిగ ణలోకి తీసుకుని ముఖ్యమంత్రి వెంటనే స్పందించారని తెలిపారు. కేంద్ర విదేశాంగ, హోంశాఖల ద్వారా బంగ్లాదేశ్ ప్రభుత్వంతో దౌత్యపరమైన చర్యలు జరిపి మత్స్యకారులు, వారి పడవను సురక్షితంగా విడుదల చేయాలని కేంద్ర హోంమంత్రి అమిత్ షాను కోరుతూ లేఖ రాసినట్లు తెలిపారు. కేంద్ర విదేశాంగ మంత్రిత్వ శాఖ నుంచి అందిన సమాచారం ప్రకారం ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్‌లో 13 మంది, పశ్చిమబెంగాల్‌లో 122 మంది బంగ్లాదేశ్ మత్స్యకారులు నిర్బంధంలో ఉన్నారని, పరస్పర విడుదల ప్రక్రియ ప్రారంభమైన నేపథ్యంలో ఈ అంశాన్ని మానవతా దృక్పథంతో త్వరితగతిన పరిష్కరించాలని సీఎం చంద్రబాబు కోరినట్లు మంత్రి వెల్లడించారు. బంగ్లాదేశ్‌లో అరెస్టయిన 9 మంది మత్స్యకారుల కుటుంబాలు తీవ్ర మానసిక వేదనకు గురవుతున్నాయని, రాష్ట్ర ప్రభుత్వం వారి పక్షాన నిలబడి కేంద్రంతో నిరంతరం సమన్వ యం చేస్తూ మత్స్యకారుల త్వరిత విడుదల కోసం కృషి చేస్తుందని స్పష్టం చేశారు.

# కర్మయోగి వేదికలో ఆంధ్రప్రదేశ్ మైలురాయి

◆ 80 లక్షల కోర్సులు పూర్తి చేసిన రాష్ట్రంగా రికార్డ్
◆ రాష్ట్ర ప్రభుత్వానికి అభినందనల వెల్లువ

అమరావతి(చైతన్యరథం): ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం మరోసారి జాతీయ స్థాయిలో చారిత్రక విజయాన్ని సాధించింది. కేంద్ర ప్రభుత్వం యొక్క ప్రతిష్ఠాత్మక మిషన్ కర్మయోగి కార్యక్రమంలో భాగంగా నడుస్తున్న ఐజీవోటీ కర్మయోగి డిజిటల్ లెర్నింగ్ ప్లాట్‌ఫాంపై రాష్ట్రం నుంచి కోటి మంది నమోదు చేసుకోగా, 80 లక్షల మంది శిక్షణ పూర్తి చేసిన తొలి రాష్ట్రంగా ఆంధ్ర ప్రదేశ్ నిలిచింది. ఈ అసాధారణ విజయం రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల సామర్థ్య వృద్ధికి, నిరంతర శిక్షణకు, ఆధునిక పాలనా విధానాలకు ప్రభుత్వం ఇస్తున్న అత్యుత్తమ ప్రాధాన్యతకు సాక్ష్యంగా నిలుస్తోంది. ప్రజలకు మరింత సమర్థవంతంగా, పారదర్శకంగా సేవలు అందించాలనే దృఢ సంకల్పాన్ని ఇది స్పష్టం చేస్తోంది.

### పాలనలో సామర్థ్య విప్లవం

ఐజీవోటీ కర్మయోగి వేదిక ద్వారా రాష్ట్రంలోని వివిధ శాఖల అధికారులు, ఉద్యోగులు పాలనా నైపుణ్యాలు, ఆర్థిక నిర్వహణ, సాంకేతిక జ్ఞానం, ప్రజాసేవ, నాయకత్వం, విధాన రూపకల్పన వంటి కీలక రంగాల్లో శిక్షణ పొందుతున్నారు. వ్యక్తిగత అభివృ ద్ధితో పాటు సంస్థాగత సామర్థ్యాన్ని పెంచడమే ఈ కార్యక్రమాల లక్ష్యం. ఈ శిక్షణ ఫలితంగా ప్రభుత్వ ఉద్యోగులు తమ విధులను మరింత సమర్థవంతంగా, బాధ్యతాయుతంగా, పారదర్శ కంగా నిర్వహిస్తున్నారు. దీంతో ప్రభుత్వ సేవలు వేగంగా, నాణ్యతగా ప్రజల చేతికి చేరుతున్నాయి. ప్రజా కేంద్రీకృత పాలన దిశగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చేపట్టిన ప్రయత్నాలకు ఇది బలమైన పునాది.

### దేశానికి ఆదర్శ రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్

ఐజీవోటీ కర్మయోగి వేదికపై ఇంత పెద్దస్థాయి పురోగతి సాధించడం ద్వారా ఆంధ్రప్రదేశ్ ఇతర రాష్ట్రాలకు మార్గదర్శకంగా నిలిచింది. సామర్థ్య నిర్మాణమే అభివృద్ధికి మూలమనే సూత్రాన్ని ఆచరణలో చూపిస్తూ, 'లెర్నింగ్ స్టేట్'గా రాష్ట్రం తన ప్రత్యేకతను చాటుతోంది.. రాబోయే రోజుల్లో మరిన్ని విభాగాలవారీ ప్రత్యేక కోర్సులు, ఆధునిక టెక్నాలజీ ఆధారిత లెర్నింగ్ మాడ్యూళ్లు, అదనపు శిక్షణా కార్యక్రమాలను అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. ప్రతి ప్రభుత్వ ఉద్యోగి నిరంతరం నేర్చుకుంటూ ప్రజా సేవలో ఉత్తమతను సాధిం చాలన్నదే ముఖ్య ఉద్దేశం. ఈ అద్భుత విజయానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పాటు, రాష్ట్రంలోని ప్రభుత్వ ఉద్యోగులకు అభినందనలు వెల్లువెత్తుతున్నాయి. ఐజీవోటీ కర్మయోగి వేదికపై ఈ మైలురాయి సాధించడం ద్వారా ఆంధ్రప్రదేశ్ మరోసారి దేశానికి ఆదర్శప్రాయంగా నిలిచింది.

# ఫిబ్రవరి 11 నుంచి అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు

అమరావతి(చైతన్యరథం): అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలకు ముహూర్తం ఫిక్స్ అయింది. ప్రభుత్వం షెడ్యూల్ ఖరారు చేసింది. ఫిబ్రవరి 11వ తేదీ నుంచి ఏపీ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు ప్రారంభం కానున్నాయి. ఈ మేరకు ప్రభుత్వం నుంచి అసెంబ్లీ వర్గాలకు బుధవారం అధికారిక సమాచారం అందింది. ఫిబ్రవరి 11వ తేదీ ఉదయం 10 గంటలకు రాష్ట్ర గవర్నర్ ఉభయసభలను ఉద్దేశించి ప్రసంగిం చనున్నారు. గవర్నర్ ప్రసంగంతో బడ్జెట్ సమావేశాలు అధికారికంగా ప్రారంభం కానున్నాయి. ఫిబ్రవరి 12వ తేదీన గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానాన్ని సభలో ప్రవేశపెట్టనున్నారు. అదే రోజు మొత్తం ఈ తీర్మానంపై సభ్యులు విస్తృతంగా చర్చ జరపనున్నారు. ఫిబ్రవరి 13వ తేదీన గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సభలో మాట్లాడనున్నారు. ప్రభుత్వ విధానాలు, భవిష్యత్ ప్రణాళికలపై సీఎం కీలక ప్రసంగం చేసే అవకాశం ఉందని రాజకీయ వర్గాలు అంచనా వేస్తున్నాయి. ఫిబ్రవరి 14వ తేదీన 2026--27 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన రాష్ట్ర బడ్జెట్‌ను ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ సభలో ప్రవేశపెట్టను న్నారు. అదే రోజున వ్యవసాయ బడ్జెట్‌ను మంత్రి అచ్చెన్నాయు డు ప్రవేశపెట్టనున్నారు. ప్రస్తుత సమాచారం ప్రకారం ఈ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు సుమారు నాలుగు వారాల పాటు, అంటే మార్చి 12వ తేదీ వరకు కొనసాగే అవకాశం ఉంది. ఈ సమావేశాల్లో కీలక బిల్లులు, విధాన నిర్ణయాలు, అభివృద్ధి అంశాలపై విస్తృత చర్చ జరగనుంది.



# స్వచ్ఛాంధ్ర అవగాహన కార్యక్రమాల్లో పాల్గొనాలి

- అన్ని వర్గాలను భాగస్వాములను చేయాలి
- సీబీ, ఐఈసీ శిక్షణ కార్యక్రమాలకు రూ.103 కోట్లు
- బోర్డు సమావేశంలో చైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభిరామ్



అమరావతి(చైతన్యరథం): స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర అవగాహన కార్యక్రమాలలో డైరెక్టర్లు చురుకుగా పాల్గొనాలని స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ చైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభిరామ్ పిలుపునిచ్చారు. అమరావతిలోని స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ కార్యాలయంలో బుధవారం జరిగిన కార్పొరేషన్ బోర్డు డైరెక్టర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. డైరెక్టర్లు, అధికారులు, అవగాహనా కార్యక్రమాలు నిర్వహించే సంస్థల ప్రతినిధులతో కలిసి స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాలను సమీక్షించారు. రాష్ట్రంలోని 26 జిల్లాల్లో అర్బన్, గ్రామీణ ప్రాంతాల్లో సీబీ (కెపాసిటీ బిల్డింగ్), ఐఈసీ(ఇన్ఫర్మేషన్, ఎడ్యుకేషన్ అండ్ కమ్యూనికేషన్) కార్యక్రమాల నిర్వహణకు మొత్తం రూ.103.05 కోట్లు కేటాయించినట్లు వివరించారు. అర్బన్ ప్రాం తాలలోని మునిసిపాలిటీలను రెండు ఏజెన్సీలకు అప్పగించినట్లు తెలిపారు. స్వచ్ఛతపై అవగాహన కల్పించేందుకు పారిశుద్ధ్య కార్మి కులు, మునిసిపల్, ఆరోగ్య సిబ్బంది, స్వచ్ఛంద సంస్థల ప్రతిని ధులు, విద్యార్థులు.. వంటి వారిని 12 కేటగిరీలుగా విభజించి శిక్షణ ఇస్తారని వివరించారు. ఏఐఐఎల్ ఎస్‌జీ (ఆలిండియా ఇనిస్టిట్యూట్ ఆఫ్ లోకల్ సెల్ఫ్ గవర్నమెంట్), వాష్-సాహస్ అనే సంస్థలకు పట్టణ ప్రాంతాలలో ఈ కార్యక్రమాల నిర్వహణను అప్పగించినట్లు తెలిపారు. ఇందుకోసం ఈ రెండు సంస్థలకు సీబీకి రూ.23.83 కోట్లు, ఐఈసీకి రూ.7.54 కోట్లు, మొత్తం రూ.31.37 కోట్ల బడ్జెట్ కేటాయించినట్లు చెప్పారు.

### గ్రామీణ ప్రాంతాల్లోనూ సీబీ, ఐఈసీ కార్యక్రమాలు

గ్రామీణ ప్రాంతాలలో కూడా సీబీ, ఐఈసీ కార్య క్రమాలనుత్వరలో ప్రారంభించనున్నట్లు చైర్మన్ పట్టాభి రామ్ తెలిపారు. ఆ కార్యక్రమాలను మరో ఏజన్సీకి అప్పగించనున్నట్లు చెప్పారు. గ్రామీణ ప్రాంతాల్లో సీబీకి రూ.13.62 కోట్లు, ఐఈసీ కార్యక్రమాలకు రూ.58.06 కోట్లు, మొత్తం రూ.71.68 కోట్లు కేటా యించినట్లు తెలిపారు. డైరెక్టర్లు అడిగిన పలు ప్రశ్న లకు చైర్మన్ పట్టాభిరామ్ సమాధానాలు చెప్పారు.

### అన్ని వర్గాలను భాగస్వాములను చేయాలి

డైరెక్టరు రాష్ట్రంలో వివిధ ప్రాంతాలలో జరిగే కెపాసిటీ బిల్డింగ్ శిక్షణ కార్యక్రమాల్లో పాల్గొని శిక్షణ పొందడంతోపాటు వారి ప్రాంతాలలో కార్యక్రమాలను పర్యవేక్షించాలని చెప్పారు. వివిధ వ్యాపార సంస్థల అసోసియేషన్ల వారు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధుల ను, కళాకారులు, గాయకులు, సోషల్ మీడియా ఇన్ఫ్లుయన్సర్లు, ఎన్ఎస్ఎస్, ఎన్‌సీసీ విద్యార్థులు, విశ్వవిద్యాలయాల వారిని, రిటైర్డ్ ఉద్యోగులను, వివిధ సేవాదళ్ సేవకులు, వాకర్స్ అసోసియేషన్ల వారు, గృహిణులను భాగస్వాములను చేసేందుకు పలు కార్య క్రమాలు నిర్వహించాలని సూచించారు. ప్రజల్లోకి వెళ్లి, పారిశుద్ధ్యంపై వారికి అవగాహన కల్పించాలని తెలిపారు.

పట్టణ, గ్రామీణ ప్రాంతాలలో కార్పొరేషన్ చేపట్టిన, చేపట్టబోయే కార్యక్రమాలను పట్టాభిరామ్ వివరించారు. ఈ కార్య క్రమాలను సమర్థవంతంగా అన్నివర్గాల ప్రజల్లోకి తీసుకువెళ్లేందుకు వారికి దిశా నిర్దేశం చేశారు. కార్పొరేషన్ ద్వారా పట్టణ, గ్రామీణ ప్రాంతాలలో ఇచ్చిన ఈ-ఆటోలు, తోపుడు బండ్లు, ట్రైసైకిల్స్ వివరాలు తెలిపారు. పారిశుద్ధ్యం, వ్యర్థాల నిర్వహణ, తడిచెత్త, పొడిచెత్త, నీటి సంరక్షణ, వ్యర్థా లను శుద్ధిచేయడం, వ్యర్థాల నుంచి సంపద సృష్టించ డం, వేస్ట్ నుంచి విద్యుత్ ఉత్పత్తి, ప్లాస్టిక్ రీసైక్లింగ్, సైంటిఫిక్ ల్యాండ్ ఫిల్లింగ్(ఎస్ఎల్ఎఫ్), సర్క్యులర్ ఎకానమీ.. వంటి అన్ని అంశాలను వివరించారు.

### ఫలితాలు కనిపించాలి: ప్రిన్సిపల్ సెక్రటరీ సురేష్‌కుమార్

మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్ అండ్ అర్బన్ డెవలప్ మెంట్ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ ఎస్.సురేష్‌కుమార్ వీడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడుతూ ఏజెన్సీలు నిర్వ హించే కార్యక్రమాలు ఇంకా చురుకుగా ఉండాలని, ఫలితాలు కనిపించాలని చెప్పారు. మునిసిపల్ అడ్మిని స్ట్రేషన్ కమిషనర్ అండ్ డైరెక్టర్ పొమ్మాల సంపత్ కుమార్ వీడియోకాన్ఫరెన్స్‌లో మాట్లాడుతూ సైంటిఫిక్ ల్యాండ్‌ఫిల్లింగ్(ఎస్ఎల్ఎఫ్) ఆవశ్యకతను వివరించారు.

### 11 వేల మందికి శిక్షణ

స్వచ్ఛంద సంస్థలు రెండూ ఇప్పటివరకు 11 వేల మందికి శిక్షణఇచ్చినట్లు కార్పొరేషన్ ఎండీ బొమ్మినేని అనీల్‌కుమార్‌రెడ్డి తెలిపారు. ఈ శిక్షణ నిరంతర ప్రక్రియ అని తెలిపారు. గత ఏడాది మన రాష్ట్రానికి ఐదు స్వచ్ఛ అవార్డులు వచ్చాయని తెలిపారు. ఈ ఏడాది 50 శాతం అవార్డులు మనకే రావాలన్నది సీఎం చంద్రబాబు ఆకాంక్ష అని చెప్పారు. రాష్ట్రం మొత్తం గ్రామాలలో పూర్తిగా బహిరంగ మలమూత్ర విసర్జనలేని ఓడీఎఫ్‌ం గ్రామాలుగా ప్రకటించే స్థాయికి చేరాలని సూచించారు. ఈ సమావేశంలో జేడీ(అర్బన్) భాగ్యలక్ష్మి, ఈడీలు ఊర్మిళాదేవి,అర్జునరావు, కార్పొరే షన్ డైరెక్టర్లు ఆరుద్ర భూలక్ష్మి, బొమ్మినాయుని లక్ష్మణ రావు,ఎం.నాగలక్ష్మి, మువ్వల వెంకటరమణ, ఎన్.పర్వీన్ బాను, బోలెం నాగమణి, పరుచూరి భవానీ రవికుమార్, సలాది పట్టాభిరామయ్య, బుచా రాము, రెడ్డివారి మంజునాథ్, సన్నరెడ్డి కల్పనారెడ్డి, చిన్ని శ్రీనివాసరావు, కూచిపూడి ఉదయభాస్కర్, వాష్ ప్రతినిధులు కిషోర్ కుమార్, అర్జున్ ప్రసాద్, శివ కురెళ్ల, ఏఐఐ ఎల్ఎస్‌జీ ఏజన్సీ నోడల్ ఆఫీసర్ ఏ.శివన్నారాయణ, కేపీఎంజీ ప్రతినిధులు వంశీ, శైలి, కార్పొరేషన్ అధికారులు పాల్గొన్నారు.

# నేరస్థుల్లో భయం.. మహిళల్లో ధైర్యం..

**ఎవరు తప్పు చేసినా శిక్ష తప్పదు - చంద్రబాబు జీరో టాలరెన్స్ పాలన**



మహిళల భద్రత అనేది రాజకీయ నినాదం కాదు. అది పాలకుల పాలనా దృక్పథానికి అసలైన పరీక్ష. అధికారంలో ఉన్న నాయకుడి నిర్ణయాలపై మహిళలు ధైర్యంగా జీవిస్తారా, లేక భయంతో బతుకు తారా అన్నది ఆధారపడి ఉంటుంది. ఈ విషయంలో ఆంధ్రప్రదేశ్ ప్రజలు రెండు భిన్నమైన పాలనా శైలులను ప్రత్యక్షంగా చూశారు. ఒకటి.. మహిళలపై నేరం జరిగితే ఎవరు చేసినా కఠిన చర్యలు తీసుకున్న చంద్ర బాబు పాలన. మరొకటి.. మహిళలపై ఆరోపణలు వచ్చినా రాజకీయ రక్షణ కల్పించని జగన్ పాలన.

### చంద్రబాబు పాలన..
### మహిళల భద్రతపై జీరో టాలరెన్స్

చంద్రబాబు నాయకత్వంలో మహిళల భద్రత విష యంలో ఎలాంటి రాజీ లేదు. నేరం చేసినవాడు ఎవరు అన్నది కాదు.. ఏ పార్టీకి చెందినవాడు ఏ పదవిలో ఉన్నాడన్నదీ కాదు.. నేరం జరిగిందా లేదా అన్నదే ప్రధానప్రమాణం. ఈ జీరో టాలరెన్స్ విధానం మాటల్లో కాదు ఆచరణలో స్పష్టంగా కనిపిస్తోంది. పార్టీ వారైనా సరే..తప్పు చేస్తే చర్యతప్పదు. ఇటీవల జరిగిన చేబ్రోలు కిరణ్ ఘటన దీనికి ప్రత్యక్ష ఉదా హరణ. ఐటీడీపీ కార్యకర్త చేబ్రోలు కిరణ్, వైఎస్ జగన్ సతీమణి భారతిపై అసభ్యకర వ్యాఖ్యలు చేశాడు. ఇది శారీరక దాడి కాదు. అయినా మహిళపై అనుచిత వ్యాఖ్యలు చేసిన నేరాన్ని తీవ్రంగా పరిగణిం చారు. వెంటనే పార్టీ నుంచి సస్పెండ్ చేశారు. పార్టీ ఆదేశాల మేరకు పోలీసులు కేసు నమోదుచేసి అతన్ని అరెస్ట్ చేశారు. మహిళలపై మాటల దాడి చేసినా సరే.. ఎవ్వరూ తప్పించుకోలేరన్న స్పష్టమైన సందేశాన్ని ఈ చర్య ఇచ్చింది.

### తీవ్రమైన నేరాలపై వేగవంతమైన స్పందన

మహిళలు, బాలికలపై తీవ్రమైన నేరాలు జరిగితే కూడా ప్రభుత్వం అదే తీవ్రతతో స్పందిస్తోంది కూటమి ప్రభుత్వం. శ్రీ సత్యసాయి జిల్లా రామగిరి మండలం యడుగురల్లపల్లిలో జరిగిన ఘటన రాష్ట్రాన్ని కుది పేసింది. 15 ఏళ్ల దళిత బాలికపై రెండేళ్లుగా సీరియల్ గ్యాంగ్ రేప్ జరిగింది. తన తరగతి సహ విద్యార్థి, అతని తండ్రి సహా మొత్తం 13-14 మంది నిందితులు ఉన్నారు. ఈ ఘటనపై చంద్రబాబు నాయుడు డీజీపీ, ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించారు. పోక్సో చట్టం, ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ యాక్ట్ కింద కేసులు నమోదు చేసి ఆరుగురు పెద్దలు, ఒక జువెనైల్‌ను అరెస్ట్ చేశారు. బాధిత బాలికను సురక్షిత షెల్టర్‌కు తరలించి, కుటుంబానికి భరోసా కల్పించారు. త్వరిత దర్యాప్తు పూర్తి చేసి కఠిన శిక్షలు పడేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. జూన్ 2025లో అనంతపురం పట్టణంలో ఇంటర్ విద్యార్థిని తన్మయి హత్యకు గురైంది. ఈ ఘటనలో లైంగిక దాడి కోణంలో అనుమానాలు వ్యక్తమయ్యాయి. ఈ ఘటనపై కూడా చంద్రబాబు నాయుడు డీజీపీతో సమీక్ష చేసి నిందితులకు త్వరగా శిక్ష పడేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రభుత్వం వెనక్కి తగ్గలేదు. బాధిత కుటుంబానికి అండగా నిలిచింది.

### గణాంకాలే మార్పునకు నిదర్శనం

కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత మహిళలు, చిన్నారుల భద్రత విషయంలో స్పష్టమైన మార్పు కని పిస్తోంది. మహిళలు, చిన్నారులపై నేరాలు 10.76 శాతం తగ్గాయి. రాష్ట్రవ్యాప్తంగా మొత్తం నేరాలు 5.5 శాతం తగ్గాయి. 'ఆపరేషన్ ట్రేస్' వంటి ప్రత్యేక డ్రైవ్‌ల ద్వారా 4,988 మిస్సింగ్ కేసులు ఛేదించ బడ్డాయి. వాటిలో 1,565మంది యువతులను సురక్షితంగా వారికుటుంబాలకు చేర్చారు. సీసీటీవీలు, డ్రోన్లు, ఫేస్ రికగ్నిషన్ సిస్టమ్, ఏఐ ఆధారిత స్మార్ట్ పోలీసింగ్ అమలులోకి రావడంతో నేరం చేసిన వాడు తప్పించు కోలేడన్న భావన బలపడింది. నేరస్థుల్లో భయం పెరిగింది. మహిళల్లో ధైర్యం పెరిగింది.

### జగన్ పాలనలో ఆరోపణలున్న వారికే రక్షణ

జగన్ పాలనలో మహిళలపై నేరాలు అధికంగా నమోదయ్యాయి. అయితే వాటిపై కఠిన చర్యలు తీసు కున్న దాఖలాలు ప్రజలకు స్పష్టంగా కనిపించలేదన్న విమర్శలు విస్తృతంగా వినిపించాయి. జగన్‌రెడ్డి పాలన లో 'దిశ చట్టం' పేరుతో పెద్ద ఎత్తున ప్రచారం జరిగింది. మూడు వారాల్లో ఉరి అంటూ హామీలు ఇచ్చారు. కానీ అమలులో మాత్రం నిరాశే మిగిలింది. గత ఐదేళ్లలో 6,927 మంది మైనర్లపై అత్యాచారాలు జరిగాయి. రోజుకు సగటున నాలుగు మైనర్లు బాధితు లయ్యారు. కానీ ఈ కేసుల్లో శిక్షలు పడింది కేవలం 134 కేసుల్లో మాత్రమే. శిక్షల శాతం కేవలం 2 శాతం మాత్రమే.. దేశంలోనే అత్యంత తక్కువస్థాయి ఇది.నాడు వైసీపీ పాలనలో మహిళలపై ఆరోపణలు ఎదుర్కొన్న పలువురు అధికారపార్టీ నేతల విషయంలో ప్రభుత్వం వెనకేసుకొచ్చిందన్న ఆరో పణలు రాష్ట్ర వ్యాప్తంగా చర్చనీయాంశంగా మారాయి. ఈ తరహాలో గోరంట్ల మాధవ్,అంబటి రాంబాబు, అవంతి శ్రీనివాస్ వంటి నేతల పేర్లు మహిళలపై ఆరోపణల నేపథ్యంలో ప్రజా చర్చల్లోకి వచ్చాయి. అలాగే రాజ్యసభ సభ్యుడు విజయ్‌సాయిరెడ్డిపై ఒక యువతి, ఆమె భర్త చేసిన ఫిర్యాదు, దళిత ప్రభుత్వ అధికారికి సంబంధించిన అంశం రాష్ట్రవ్యాప్తంగా తీవ్ర చర్చకు దారి తీసింది. అయినప్పటికీ ఈ అంశాల్లో అప్పటి ప్రభుత్వం ఎటువంటి చర్యలు తీసుకోలేదు. వైసీపీ మాజీ ఎమ్మెల్యే నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి.. మహిళా ఎమ్మెల్యేపై చేసిన అసభ్య వ్యాఖ్యల కేసులో పోలీసులు నోటీసులు జారీచేశారు. ఈ కేసులో హై కోర్టు కూడా సీరియస్‌గా స్పందించి అసభ్య వ్యాఖ్యల పై బెయిల్ ఇవ్వడానికి నిరాకరించింది. అయినా సరే దీని గురించి జగన్ ఖండించడం లేదా స్పందించడం చేయకపోవడం గమనార్హం. ఇదొక్కటే కాదు తన పార్టీకి సంబంధించిన ఎవరు అయినా సరే తప్పు చేసినా సమర్థించుకోవడం లేదా అది కూటమి మీదకినెట్టేయడం జగన్ తంతుగా మారింది. జగన్ పాలనలో నేరాలు అధికమ వ్వడమే కాకుండా.. బాధితులకు న్యాయం కూడా జరగలేదన్న భావన మహిళల్లో భయాన్ని పెంచింది. ఈ పరిణామా లన్నీ కలిసి జగన్ పాలనలో మహిళల భద్రత విషయంలో మాటలకు-చర్యలకు మధ్య ఉన్న తేడాను ప్రజలకు స్పష్టంగా చూపించాయి.

### మహిళల భద్రత మాటల్లో కాదు..
### పాలనలో కనిపించాలి

నేరం చేసినవాడిని కాపాడే నాయకత్వం మహిళ లకు రక్షణ ఇవ్వదు. నేరం చేయాలన్న ఆలోచనే రాకుండా చేసే పాలన మహిళలకు నిజమైన భద్రత ఇస్తుంది. చంద్రబాబు నాయుడు పాలనలో ఆ భద్రత ప్రజలకు కనిపిస్తోంది. ఎవరి పాలనలో మహిళలు ధైర్యంగా ఉన్నారో.. ఎవరి పాలనలో నేరస్థులు భయ పడుతున్నారో.. ఆ నిజం ఈ రోజు ఆంధ్రప్రదేశ్ ప్రజలకు స్పష్టంగా తెలుసు.

**- శాంతి జలసూత్రం, అనలిస్ట్**

# స్త్రీ శక్తి పథకానికి విశేష ఆదరణ

**- పూర్తి బాధ్యతతో పారదర్శకంగా అమలు చేస్తున్నాం**
**- ఆర్టీసీ సమస్యలను కూటమి ప్రభుత్వం పరిష్కరిస్తోంది**
**- రవాణా మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి**



విజయవాడ (చైతన్యరథం): ఆర్టీసీ రాష్ట్ర వ్యాప్త డీపీటీవోలతో రవాణా మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి సమీక్ష నిర్వహించారు. ఎండీ ద్వారక తిరుమల రావు, ఈడీలు, డీపీటీవోలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు గత ఏడాది ఆగస్టు 15న ప్రారంభించిన స్త్రీ శక్తి పథకం రాష్ట్ర మహిళల జీవితాల్లో చారిత్రాత్మక మార్పుకు నాంది పలికిందని తెలిపారు. రాష్ట్రంలో స్త్రీ శక్తి పథకాన్ని విశేషంగా ఆదరణ లభిస్తుందని, 18 నెలలుగా ప్రజలకు ఎన్నో సంక్షేమ పథకాలు అందిస్తు.. స్త్రీ శక్తి పథకం మహిళలకు సంపూర్ణ సంతృప్తిని ఇస్తోందని, పూర్తి బాధ్యతతో పారదర్శకంగా అమలు చేస్తున్నామని వివరించారు. గత ఐదేళ్లుగా పరిష్కారం కాని ఆర్టీసీ సమస్యలను కూటమి ప్రభుత్వం ఒక్కొక్కటిగా పరిష్కరిస్తోందని పేర్కొన్నారు. ఈ పథకం ద్వారా మహిళలకు, ట్రాన్స్‌జెండర్లకు పల్లెవెలుగు, అల్ట్రా పల్లెవెలుగు, సిటీ ఆర్డినరీ, మెట్రో ఎక్స్‌ప్రెస్, ఎక్స్‌ప్రెస్ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించబడిందని తెలిపారు. ఇప్పటి వరకు 40 కోట్ల మంది మహిళలు ఈ సదుపాయాన్ని వినియో గించుకున్నారని తెలిపారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ప్రభు త్వం ఆర్టీసీకి రూ.1,388 కోట్ల సబ్సిడీ అందించిందన్నారు. పథకం అమలుతో బస్సుల్లో మహిళా ప్రయాణికుల శాతం 40 శాతం నుంచి 63.4 శాతానికి, రోజువారీ మహిళా ప్రయాణికుల సంఖ్య 16.11 లక్షల నుంచి 24.14 లక్షలకు పెరిగిందని తెలిపారు. పెరిగిన డిమాండ్‌కు అనుగుణంగా 1,413 అదనపు ట్రిప్పులు, 64,647 అదనపు కిలోమీటర్లు ఆపరేట్ చేస్తున్నామని చెప్పారు. ప్రయాణికుల సౌకర్యార్థం 63 బస్ స్టేషన్లలో ఆర్వో వాటర్ ప్లాంట్లు, మరుగుదొడ్ల పునరుద్ధరణకు 152 బస్ స్టేషన్లకు రూ.24 కోట్లు వెచ్చిస్తున్నట్లు వెల్లడించారు. సమావేశం అనంతరం ఉత్తమ సేవలు అందించిన అధికారులకు మంత్రి ప్రశంస పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా విజయవాడలో ఆర్టీసీ నూతన కార్గో కౌంటర్‌ను మంత్రి ప్రారంభించారు. స్త్రీ శక్తి పథకం ద్వారా మహిళల ఆర్థిక భారం తగ్గడంతో పాటు వారి స్వావలంబన, భద్ర తకు ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని స్పష్టం చేశారు.

## తల్లి పాలూ కల్తీ చేయగల ఘనులు వైసీపీ నేతలు

**- పాలు లేకుండా కల్తీ నెయ్యి సృష్టించి కుంభకోణం**
**- తప్పులు చేసి ఎదుటి వారి మీదికి రుద్దటం వారి నైజం**
**- డిక్లరేషన్ ఇవ్వాలనే.. జగన్ తిరుపతికి రావడం లేదు**
**- భక్తుల విశ్వాసాన్ని వారు అపహాస్యం చేస్తున్నారు**
**- మంత్రి డోలా బాలవీరాంజనేయస్వామి ధ్వజం**



అమరావతి (చైతన్యరథం): వైసీపీ నేతలకు అవకాశం దొరికితే తల్లిపాలు కూడా కల్తీ చేయగలరని సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా బాల వీరాంజనేయస్వామి అన్నారు. బుధవారం వెలగపూడి సచివాలయంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ తప్పులు చేసి ఎదుటి వారిమీదికి రుద్దటం వైసీపీ సహజ నైజం. తిరుమల శ్రీవారి లడ్డు ప్రసాదంలో పాలు లేకుండా కల్తీ నెయ్యి సృష్టించి భారీ కుంభకోణానికి పాల్పడ్డారు. జంతు కొవ్వు అవశే షాలు కూడా రసాయనాలతో తయారు చేసిన కల్తీ నెయ్యిలో ఉన్నాయని తెలుస్తోంది. ఈ కుంభకోణానికి సంబంధించి నాటి టీటీడీ చైర్మన్, జగన్ సొంత బాబాయి వైవి సుబ్బారెడ్డి పీఏకు రూ.4 కోట్లు అందినట్టు సిట్ విచారణలో తేలింది. కమిషన్ కోసం కక్కుర్తి పడి శ్రీవారి ప్రసాదాన్ని సైతం వైసీపీ నేతలు కల్తీ చేశారు. జగన్ ప్రభుత్వం చేసిన కల్తీ నెయ్యి వాస్తవాలు అన్నీ త్వరలోనే బయటకు వస్తాయి. తిరుమల స్వామివారిపై భక్తులకు ఉన్న విశ్వా సాన్ని వైసీపీ నేతలు అపహాస్యం చేస్తున్నారు. డిక్లరేషన్ పై సంతకం పెట్టాల్సి వస్తుందనే ఇగోతోనే జగన్ తిరుపతికే వెళ్లటం మానేశారని పేర్కొన్నారు.

# మైనార్టీల సంక్షేమానికి కట్టుబడి ఉన్నాం

- **కూటమి పాలనలో ఉద్యోగులకు సకాలంలో జీతాలు**
- **డైరీ ఆవిష్కరణలో మంత్రి గొట్టిపాటి రవికుమార్**



అమరావతి (చైతన్యరథం): ముస్లిం, మైనారిటీల సంక్షేమానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలోని రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ స్పష్టం చేశారు. ఎలక్ట్రిసిటీ ముస్లిం అండ్ మైనారిటీస్ వెల్ఫేర్ అసోసియేషన్ డైరీ, క్యాలెండర్ 2026ను అమరావతిలోని సచివాలయంలో సహచర మంత్రి ఎన్ఎండీ ఫరూక్‌తో కలిసి బుధవారం ఆవిష్కరించారు. అనంతరం మాట్లాడుతూ ఉద్యోగ సంఘం నేతలు తమ దృష్టికి తీసుకు వచ్చిన సమస్యలన్నింటినీ సీఎం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం దిశగా కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఉద్యోగులకు సకాలంలో జీతాలు ఇచ్చేది కూటమి ప్రభుత్వమేనని గుర్తు చేశారు. ముస్లిం, ఇతర మైనారిటీ వర్గాల అభివృద్ధి, అభ్యున్నతే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఫరూక్ మాట్లాడుతూ మైనార్టీ సంక్షేమ బోర్డును మొదటిసారి ఏర్పాటు చేసింది తెలుగు దేశం ప్రభుత్వమేనన్నారు. అదే విధంగా ముస్లింలకు, ఇతర మైనారిటీలకు కూటమి ప్రభుత్వం లోనే రక్షణ ఉంటుందని పేర్కొన్నారు. గత వైసీపీ ప్రభుత్వం హయాంలో విద్యుత్ ఎప్పుడు వస్తుందో, ఎప్పుడో పోతుందో తెలియని పరిస్థితి ఉండేదన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్ర బాబు నాయుడు తీసుకున్న సంస్కరణలతో రాష్ట్ర వ్యాప్తంగా విద్యుత్ వెలుగులు విరజిమ్ముతున్నాయని హర్షం వ్యక్తం చేశారు. కడపలో జరిగిన ఇస్తేమా వంటి కార్యక్రమాలకు ప్రభుత్వం రూ.1.25 కోట్లు విడుదల చేసిందని, గత వైసీపీ ప్రభుత్వ హయాంలో ఇలాంటి సంఘటన ఒక్కటి కూడా లేదని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఉద్యోగ సంఘాల నేతలతో పాటు అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

# వైసీపీ నేతల అక్రమాలపై గ్రీవెన్స్‌లో ఫిర్యాదు

**- సీసీ రోడ్డు నిర్మాణానికి ఆటంకాలు..రాడ్లతో దాడి**
**- అధికారి అండతో వైసీపీ మహిళా సెక్రటరీ వేధింపులు**
**- వైఎస్ రవీంద్రారెడ్డి అనుచరుల భూ ఆక్రమణ**



మంగళగిరి (చైతన్యరథం): టీడీపీ కేంద్ర కార్యాలయంలో బుధవారం ఎమ్మెల్సీ బీటీ నాయుడు, మాజీ ఎమ్మెల్సీ, సెంట్రల్ ఆఫీస్ సెక్రటరీ పర్చూరి అశోక్‌బాబు ప్రజావినతుల స్వీకరణ కార్యక్రమంలో అర్జీలు స్వీకరించారు. పల్నాడు జిల్లా బొల్లాపల్లి మండలం చక్రాయపాలెం తండా గ్రామానికి చెందిన జయరాం నాయక్ తన సమస్యను వివరిస్తూ గరికపాడు గ్రామ డి.నెం. 748-1లో య.0-05 సెంట్ల ఖాళీ స్థలాన్ని ప్రభుత్వం వారు డి.కె.నెం.137/హెచ్.బి/1996 ప్రకారం బాణావతు చిన్నబాలు నాయక్‌కు మంజూరు చేయగా ఆయన వద్ద నుంచి తాను 01-06-2010 తేదీన స్థిరాస్థి విక్రయ స్వాధీన అగ్రిమెంట్ ద్వారా చట్టబద్ధంగా పొందాను. అయితే 2021 నుంచి వైసీపీ నాయకులు మూడావతు హనుమానాయక్, ఆయన కుటుంబసభ్యులు అధికా ర బలాన్ని దుర్వినియోగం చేస్తూ వారి స్థలం పక్కన పెట్టి తమ స్థలంలో అక్రమంగా రేకుల షెడ్ నిర్మించి, తమపై పలుమార్లు తప్పుడు కేసులు పెట్టిస్తున్నారు. వారిపై చర్యలు తీసుకుని తమ భూమి సమస్యను పరిష్కరించాలని కోరారు.

### వైసీపీ నాయకుల దౌర్జన్యం

ప్రకాశం జిల్లా లింగసముద్రం మండలం నరసింహాపురం గ్రామానికి చెందిన సురేష్ గ్రీవెన్స్‌లో అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేస్తూ.. తమ గ్రామంలో సీసీ రోడ్డును వేయడానికి ప్రయత్నించగా గ్రామా నికి చెందిన వైసీపీ పార్టీ నాయకులు, కార్యకర్తలు అక్రమంగా అడ్డుకుంటున్నారు. గ్రామానికి చెందిన మలిరెడ్డి నరసింహా రెడ్డి, మలిరెడ్డి నరసింహం, మలిరెడ్డి వెంకటరెడ్డి, మలిరెడ్డి వీరరాఘ వులు, మలిరెడ్డి పెదరాగయ్య తదితరులు కలిసి 17-01-2026 శనివారం రాత్రి సుమారు 11 గంటల సమయంలో మారణా యుధాలతో వచ్చి ఈ రోడ్డు వేయొద్దు, ఈ స్థలం మాదే అంటూ తమపై ఇనుప రాడ్లతో దాడి చేశారు. దాడిని అడ్డుకు నేందుకు వచ్చిన తమ బంధువులపై కూడా దాడి చేశారు. వీరిపై గతంలో హత్యాయత్నం కేసులు ఉన్నప్పటికీ, పోలీసు శాఖ నుంచి ఎలాంటి చర్యలు తీసుకోలేదు. స్థానిక పోలీస్ స్టేషన్‌కు సమా చారం ఇవ్వగా వారు నిర్లక్ష్యంగా సమాధానం చెబుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వారిపై చర్యలు తీసుకుని తమ సమస్యను పరిష్కరించాలని కోరాడు.

### వైసీపీ మహిళా నాయకురాలి వేధింపులు

పోలవరం జిల్లా వై.రామవరం గ్రామానికి చెందిన గణేష్ గ్రీవెన్స్‌లో అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేస్తూ.. తమ గ్రామంలో తాము గిరిజనులు, గిరిజనేతరులు కలిసి ఎటువంటి విభేదాలు లేకుండా గత 70 సంవత్సరాలుగా ఐక్యంగా జీవిస్తున్నాం. తమ జీవనోపాధి కోసం తమ నివాస గృహాల ముందు చిరువ్యాపారాలు చేస్తూ కొందరు వ్యవసాయ కూలీలుగా పనిచేస్తూ జీవనం కొనసా గిస్తున్నాం. అయితే తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావడాన్ని ఓర్వలేక స్థానికంగా వైసీపీ మహిళా సెక్రటరీ లండా శారదా దేవి తమ మీద కక్ష సాధింపుగా టీడీపీ కార్యకర్తలపై తప్పుడు కేసులు బనాయిస్తున్నారు. ఆమెకు డిప్యూటీ ఎంపీడీవో ఆర్.ఎస్. ఎస్.రాజు మద్దతుగా ఉండి వైసీపీకి అనుకూలంగా వ్యవహ రిస్తూ టీడీపీకి చెందిన తమని తీవ్రంగా ఇబ్బందులకు గురిచేస్తున్నారు. వారిపై చర్యలు తీసుకోవాలని కోరారు.

### భూమికి తప్పుడు రికార్డులతో ఆక్రమణ

కడపకు చెందిన పి.షావలిఖాన్, పి.మస్తాన్ ఖాన్ గ్రీవెన్స్ లో అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేస్తూ.. పొలంపల్లి గ్రామంలో ఉన్న సర్వే నెం. 706, 779లలో మొత్తం విస్తీర్ణం 4.70 సెంట్లు భూమి తమ పూర్వదాయాదుల ఆస్తి. ఈ భూమి తమ తాతగారి నుండి వారసత్వంగా తమకు సంక్రమించిన చట్టబద్ధమైన ఆస్తి. అయితే గత ప్రభుత్వ హయాంలో వై.యస్. రవీంద్రారెడ్డి అనుచరులైన వెంకటప్ప, వెంకటకృష్ణలతో కలిసి ఈ భూమిని తమదని చెబు తూ తప్పుడు రికార్డులు సృష్టించి, తమని తీవ్రంగా భయభ్రాం తులకు గురి చేశారు. ఈ స్థలానికి సంబంధించిన ఒక్క అసలైన రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్, పూర్వీకుల ఆర్.హెచ్., డైక్లాట్ వంటి చట్టబద్ధ పత్రాలు వారికి లేనప్పటికీ తమ స్థలాన్ని తమ ఆధీనం లో ఉంచుకున్నారు. స్థలం వద్దకు వస్తే "చంపేస్తాం" అంటూ బెదిరిస్తున్నారు. గత ప్రభుత్వ కాలంలో 4-5 సంవత్సరాల పాటు మమ్మల్ని నరకయాతనకు గురి చేసి

చైతన్యరథం

# సర్వే రాళ్ల పేరుతో రూ.700 కోట్ల లూటీ

- జగన్ బొమ్మ కోసం ప్రజాధనం దుర్వినియోగం
- ప్రజల ఆస్తులను లాక్కోవాలన్నదే వారి దురుద్దేశం
- భూ రీసర్వేను 2018లోనే టీడీపీ ప్రారంభించింది
- గత పాలనలో గందరగోళంతో 7.80 లక్షల ఫిర్యాదులు
- కూటమి ప్రభుత్వం వాటిని పరిష్కరిస్తూ పట్టాలు ఇస్తోంది
- కడప ఎమ్మెల్యే రెడ్డప్పగారి మాధవిరెడ్డి



మంగళగిరి (చైతన్యరథం): సర్వే రాళ్లపై జగన్ బొమ్మ వేయిం చేందుకు ప్రజాధనాన్ని దుర్వినియోగం చేసి సుమారు రూ.700 కోట్లను వైకాపా ప్రభుత్వం దోచుకుందని కడప ఎమ్మెల్యే రెడ్డప్ప గారి మాధవిరెడ్డి ధ్వజమెత్తారు. బుధవారం మంగళగిరి పార్టీ కేంద్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆమె ఘాటుగా స్పందించారు. వైసీపీ పార్టీ నాయకులు 'క్రెడిట్ చోరీ' అంటూ పెద్దఎత్తున గగ్గోలు పెడుతున్నారు. డబ్బులు పెట్టి కుని మాట్లాడించే పేటీఎం బ్యాచ్‌ను ముందు పెట్టుకుని ప్రజలను తప్పుదారి పట్టించాలనే ప్రయత్నం చేస్తున్నారు. కానీ అసలు నిజం ఏంటంటే ముఖ్యమంత్రి చంద్రబాబు రాజమండ్రితో కూడిన పట్టా దారు పాస్ పుస్తకాలను రైతులకు అందజేస్తుండటమే వీళ్ల భయా నికి కారణం. ఒక ఆయుధం పిచ్చోడు చేతిలో ఉంటే ఎలా నాశనం చేస్తుందో, అదే ఆయుధం మంచి వ్యక్తి చేతిలో ఉంటే ఎలా ప్రజలకు ఉపయోగపడుతుందో.. ఈరోజు పట్టాదారు పాస్ పుస్తకాలు దానికి నిదర్శనంగా నిలుస్తున్నాయి. జగన్మోహన్ రెడ్డి భూ రీసర్వే పేరుతో గత ఐదేళ్లలో చేసిన దోపిడీలు, ఆక్రమణలు ప్రజలు ఇంకా మర్చిపోలేదు. అందుకే పట్టాదారు పాస్ పుస్తకాలు చేతికి వస్తే తమ దుర్మార్గాలు మళ్లీ గుర్తొస్తాయేమో అన్న భయం తో వీళ్లంతా బయటకు వచ్చి 'క్రెడిట్ చోరీ' అంటూ మాట్లాడు తున్నారని మండిపడ్డారు.

### 2018లోనే భూముల రీసర్వే

వాస్తవం ఏమిటంటే 2018లోనే తెలుగుదేశం ప్రభుత్వం మంచి ఉద్దేశంతో రైతుల భూములకు భద్రత కల్పించాలనే లక్ష్యంతో భూ రీసర్వే ప్రక్రియను ప్రారంభించిందని వివరించారు. టీడీపీ అధికారంలో ఉన్నప్పుడే జగ్గయ్యపేట నియోజకవర్గంలోని తక్కెళ్లపాడులో పైలెట్ ప్రోగ్రామ్‌గా భూ రీసర్వే మొదలుపెట్టింది. కంటిన్యూస్ ఆపరేటింగ్ రిఫరెన్స్ స్టేషన్స్ ద్వారా సాంకేతికంగా రీసర్వే చేయాలనే ఉద్దేశంతో 2018 సెప్టెంబర్ 25న జీఓ నెంబర్ 1348ను కూడా జారీ చేసింది. అయితే 2019లో దురదృష్టవ శాత్తు టీడీపీ ఓడిపోవడం..వైసీపీ అధికారంలోకి వచ్చి ఈ భూ రీ సర్వేను ప్రజల భూములు దోచుకునే ఆయుధంగా మార్చింది. వైసీపీ ప్రభుత్వం రీసర్వే పేరుతో భూవివాదాలు సృష్టించి ప్రజల ను కోర్టుల చుట్టూ తిరగలేని పరిస్థితి తీసుకొచ్చింది. వేలాది భూములను 22ఏ జాబితాలో చేర్చి సమస్యలు పరిష్కరించకుండా ప్రజలను అల్లకల్లోలం చేసింది. ఆ తర్వాత 'క్లియర్ టైటిల్స్ ఇస్తాం' అని మోసం చేస్తూ 2023 అక్టోబర్ 31న ల్యాండ్ టైటిల్ యాక్ట్‌ను తీసుకొచ్చిందని మండిపడ్డారు.

### ప్రజల ఆస్తులు లాక్కొనేందుకు కుట్ర

ఈ చట్టం ద్వారా ప్రజల స్వేచ్ఛను హరించి ఆస్తులను లాక్కోవాలనే దురుద్దేశమే స్పష్టంగా కనిపించింది. నీతి ఆయోగ్ సూచనల ప్రకారం నిపుణులు, న్యాయ అధికారులు ఉండాల్సిన అప్పిలేట్ ట్రిబ్యునల్‌లో 'ఏనీ పర్సన్' అనే పదాన్ని చేర్చి వైసీపీ తన కార్యకర్తలనే నియమించుకునేలా వ్యవస్థను వక్రీకరిం చింది. స్థానిక కోర్టులకు వెళ్లే అవకాశం లేకుండా చేసి నేరుగా హైకోర్టుకు వెళ్లాల్సిన పరిస్థితి తెచ్చింది. రెవెన్యూ వ్యవస్థ మొత్తాన్ని రిజిస్ట్రేషన్ అధికారుల చేతుల్లో పెట్టి, ప్రజల ఆస్తులను గుప్పెట్లో పెట్టుకో వాలనే పెద్ద కుట్ర ఇది. రిజిస్ట్రేషన్ చేసిన తర్వాత అసలు డాక్యు మెంట్లు ఇవ్వకుండా డూప్లికేట్ కాపీలు ఇస్తామని, అసలు పత్రాలు ప్రైవేట్ కంపెనీల వద్ద ఉంచుతామని చట్టంలో చేర్చడం అత్యంత ప్రమాదకరం. తరతరాలుగా ప్రజల దగ్గరే ఉన్న ఆస్తి పత్రాలను ప్రభుత్వమే స్వాధీనం చేసుకోవాలనుకోవడం వైసీపీ దురుద్దేశానికి నిదర్శనం. ఈ కుట్రను ప్రజలు గుర్తించారు కాబట్టే 2024 ఎన్నిక ల్లో కూటమి ప్రభుత్వానికి భారీ మెజారిటీ ఇచ్చారు.

### ప్రజాధనం దుర్వినియోగం

వైకాపా ప్రభుత్వం సర్వే రాళ్ల పేరుతో ఒక నాయకుడి బొమ్మను పాతి దానికి 700 కోట్ల ప్రజాధనాన్ని దుర్వినియోగం చేసింది. మా భూముల్లో దిష్టి బొమ్మలు పెట్టుకోవాలంటే మేమే పెట్టుకుం టాం.. ప్రభుత్వ ఖర్చుతో నాయకుల బొమ్మలు ఎందుకు అన్న ప్రశ్నకు వైకాపా వద్ద సమాధానం లేదు. అలాగే పట్టాదారు పాస్ పుస్తకాలపై బొమ్మల కోసం మరో 20 కోట్లు వృథా చేశారు. కానీ రాజముద్రతో వచ్చిన కొత్త పాస్ పుస్తకాలు చూసి ప్రజలు నిజమైన మార్పు ఏంటో గుర్తించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే ల్యాండ్ టైటిల్ యాక్ట్‌ను రద్దు చేసింది. ఆ నిర్ణయంతో ప్రజలు హర్షాతిరేకాలు వ్యక్తం చేశారు. తర్వాత పూర్తిగా పారదర్శ కంగా, సాంకేతికత ఆధారంగా భూ రీసర్వేను మళ్లీ ప్రారంభిం చింది. ప్రతి నియోజకవర్గం, మండలం, పంచాయతీలో రెవెన్యూ సదస్సులు నిర్వహించి, రైతుల సమక్షంలోనే రీసర్వే చేపట్టింది. దాదాపు 7 లక్షల 78 వేల ఫిర్యాదులను స్వీకరించి, ఒక సంవ త్సరం లోపే పరిష్కరించడం గత పాలనలో జరిగిన భయాం దోళనలకు ప్రత్యక్ష సాక్ష్యమని వివరించారు.

### రాజముద్రతో పాసుపుస్తకాలు..ప్రజలు హర్షం

గ్రామ సభల్లో ఆస్తి వివరాలు నిర్ధారించిన తర్వాతే కేవైసీ పూర్తి చేసి, భారతదేశ రాజముద్రతో కూడిన పట్టాదారు పాస్ పుస్తకా లను రైతులకు అందజేశారు. ప్రజలు గర్వంగా తమ పాస్ పుస్తకాలు చేతబట్టి, "మా ఇంట్లోని దరిద్రమైన ఫొటో పోయింది" అని ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఇదే నిజమైన ప్రజాపాలనకు గుర్తు. వైసీపీ క్రెడిట్ చోరీ అంటోంది. కానీ 2018లో జారీ చేసిన జీఓలు, పైలట్ ప్రాజెక్టులు అన్నీ భూ రీసర్వే క్రెడిట్ పూర్తిగా తెలుగుదేశం పార్టీకేనని స్పష్టం చేస్తున్నాయి. మీరు కొంసా గించింది కేవలం టీడీపీ మొదలుపెట్టిన ప్రక్రియనే. పేటీఎం బ్యాచ్?తో ఎంత డ్రామా చేసినా, ప్రజలు నిజాన్ని గుర్తించారు కాబట్టే 2024లో 164 సీట్లతో కూటమి ప్రభుత్వాన్ని గెలిపించా రు. భూవివాదాలు సృష్టించిన క్రెడిట్, రెవెన్యూ వ్యవస్థను నాశనం చేసిన క్రెడిట్, ప్రజలను భయాందోళనకు గురి చేసిన క్రెడిట్ అంతా వైసీపీకే. ఆ క్రెడిట్‌ను మేము దోచుకోవాల్సిన అవసరం లేదు. తెలుగుదేశం పార్టీ, కూటమి ప్రభుత్వం ప్రజల ఆస్తుల రక్షణ, యువత భవిష్యత్, అభివృద్ధి కోసం నిరంతరం పని చేస్తుందని స్పష్టం చేశారు.

# వసతిగృహాల తనిఖీకి ప్రత్యేక అధికారులు

- మంత్రులు సవిత, డోలా, ఫరూక్ భేటీ
- హాస్టళ్లు, గురుకులాల నిర్వహణపై చర్చ
- నాణ్యమైన భోజనం, ఆరోగ్య భద్రతే లక్ష్యం
- నిరంతర పర్యవేక్షణతో పనితీరు మెరుగుకు చర్యలు



అమరావతి(చైతన్యరథం): రాష్ట్రంలో సంక్షేమ హాస్టళ్లు, గురు కులాల అభివృద్ధిపై కూటమి ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించింది. మెనూ అమలు, హాస్టళ్లలో పరిశుభ్రత, విద్యార్థుల ఆరోగ్య భద్రతతో పాటు సాంకేతిక విద్య పకడ్బందీగా అందించే లా చర్యలు చేపట్టింది. దీనిలో భాగంగా మంత్రులు సవిత, డోలా బాలవీరాంజనేయుల స్వామి, ఎన్ఎండీ ఫరూక్ అమరావతి లోని రాష్ట్ర సచివాలయంలో బుధవారం భేటీ అయ్యారు. రాష్ట్ర వ్యాప్తంగా అన్ని సంక్షేమ హాస్టళ్లు, గురుకులాల నిర్వహణపై చర్చించారు. విద్యార్థు లకు నాణ్యమైన విద్య, ఆహారంతో పాటు ఆరోగ్య భద్రతతో కూడిన విద్య అందించా లన్నదే కూటమి ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. ఈ సంద ర్భంగా మంత్రి సవిత మాట్లాడుతూ కార్పొరేట్ విద్యా సంస్థలకు ధీటుగా రాష్ట్ర వ్యాప్తంగా అన్ని సంక్షేమ హాస్టళ్లు, గురుకులాల్లో సౌకర్యాలు కల్పిస్తు న్నామన్నారు. విద్యార్థులకు గత ప్రభుత్వం పెట్టిన డైట్ బకాయిలు, కాస్మో టిక్ ఛార్జీలను కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే చెల్లించింద న్నారు. ముఖ్యంగా విద్యార్థుల కడుపు నింపేలా సన్నబియ్యంతో భోజనం అందిస్తున్నామన్నారు. హాస్టళ్లలో పారదర్శకతకు పెద్దపీట వేస్తూ విద్యా ర్థులకు, వార్డెన్ల కు, ఇతర సిబ్బందికి ఎఫ్ఆర్ఎస్ పెట్టామన్నారు. హాస్టళ్లలో రుచికరమై భోజనం తయారీకి కుక్, కమాటీ పోస్టులు భర్తీ చేశామన్నారు. త్వరలో బీసీ హాస్టళ్లలో పారిశుద్ధ్యం అమలు కోసం సిబ్బందిని నియమించ నున్నామని తెలిపారు. సాంకేతి విద్య కోసం గురుకులాల్లో కంప్యూటర్ ల్యాబ్‌లు, సీసీ కెమెరాలు, ఆర్వో ప్లాంట్లు, ఇన్వర్టర్లు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. హాస్టళ్ల నిర్మాణాలకు పెద్దఎత్తున నిధులు మంజూరు చేస్తున్నట్లు చెప్పారు. సీఎస్ఆర్, డీఎంఎఫ్ నిధులు కూడా అందజేస్తున్నా మని వివరించారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న సంక్షేమ వసతిగృహాల తనిఖీకి ప్రత్యేక అధికారుల బృందాలను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఈ బృందాలు తరచూ హాస్టళ్లను సందర్శించి పని తీరు మెరుగుకు కృషి చేస్తాయని వెల్ల డించారు. ఈ సమావేశంలో ఆయా సంక్షేమ శాఖాధికారులు పాల్గొన్నారు.

## అనగానిని కలిసిన మంత్రి మండిపల్లి

**రాయచోటి సమస్యలపై వినతి**

**రిజిస్ట్రేషన్ ఛార్జీలు పెంచబోమని హామీ**



రాయచోటి (చైతన్యరథం): అన్నమయ్య జిల్లా రాయచోటి ప్రాంత ప్రజలు, రియల్ ఎస్టేట్ వ్యాపారులు ఎదుర్కొంటున్న సమ స్యలపై రెవెన్యూ మంత్రి అనగాని సత్యప్రసాద్‌ను బుధవారం మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి కలిశారు. గత పాలనలో అన్న మయ్య జిల్లా కేంద్రంగా రాయచోటి ఉన్న సమయంలో రిజిస్ట్రేషన్ విలువలను 200 నుంచి 300 శాతం వరకు పెంచడం జరిగిం దని, జిల్లా కేంద్రం మారినప్పటికీ అదే విలువలు కొనసాగడం వల్ల రియల్ ఎస్టేట్ రంగం తీవ్రంగా నష్టపోతున్నట్లు తెలిపారు. వాస్తవ భూమి విలువలకు మించి మార్కెట్ విలువలు నిర్ణయించడంతో రిజిస్ట్రేషన్ల సంఖ్య గణనీయంగా తగ్గిందని పేర్కొన్నారు. అలాగే 01-02-2026 నుంచి భూముల మార్కెట్ విలువను మరింత పెంచే ప్రతిపాదన నేపథ్యంలో, రాయచోటి ఎస్ఆర్వో పరిధిలో రిజిస్ట్రేషన్ ఛార్జీలను తగ్గించడంతో పాటు, 01-02-2026 నుంచి ప్రతిపాదిత మార్కెట్ విలువ పెంపును నిలిపివేయాలని ప్రజలు, రియల్ ఎస్టేట్ రంగ ప్రయోజనాల దృష్ట్యా పరిశీలించా లని కోరారు. రెవెన్యూ మంత్రి అనగాని సత్యప్రసాద్ సానుకూ లంగా స్పందించి ఈ అంశాన్ని పరిశీలించి తగిన చర్యలు తీసు కుంటామని హామీ ఇచ్చారు.

# వెలిగొండ పూర్తి కాకుండానే జాతికి అంకితం



- క్రెడిబిలిటీ కోల్పోయి క్రెడిట్ చోరీ గురించి మాటలా
- దమ్ముంటే ప్రాజెక్టులపై అసెంబ్లీకి వచ్చి చర్చించాలి
- సాక్ష్యాలతో సహా వైసీపీకి మంత్రి నిమ్మల కౌంటర్

అమరావతి(చైతన్యరథం): వెలిగొండ ప్రాజెక్టుపై వైసీపీ చేస్తున్న దుష్ప్రచారానికి జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు సాక్ష్యాలతో సహా కౌంటర్ ఇచ్చారు. బుధవారం మీడియాతో మాట్లాడిన ఆయన వెలిగొండ ప్రాజెక్టులో ఇప్పటికీ జరుగుతున్న పనులపై పవర్ పాయింట్ ప్రజంటేషన్ ఇచ్చారు. వెలిగొండ నిర్మాణం పూర్తి అయిపోయిందని.. జగన్‌రెడ్డి ఆ ప్రాజెక్టును ఎప్పుడో జాతికి అంకితం చేశారంటూ వైసీపీ చేస్తున్న విమర్శలపై స్పందించారు. ఇంకా వేల కోట్ల రూపాయల పనులు పెండింగ్‌లో ఉన్నాయని.. వాటిని కూటమి ప్రభుత్వం పూర్తి చేస్తోందని ఫొటోలు, వీడియోలతో వెల్లడించారు. ప్రాజెక్టు పూర్తి కాకుండానే పరదాల మాటున జగన్ ఎన్నికలకు ముందు వెలిగొండను జాతికి అంకితం చేసినట్టు డ్రామాలాడారని విమర్శలు గుప్పించారు. జాతికి అంకితం పేరుతో ప్రకాశం జిల్లా ప్రజలను మోసం చేశారని మండిపడ్డారు. క్రెడిబిలిటీ కోల్పోయిన ఆయన క్రెడిట్ చోరీ గురించి మాట్లాడుతున్నారంటూ విరుచుకు పడ్డారు. వెలిగొండతో పాటు ఇతర ఇరిగేషన్ ప్రాజెక్టులపై దమ్ముంటే అసెంబ్లీలో చర్చించాలని సవాల్ విసిరారు. టన్నెల్ ఏర్పాటు, హెడ్ రెగ్యులేటర్లు, ఫీడర్ కెనాల్ వంటి పనులు ఇంకా జరుగుతున్నాయని, ఇవన్నీ పూర్తి అయితేనే వెలిగొండ ప్రాజెక్టు పూర్తి అయినట్టు భావించాలని స్పష్టం చేశారు.

# యువ క్రీడాకారులకు ఎలైట్ క్రికెట్ వేదిక

- మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి
- ప్రారంభ వేడుకలో ముఖ్యఅతిథిగా హాజరు
- పాల్గొన్న మంత్రులు వాసంశెట్టి సుభాష్,
- కొండపల్లి శ్రీనివాస్, నటుడు ప్రభాకర్




విజయవాడ(చైతన్యరథం): చామల ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఎలైట్ క్రికెట్ లీగ్ ప్రారంభ వేడుక విజయవాడలోని హోటల్ వివంతలో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి పాల్గొన్నారు. విశా ఖపట్నంలోని ఏసీఏ-వీడీసీఏ క్రికెట్ స్టేడియంలో ఈ లీగ్ ఘనంగా జరగనుంది. ఈ సందర్భంగా మంత్రి మాట్లా డుతూ రాష్ట్ర ప్రభుత్వం క్రీడల అభివృద్ధికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని, యువతకు క్రికెట్‌తో పాటు అన్ని క్రీడారంగాల్లో మరిన్ని అవకాశాలు కల్పించేందుకు అనేక వినూత్న కార్యక్రమాలు అమలు చేస్తున్నట్లు తెలిపారు. ఎలైట్ క్రికెట్ లీగ్ రాష్ట్ర యువ క్రీడాకా రులకు తమ ప్రతిభను చాటుకునే మంచి వేదికగా నిలుస్తోందని మంత్రి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రులు వాసం శెట్టి సుభాష్, కొండపల్లి శ్రీనివాస, నటుడు ప్రభాకర్ ఈసీఎల్ చైర్మన్/ ఫౌండర్ చామల ఉదయ్‌చంద్రరెడ్డి, వైస్ చైర్మన్ చామల భాను చంద్రరెడ్డి, కో-ఫౌండర్, డైరెక్టర్ ఎం.రవీంద్రరెడ్డి, ఎం.సుధీర్, ఈ.విజయ్‌రెడ్డి, శివారెడ్డి, నరేష్‌రెడ్డి, సాయి పాల్గొన్నారు.



## థాయ్‌లాండ్ బీచ్ కుస్తీ పోటీలకు అంబేద్కర్ గురుకులం విద్యార్థి

**మంత్రి డోలా అభినందన**

*అమరావతి (చైతన్యరథం): థాయ్‌ల్యాండ్‌లో జరగనున్న బీచ్ కుస్తీ పోటీలకు దేశం తరపున ఎంపికైన అంబేద్కర్ గురుకులం విద్యార్థిని మంత్రి డోలా బాల వీరాంజనేయస్వామి అభినందిం చారు. పల్నాడు జిల్లా యడ్లపాడు అంబేద్కర్ గురుకులం 9 వ తరగతి విద్యార్థి ఆర్.శివ మల్లిఖార్జున 2026 జనవరి 23 నుంచి 26 వరకు విశాఖలో జరిగిన రాష్ట్ర స్థాయి బీచ్ కుస్తీ పోటీల్లో ప్రథమ స్థానంలో నిలిచి గోల్డ్ మెడల్, జాతీయ స్థాయిలో సిల్వర్ మెడల్ సాధించి ఈ ఏడాది మార్చిలో థాయ్‌లాండ్‌లో జరగనున్న కుస్తీ పోటీలకు దేశం తరపున ఆంధ్రప్రదేశ్ నుంచి శివ మల్లికా ర్జున ఎంపికయ్యాడు. ఈ సందర్భంగా బుధవారం వెలగపూడి సచివాలయంలో విద్యార్థిని మంత్రి స్వామి అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం పేద విద్యార్థులకు నాణ్యమైన విద్య, మెరుగైన సంక్షేమం అందించటం తో పాటు క్రీడలను ప్రోత్సహిస్తుందని తెలిపారు. పేద విద్యార్థులు మట్టిలో మాణిక్యాలని వారి ప్రతిభను గుర్తించి ప్రోత్సహిస్తే అద్భు తాలు సృష్టిస్తారని పేర్కొన్నారు.*

# 94,689 మంది విద్యార్థులకు కళ్లద్దాలు



**- ఫిబ్రవరి 3న తెనాలిలో కార్యక్రమం**
**- పాల్గొననున్న మంత్రులు సత్యకుమార్, నాదెండ్ల**

అమరావతి(చైతన్యరథం): జాతీయ అంధత్వ నివారణ కార్యక్ర మంలో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా 94,689 మంది విద్యార్థులకు ఉచిత కంటి అద్దాల పంపిణీ ఫిబ్రవరి 3 నుంచి ప్రారంభం కానుంది. గుంటూరు జిల్లా తెనాలిలో రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్, పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ చేతులమీదగా రాష్ట్ర వ్యాప్త ప్రారంభ కార్యక్ర మం లాంఛనంగా జరగబోతుంది. దీనికి అనుగుణంగా నియోజ కవర్గాల్లో ఎమ్మెల్యేలు, ఇతర ప్రజాప్రతినిధుల ఆధ్వర్యంలో సదరు ప్రాంతాల విద్యార్థులకు కంటి అద్దాల పంపిణీ జరగనుంది. ఎంపిక చేసిన ప్రభుత్వ పాఠశాలల్లో ఆరేళ్ల నుంచి 18 ఏళ్లలోపు చదివే విద్యార్థులకు గత ఏడాది జూలై నుంచి నవంబరు వరకు కంటి పరీక్షలు నిర్వ హించారు. పరీక్షలు చేయించుకున్న వారిలో 94,689 మందికి కంటి అద్దాలు అవసరమని గుర్తించారు. ఇందుకు అనుగుణంగా కంటి అద్దాలు సిద్ధమయ్యాయి. ఇందుకు సుమారు రూ.2.52 కోట్ల వరకు రాష్ట్ర ప్రభుత్వం వ్యయం చేస్తోంది.

# మహిళా లోకానికి జగన్‌రెడ్డి అన్యాయం

- తల్లి, చెల్లిని గెంటేసిన వారూ మాట్లాడుతున్నారు
- గోరంట్ల మాధవ్‌పై ఎందుకు నోరు మెదపలేదు
- తప్పు చేసిన వారిపై ఎందుకు చర్యలు తీసుకోలేదు
- కూటమి పాలనలో తప్పు ఎవరు చేసినా ఉపేక్షించం
- బాధ్యతాయుతంగా చర్యలు తీసుకుంటున్నాం
- కూటమి పాలనలో మహిళల ఆర్థిక స్వావలంబన
- వైసీపీ పాలనలో వారికి రక్షణ కూడా లేదు
- తనను, తన కుమార్తెలను కూడా నాడు వేధించారు
- ఆ పాపమే మీకు 11 సీట్లకు పరిమితం చేసింది
- మాదిగ కార్పొరేషన్ చైర్మన్ ఉండవల్లి శ్రీదేవి ధ్వజం

మంగళగిరి(చైతన్యరథం): రాష్ట్రంలో శాంతిభద్రతలు క్షీణించా యని, జంగిల్ రాజ్యం నడుస్తోందని జగన్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలపై మాజీ ఎమ్మెల్యే, ఏపీ మాదిగ కార్పొరేషన్ చైర్మన్ ఉండవల్లి శ్రీదేవి తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. టీడీపీ కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ మహిళల రక్షణ గురించి జగన్ మాట్లాడటం "దుర్యోధన, దుశ్శాసనులు ధర్మం గురించి మాట్లాడినట్లు" హాస్యాస్పదంగా ఉందని ఎద్దేవా చేశారు. గత ప్రభుత్వంలో గోరంట్ల మాధవ్ అశ్లీల వీడియో వ్యవహారం రాష్ట్రవ్యాప్తంగా సంచలనం సృష్టించినా.. జగన్‌రెడ్డి, అప్పటి మహిళా నేతలు రోజా, వరుదు కళ్యాణి ఎందుకు నోరు మెదపలేదని ప్రశ్నించారు. తప్పు చేసిన వారిని సస్పెండ్ చేయాల్సింది పోయి వారిని వెనకేసుకొచ్చిన సంస్కృతి వైసీపీదని మండిపడ్డారు. నిండు అసెంబ్లీలో నారా భువనేశ్వరి, లోకేష్‌ను అవమానిస్తుంటే జగన్ రాక్షసానందం పొందారని గుర్తు చేశారు. రాజకీయ ప్రయోజనాల కోసం సొంత తల్లిని, చెల్లిని రోడ్డు మీదకు తెచ్చి, ఆ తర్వాత వారిని ఏ విధంగా విస్మరించారో అందరికీ తెలుసని విమర్శించారు. న్యాయం కోసం పోరాడుతున్న తన సొంత చెల్లిపై వైసీపీ సోషల్ మీడియా ముఠాతో అసభ్యకరమైన పోస్టింగ్‌లు పెట్టించారని, ఆమె కట్టుకున్న చీర గురించి కూడా హీనంగా మాట్లాడించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. సత్యవేడు ఎమ్మెల్యే, కోడుమూరు ఎమ్మెల్యేపై ఆరోపణలు వచ్చిన వెంటనే కూటమి ప్రభుత్వం, జనసేన వారిని సస్పెండ్ చేసి బాధ్యతాయు తంగా వ్యవహరించాయని తెలిపారు. తప్పు ఎవరు చేసినా ఉపేక్షించని పాలన ప్రస్తుత కూటమి ప్రభుత్వానిదని స్పష్టం చేశా రు. వైసీపీ ప్రభుత్వంలో ఒక మహిళగా తాను, మెడిసిన్ చదువుతున్న తన కుమార్తెలు ఏ విధంగా సోషల్ మీడియా వేధిం పులకు గురయ్యారో ఆవేదన వ్యక్తం చేశారు. తన పిల్లలను కూడా చూడకుండా అసభ్యకర పోస్టులతో చిత్రవధ చేయించారని, ఆ పాపమే జగన్‌ను నేడు 11 సీట్లకు పరిమితం చేసిందని అన్నారు. ఎన్‌సీఆర్‌బీ నివేదికల ప్రకారం వైసీపీ హయాంలో లక్షలాది కేసు లు నమోదయ్యాయని, దాదాపు 30 వేల మంది మహిళలు, చిన్నారులు మిస్సింగ్ అయ్యారని గుర్తు చేశారు.



### ఆ మరణాలపై నోరు మెదపరెందుకు?

డాక్టర్ అనిత ఆత్మహత్య, రమ్య హత్య, పులివెందుల దళిత మహిళపై అమానుషం వంటి ఘటనలపై జగన్ ఎందుకు స్పం దించలేదని ప్రశ్నించారు. రాజమండ్రిలో 10వ తరగతి చదువు తున్న 16 ఏళ్ల బాలికపై జరిగిన అత్యాచారం, ఆమె మరణం అప్ప ట్లో అందరినీ కలిచివేసింది. మీ సొంత నియోజకవర్గం పులి వెందులలో దళిత మహిళ అత్యాచారం జరిగితే పట్టించుకోలేదు. ఈ ఘటనపై పరామర్శించడానికి వెళ్లిన ప్రస్తుత హోంమంత్రి అనిత, ఎమ్మెల్యే రాజుపైనే అట్రాసిటీ కేసులు పెట్టిన ఘనత మీ ప్రభుత్వానిది. 2021 ఆగస్టు 15న దేశమంతా స్వాతంత్ర్య వేడుకలు జరుపుకుంటుంటే, గుంటూరులో పట్టపగలే రమ్యను అత్యంత దారుణంగా హత్య చేశారు. గణపవరంలో మహిళా క్రికెట్ ప్లేయర్‌పై వైసీపీ నాయకుల అత్యాచారం, పలమనేరులో మిస్బా అనే తెలివైన విద్యార్థినిని హింసించి చనిపోయేలా చేయడం మర్చిపోగలమా? అయేషా కేసులో సత్యం బాబును అక్రమంగా అరెస్ట్ చేసి 8 ఏళ్ల పాటు జైలు శిక్ష అనుభవించేలా చేసిన పాపం మీదే. వైసీపీ హయాంలో మహిళల రక్షణ కరువైతే, నేడు కూటమి ప్రభుత్వం వారు ఆర్థికంగా ఎదిగేందుకు, ఆత్మగౌరవంతో బతికేం దుకు కృషి చేస్తోందని స్పష్టం చేశారు.

### కూటమి పాలనలో మహిళల ఆర్థిక స్వావలంబన

రాష్ట్రవ్యాప్తంగా 80 లక్షల మంది డ్వాక్రా సభ్యులతో పాటు 24 లక్షల మంది మెప్మా సభ్యులు నేడు రూ. 26,000 కోట్ల పొదుపు నిధులను సేకరించగలిగారు. 2024-25 ఆర్థిక సంవత్సరంలో 1.13 కోట్ల మంది మహిళలు బ్యాంకుల నుంచి రూ. 46,590 కోట్ల రుణాలు తీసుకున్నారు. ఇది దేశంలోనే అత్యధికం. మహిళల భారం తగ్గించేందుకు సున్నా వడ్డీ రుణ పరిమితిని రూ. 3 లక్షల నుండి రూ. 5 లక్షలకు పెంచాము. త్వరలోనే దీనిని రూ. 10 లక్షలకు పెంచేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉంది. ఎస్సీ, ఎస్టీ మహిళలకు రూ. 50,000 నుంచి రూ. 5 లక్షల వరకు వడ్డీ లేని రుణాలు అందిస్తున్నాం. ఇటీవల పీఎం స్త్రీ నిధి కింద రూ. 63 కోట్లు మంజూరు చేయడం జరిగింది. నేరస్థుల్లో భయం మొదలైంది. తునిలో బాలికపై అత్యాచారం చేసిన వ్యక్తి, ప్రభుత్వం తీసుకుంటున్న కఠిన చర్యలకు భయపడి ఆత్మహత్య చేసుకోవడమే దీనికి నిదర్శనం. బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ మహిళలకు ఇచ్చే పెట్టుబడి రాయితీని 35% నుండి 45% కి పెంచి ప్రభుత్వం అండగా నిలిచింది. డైరీ, పౌల్ట్రీ, ఫుడ్ ప్రాసెసింగ్ వంటి రంగాల్లో దాదాపు 93 వేల మంది మహిళలు ఎంఎస్ఎంఈ (మీవీజు) పారిశ్రామికవేత్తలుగా ఎదిగారు. నల్లపాడులో నిర్వహించిన 'సరస్ మేళా' వంటి కార్యక్రమాల ద్వారా హస్తకళలు, హ్యాండ్లూమ్స్, స్థానిక ఉత్పత్తులకు సరైన బ్రాండింగ్, మార్కెట్ లింకేజీ కల్పిం చాం. మహిళల భద్రత కోసం షీ టీమ్స్, శక్తి టీమ్స్, జెండర్ రిసోర్స్ సెంటర్లను బలోపేతం చేశాం. ప్రభుత్వ కఠిన చర్యల వల్ల 2025లో మహిళలపై నేరాలు తగ్గుముఖం పట్టాయి. పెండింగ్‌లో ఉన్న అంగన్వాడీ, ఆశా వర్కర్ల గ్రాట్యుటీని అమలు చేయడంతో పాటు, బడ్జెట్‌లో రూ. 60 కోట్లు కేటాయించి వారికి 5+ స్మార్ట్‌ఫోన్లను పంపిణీ చేస్తున్నాం. ఇళ్ల పట్టాలు, భూముల కొనుగో లులో మహిళలకే ప్రాధాన్యత ఇస్తూ వారి పేరు మీదే రిజిస్ట్రేషన్లు చేయిస్తున్నాం. రైతు బజార్లు, జనరిక్ షాపులు, ఇసుక ర్యాంపుల నిర్వహణ బాధ్యతలను కూడా మహిళలకే అప్పగించాం. కర్నూలు జిల్లాలో 29 మంది పురుష డ్రైవర్ల మధ్య ఒక మహిళ హెవీ వెహికల్ డ్రైవింగ్ నేర్చుకుని, ఈ ఏడాది రిపబ్లిక్ డే పరేడ్‌లో పాల్గొనడం మనందరికీ గర్వకారణం. ఉచిత గ్యాస్ సిలిండర్లు, స్త్రీశక్తి, తల్లికి వందనంతో ఎంతో ప్రయోజనం పొందుతున్నారని స్పష్టం చేశారు.

### జగన్‌రెడ్డి హయాంలో మహిళా సాధికారతకు తూట్లు

గత ప్రభుత్వం మహిళా సాధికారతను కేవలం నినాదాలకే పరిమితం చేసి వాస్తవంగా ఉన్న వ్యవస్థలను నిర్వీర్యం చేసిందని విమర్శించారు. సున్నా వడ్డీ రుణ హామీని రూ.10 లక్షల నుంచి రూ.3 లక్షలకు తగ్గించి మహిళల నడ్డి విరిచారు. డ్వాక్రా మహిళల పొదుపు నిధులు (రూ.10,000 కోట్లు), అభయ హస్తం నిధులను పక్కదారి పట్టించి మహిళలకు అన్యాయం చేశారు. ఉచిత ఇళ్ల పేరుతో మహిళల నుంచి రూ.10,000 నుంచి రూ.30,000 వరకు ఓటీఎస్ రూపంలో వసూలు చేశా రు. ఆడబిడ్డలకు అండగా ఉండే పెళ్లి కానుక, బాలికల సైకిళ్లు, తల్లి బిడ్డ ఎక్స్‌ప్రెస్ వంటి కీలక పథకాలను రద్దు చేశారు. పేదలకు అన్నం పెట్టే అన్న క్యాంటీన్లను, పండుగ కానుకలను తీసేసి పేద మహిళలపై భారం మోపారు. మహిళా భద్రత కోసం "దిశ" పేరుతో కోట్లాది రూపాయల పబ్లిసిటీ తప్ప, క్షేత్రస్థాయిలో రక్షణ కరువైంది. అది కేవలం ఒక 'క్రెడిట్ చోరీ' డ్రామా మాత్రమేనని తేలిపోయింది. అధికారంలో ఉన్న ప్పుడు ప్యాలెస్‌లకే పరిమితమై బటన్లు నొక్కితే చాలు అనుకున్న జగన్‌రె డ్డి.. ఇప్పుడు అధికారం పోయాక రోడ్ల మీదకు వచ్చి పాద యాత్రలు చేసే నైతిక అర్హత లేదని హితవుపలికారు. అభివృ ద్ధిలో దూసుకుపోతున్న కూటమి ప్రభుత్వాన్ని విమర్శిం చడం మీ అజ్ఞానమేనని హితవు పలికారు.

# iGOT కర్మయోగి వేదికపై చరిత్ర సృష్టించిన ఆంధ్రప్రదేశ్

**●కోటి మంది కోర్సుల నమోదు చేసుకోగా, 80 లక్షల కోర్సుల పూర్తి సాధించిన తొలి రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ ఎదుగుదల**

అమరావతి (చైతన్యరథం): ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం మరోసారి జాతీయ స్థాయిలో చారిత్రక విజయాన్ని సాధించింది. కేంద్ర ప్రభుత్వం యొక్క ప్రతిష్ఠాత్మక మిషన్ కర్మయోగి కార్యక్రమంలో భాగంగా నడుస్తున్న iGOT కర్మయోగి డిజిటల్ లెర్నింగ్ ప్లాట్‌ఫాంపై రాష్ట్రం నుంచి కోటి మంది కోర్సుల నమోదు చేసుకోగా, 80 లక్షల కోర్సులు పూర్తి చేసిన తొలి రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ నిలిచింది. ఈ అసాధారణ విజయం రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల సామర్థ్య వృద్ధికి, నిరంతర శిక్షణకు, ఆధునిక పాలనా విధానాలకు ప్రభుత్వం ఇస్తున్న అత్యుత్తమ ప్రాధాన్యతకు సాక్ష్యంగా నిలుస్తోంది. ప్రజలకు మరింత సమర్థవంతంగా, పారదర్శకంగా సేవలు అందించాలనే దృఢ సంకల్పాన్ని ఇది స్పష్టం చేస్తోంది.

**పాలనలో సామర్థ్య విప్లవం**

iGOT కర్మయోగి వేదిక ద్వారా రాష్ట్రంలోని వివిధ శాఖల అధికారులు, ఉద్యోగులు పాలనా నైపుణ్యాలు, ఆర్థిక నిర్వహణ, సాంకేతిక జ్ఞానం, ప్రజాసేవ, నాయకత్వం, విధాన రూపకల్పన వంటి కీలక రంగాల్లో శిక్షణ పొందుతున్నారు. వ్యక్తిగత అభివృద్ధితో పాటు సంస్థాగత సామర్థ్యాన్ని పెంచడమే ఈ కార్యక్రమాల లక్ష్యం.

**ప్రజలకు నేరుగా ప్రయోజనం**

ఈ శిక్షణల ఫలితంగా ప్రభుత్వ ఉద్యోగులు తమ విధులను మరింత సమర్థవంతంగా, బాధ్యతాయుతంగా, పారదర్శకంగా నిర్వహిస్తున్నారు. దీంతో ప్రభుత్వ సేవలు వేగంగా, నాణ్యతగా ప్రజల చేతికి చేరుతున్నాయి. ప్రజా కేంద్రీకృత పాలన (Citizen-centric governance) దిశగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చేపట్టిన ప్రయత్నాలకు ఇది బలమైన పునాది.

**విదేశానికి ఆదర్శ రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్**

iGOT కర్మయోగి వేదికపై ఇంత పెద్ద స్థాయి పురోగతి సాధించడం ద్వారా ఆంధ్రప్రదేశ్ ఇతర రాష్ట్రాలకు మార్గదర్శకంగా నిలిచింది. సామర్థ్య నిర్మాణమే అభివృద్ధికి మూలమనే సూత్రాన్ని ఆచరణలో చూపిస్తూ, 'లెర్నింగ్ స్టేట్'గా రాష్ట్రం తన ప్రత్యేకతను చాటుతోంది.. రాబోయే రోజుల్లో మరిన్ని విభాగాల వారీ ప్రత్యేక కోర్సులు, ఆధునిక టెక్నాలజీ ఆధారిత లెర్నింగ్ మాడ్యూళ్లు, అదనపు శిక్షణా కార్యక్రమాలను అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. ప్రతి ప్రభుత్వ ఉద్యోగి నిరంతరం నేర్చుకుంటూ ప్రజాసేవలో ఉత్తమతను సాధించాలన్నదే ముఖ్య ఉద్దేశ్యం. ఈ అద్భుత విజయానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పాటు, రాష్ట్రంలోని ప్రభుత్వ ఉద్యోగులందరికి అభినందనలు వెల్లువెత్తుతున్నాయి. iGOTకర్మయోగి వేదికపై ఈ మైలురాయి సాధించడం ద్వారా ఆంధ్రప్రదేశ్ మరోసారి దేశానికి ఆదర్శప్రాయంగా నిలిచింది.




# ఆలయం వెలుపల అన్నప్రసాద కేంద్రాన్ని ప్రారంభించిన ప్రభుత్వ విప్



పార్వతీపురం (చైతన్యరథం): మన్యం జిల్లా, గరుగుబిల్లి మండలంలోని తోటపల్లి శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయం వెలుపల ఏర్పాటు చేసిన శ్రీ వెంకటేశ్వరస్వామి టీ, టిఫిన్స్ మరియు భోజనం కేంద్రాన్ని మంగళవారం ప్రభుత్వ విప్ కురుపాం ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... ఆలయానికి వచ్చే భక్తులకు స్వచ్ఛమైన, నాణ్యమైన ఆహారం అందుబాటులోకి రావడం సంతోషంగా ఉందన్నారు. ఇలాంటి వ్యాపారాలు స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడంతో పాటు గ్రామ ఆర్థికాభివృద్ధికి దోహదపడతాయని అన్నారు. హోటల్ యాజమాన్యానికి ఎమ్మెల్యే శుభాకాంక్షలు తెలియజేస్తూ, వ్యాపారం విజయవంతంగా సాగాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, కూటమి నాయకులు, ఆలయ భక్తులు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

# కయాకింగ్ పోటీలను ప్రారంభించిన ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు



విశాఖ (రుషికొండ): విశాఖ ఉత్సవ్లో భాగంగా రుషికొండ బీచ్లో లో కయాకింగ్ పోటీలను భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు బుధవారం ప్రారంభించారు. మొత్తం 50 మంది ఈ పోటీల్లో పాల్గొన్నారు. సింగిల్ కయాకింగ్లో 25 మంది.. డబుల్ కయాకింగ్లో 25 మంది పోటీ పడుతున్నారు. విజేతలకు రూ.10 వేలు, రూ.5 వేలు చొప్పున ప్రైజ్ మనీ అందజేయనున్నారు. పోటీల్లో పాల్గొన్న వారిని అధికారులు ఎమ్మెల్యేకు పరిచయం చేశారు. దేశంలో జరుగుతున్న అతిపెద్ద బీచ్ ఫెస్టివల్ విశాఖ ఉత్సవ్ను విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. 9 రోజుల పాటు నిర్వహిస్తున్న ఉత్సవ్లో భాగం కావడానికి ఇతర ప్రాంతాల నుంచి కూడా పర్యాటకులు వస్తున్నారని తెలిపారు.

# 30,31 తేదీల్లో అనకాపల్లి ఉత్సవ్

# - ఆవ చరిత్రను వివరించే గైడ్లు, ఫోటో గ్యాలరీ



అనకాపల్లి జిల్లా ఏర్పడిన తరవాత మొదటిసారిగా జరుగుతున్న 'అనకాపల్లి ఉత్సవాల'కు అధికారులు పెద్దఎత్తున ఏర్పాట్లు చేస్తున్నారు. ఈనెల 30, 31వ తేదీల్లో జరగనున్న ఉత్సవం ప్రజల గుండెల్లో నిలిచిపోయే విధంగా నిర్వహించేందుకు యంత్రాంగం సంసిద్ధమైంది. కొండకర్ల ఆవ వేడుకల ప్రారంభానికి వేదిక కానుంది. సహజసిద్ధ అందాలతో ఉన్న ఈ ఆవ వద్ద యంత్రాంగం చకచకా పనులు చేపడుతున్నారు. ఆవ వద్ద నీటిపై తేలియాడే రబ్బరు వంతెనను మరింత ముస్తాబు చేస్తున్నారు. పువ్వుల ప్రదర్శన, ఫుడ్‌స్టాల్స్, బోటు షికారు, పిల్లల ఆటప్రాంగణం, బాణసంచా వెలుగులు, ఆవ చరిత్రను వివరించే గైడ్లు, ఫొటో గ్యాలరీలు, ప్రవేశ ద్వారాన్ని కూడా నిర్మిస్తున్నారు. వీటితోపాటు కేరళ తరహా బోట్లను ఈ ప్రాంతానికి రప్పిస్తున్నారు. వీటిని ఆవ మధ్యలో ఉంచి పర్యాటకులకు కొత్త అనుభూతిని ఈ ఉత్సవాల్లో కల్పించనున్నారు. వివిధ సాంస్కృతిక కార్యక్రమాలను కూడా ఈ ఉత్సవాల్లో ఏర్పాటు చేస్తున్నారు.

**స్పీడ్‌బోట్లు, ఆహార పదార్థాలను విక్రయించే స్టాల్స్? :**

పరవాడ మండలం ముత్యాలమ్మపాలెం సముద్ర తీరంలో సేదతీరే విధంగా, సాయంకాల కార్యక్రమాలను ఏర్పాటు చేశారు. ఇక్కడ ఉన్న సముద్రంలో క్రీడలను కూడా నిర్వహించనున్నారు. దీనికి సంబంధించిన స్పీడ్?బోట్లను ఈ ప్రాంతానికి తీసుకొస్తున్నారు. కబడ్డీ, బీచ్‌వాలీబాల్ పోటీలను ఏర్పాటు చేశారు. ఆట, గృహ వస్తువులు, రుచికరమైన ఆహార పదార్థాలను విక్రయించే స్టాల్స్?ను ఉత్సవాల సందర్భంగా తీరంలో ఏర్పాటు చేయనున్నారు. స్వీయచిత్రాలను తీసుకోవడానికి ప్రత్యేక బూత్‌లను కూడా ఏర్పాటు చేశారు. ప్రజలకు ఇబ్బంది లేకుండా బయో టాయిలెట్లను ఈ ప్రాంతంలో సిద్ధం చేస్తున్నారు. అనకాపల్లిలో ఉత్సవాల ముగింపు సందర్భంగా ఎన్టీఆర్ స్టేడియంలో సాయంత్రం 4.30 గంటల నుంచి రాత్రి 10 గంటల వరకు ప్రత్యేక కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. కార్నివాల్స్‌తో పాటు యువతీ, యువకుల ప్రతిభను ప్రోత్సహించే విధంగా కార్యక్రమాలు కూడా నిర్వహించనున్నారు. ప్రజా ప్రతినిధులు, ఉన్నతాధికారులకు ప్రత్యేక గ్యాలరీలను ఏర్పాటు చేస్తున్నారు. ఈ ఉత్సవాన్ని విజయవంతం చేయడానికి ఒక్కో విభాగానికి సంబంధించి ఒక్కో అధికారిని పర్యవేక్షకులుగా నియమించారు. పారిశుద్ధ్యం, మరుగుదొడ్లు, రవాణా, రోడ్లు, తాగునీరు, సాంస్కృతిక కార్యక్రమాలకు బాధ్యతలు అప్పగించి ఎక్కడా ఇబ్బంది లేకుండా అధికారులు జాగ్రత్తలు తీసుకుంటున్నారు.

# అప్పన్న సన్నిధిలో టీమ్ ఇండియా క్రికేటర్లు



సింహాచలం (చైతన్యరథం): ఐదు టీ20 మ్యాచ్ల సిరీస్లో భాగంగా విశాఖ వేదికగా టీమ్ ఇండియా, న్యూజిలాండ్ జట్ల మధ్య నాలుగో టీ20 బుధవారం జరగనుంది. మ్యాచ్కు ముందు భారత క్రికెట్ జట్టు సింహాచలం అప్పన్న స్వామిని దర్శించుకున్నారు. జట్టు కోచ్ గౌతమ్ గంభీర్, టీ20 కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్, అక్షర్ పటేల్, రవి బిష్ణోయ్ స్వామివారిని దర్శించుకున్నారు. ఆలయానికి చేరుకున్న క్రికెటర్లకు అధికారులు సంప్రదాయ పద్ధతిలో స్వాగతం పలికారు. కప్పస్తంభం ఆలింగనం చేసుకొని అంతరాలయంలో స్వామిని దర్శించుకున్నారు. పండితులు వేదమంత్రాలతో ఆశీర్వదించి స్వామివారి ప్రసాదం, శేష వస్త్రాలు అందజేశారు. భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు క్రికెటర్లకు దగ్గరుండి దర్శనాలు చేపించారు.

# గంజాయి అక్రమ రవాణా నిందితులకు పదేళ్లు కఠిన కారాగార శిక్ష

చోడవరం (చైతన్యరథం): అనకాపల్లి జిల్లాలో గంజాయి అక్రమ రవాణా కేసులో నిందితులకు పదేళ్లు కఠిన కారాగార శిక్ష విధిస్తూ చోడవరం 9వ అదనపు జిల్లా జడ్జి తీర్పు వెలువరించారు. శిక్షతో పాటు రూ. లక్ష జరిమానా విధిస్తూ తీర్పు ఇచ్చారు. 2017 జనవరిలో కొత్తకోట పోలీస్ స్టేషన్ పరిధిలో 80 కేజీల గంజాయిని అక్రమంగా తరలిస్తున్న నిందితులు దొండపూడి చెకోపోస్టు గేట్ వద్ద పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. దర్యాప్తు అధికారి ఎస్సై డి. శేఖరం కేసును దర్యాప్తు చేసి కోర్టులో ఛార్జ్‌షీట్ దాఖలు చేశారు. నేరం రుజువుకావడంతో న్యాయస్థానం తీర్పు వెలువరించింది.



# బంగ్లాదేశ్ జైలు నుంచి విశాఖ మత్స్యకారుల విడుదల

అలల కడలిలో ఆటుపోట్లు. సరిహద్దు దాటితే సంకెళ్లు. జైల్లో జాలరులు – కన్నీటి సంద్రంలో కుటుంబ సభ్యులు. వేటకెళ్లి బంగ్లాదేశ్ కోస్ట్‌గార్డ్‌లకు చిక్కిన విశాఖ మత్స్యకారులకు మిగిలిన చేదు అనుభవం ఇదే. ఆర్నెళ్లపాటు బంగ్లా జైల్లో బందీ అయిన విశాఖ జాలరులు ఎట్టకేలకు విడుదలయ్యారు. కళ్లలో ఒత్తులేసుకుని నిరీక్షిస్తున్న కుటుంబసభ్యులు సంతోషంలో మునిగిపోయారు. 9 మంది విశాఖ జిల్లాకు చెందిన మత్స్యకారులూ ఉన్నారు. గతేడాది వేటకెళ్లిన వీరినిని తమ జలాల్లోకి అక్రమంగా ప్రవేశించారంటూ బంగ్లాదేశ్ కోస్ట్‌గార్డ్ పోలీసులు అరెస్ట్ చేశారు. దాదాపు ఆర్నేళ్లు అక్కడి జైల్లో నరకయాతన అనుభవించారు. వీరిని విడిపించేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తక్షణమే చర్యలు చేట్టినా, బంగ్లాదేశ్‌లో నెలకొన్న రాజకీయ అస్థిరత, ఇతరత్రా కారణాలు విడుదలలో జాప్యానికి దారి తీశాయి. అసలు తమ వారు తిరిగొస్తారా? రారా? అనే సందిగ్ధంలో ఉండిపోయిన మత్స్యకార కటుంబాలు ఇప్పుడు విడుదలయ్యారని తెలుసుకుని సంతోషంలో మునిగిపోయాయి.

## చింతలపూడి లిఫ్ట్ త్వరితగతిన పూర్తి చేయండి

**●మంత్రి నిమ్మలకు వినతిపత్రం సమర్పించిన మాజీ ఎమ్మెల్యే గంటా మురళి, టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి దాసరి శ్యామ్ చంద్ర శేషు**



అమరావతి (చైతన్యరథం): మెట్ట ప్రాంత రైతులు దశాబ్దాలుగా ఎదురుచూస్తున్న చింతలపూడి లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టును మీ నాయకత్వం లోనే త్వరితగతిన పూర్తి చేసి తద్వారా మెట్ట ప్రాంత రైతులకు న్యాయం చేయాలని కోరుతూ రాష్ట్ర జలవనరుల శాఖామంత్రి నిమ్మల రామానాయుడును అమరావతిలో ఆయన ఛాంబర్‌లో కలిసి విన్నవించారు మాజీ ఎమ్మెల్యే గంట మురళి రామకృష్ణ, టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి దాసరి శ్యామ్ చంద్రశేషు. ఈసందర్భంగా మంత్రి రామానాయుడు మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఈ ప్రాజెక్ట్‌పై ప్రత్యేక శ్రద్ధతో ఉన్నారని ఖచ్చితంగా వీలైనంత త్వరగా ఈ ప్రాజెక్టును పూర్తి చేస్తామన్నారు. వినతిపత్రం ఇచ్చినవారిలో జంగారెడ్డిగూడెం బిసి నాయకులు రాజానా సత్యనారాయణ తదితరులు ఉన్నారు.

## పారదర్శకంగా నిర్మాణ పనులు చేపట్టాలి

**● ప్రభుత్వ భవనాల నిర్మాణ పనులు చేపట్టిన పలువురు గుత్తేదారులకు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ సూచన**



దెందులూరు (చైతన్యరథం): "ప్రభుత్వ భవనాల నిర్మాణాలు, అభివృద్ధి పనుల్లో ఎటువంటి అవకతవకలకు, నిర్లక్ష్యానికి తావు లేకుండా, పూర్తి నిజాయితీగా, పారదర్శకంగా గుత్తేదారు సంస్థలు నిర్మాణ పనులు చేపట్టి పూర్తి చేయాలని" దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ సూచించారు. ఆయుష్మాన్ భారత్ కార్యక్రమంలో భాగంగా పెదవేగి మండలం జానంపేట గ్రామంలో బుధవారం ఉదయం జరిగిన ఆయుర్వేద ఆసుపత్రి భవన నిర్మాణ పనులు శంకుస్థాపన కార్యక్రమంలో దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ ముఖ్య అతిథిగా పాల్గొని భూమి పూజ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా జానంపేట గ్రామానికి విచ్చేసిన దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్‌కి స్థానిక కూటమి నాయకులు వైద్యశాఖ అధికారులు సిబ్బంది పుష్పగుచ్ఛాలను అందించి ఘన స్వాగతం పలికారు. అనంతరం స్థానిక ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలవేసి ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ మాట్లాడుతూ... "కేంద్ర రాష్ట్రాల్లో అధికారంలో ఉన్న చీణూ ప్రభుత్వం ఆధ్వర్యంలో గ్రామీణ స్థాయిలో పేద ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడానికి కృషి చేస్తు పలు అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, ఆయుష్మాన్ భారత్ కార్యక్రమంలో భాగంగా జానంపేట గ్రామంలో కేంద్రం 80% రాష్ట్రం 20% బడ్జెట్ విధానంలో మొత్తం రూ.30 లక్షల నిధులతో ఆయుర్వేద ఆసుపత్రి నిర్మాణాన్ని చేపట్టామని త్వరితగతిన ఈ హాస్పిటల్ నిర్మాణాన్ని కూడా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావడానికి కృషి చేస్తామని తెలిపారు.. అదే సమయంలో నిర్మాణ పనుల వ్యవహారంలో గుత్తేదారు సంస్థలు పూర్తి నిబద్ధతతో నిర్మాణ పనులు నిర్వహించాలని, ఎటువంటి అలసత్వానికి తావు లేకుండా నాణ్యమైన నిర్మాణాలు చేపట్టాలని ఈ అంశంలో స్థానిక కూటమి నాయకులు, సంబంధిత అధికారులు కూడా ఎప్పటికప్పుడు పనులను పర్యవేక్షిస్తూ ఉండాలని దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పార్టీ ఉపాధ్యక్షులు బొప్పనసుధ, మండల రెవెన్యూ అధికారి భ్రమరాంబ సహా వైద్యశాఖ అధికారులు, సిబ్బంది, స్థానిక కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## గన్నవరంలో 30న మహాత్మా గాంధీ విగ్రహావిష్కరణ

**●ఏర్పాట్లు పరిశీలించిన గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ**

గన్నవరం (చైతన్యరథం): గన్నవరం పట్టణం గాంధీ బొమ్మ సెంటర్ వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన మహాత్మా గాంధీ విగ్రహావిష్కరణకు సర్వం సిద్ధమైంది. ఈ విగ్రహం ఏర్పాటు పనులను స్థానిక ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ యార్లగడ్డ వెంకట్రావు బుధవారం స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన అధికారులకు పలు సూచనలు చేశారు. విగ్రహం చుట్టూ జరుగుతున్న సుందరీకరణ పనులు, లైటింగ్ మరియు ఇతర మౌలిక వసతుల నాణ్యతను ఆయన తనిఖీ చేశారు. గన్నవరం నడిబొడ్డున ఎంతో కాలంగా ఉన్న ఈ సెంటర్‌కు గాంధీ విగ్రహం కొత్త శోభను తీసుకువస్తుందని ఆయన పేర్కొన్నారు. మహాత్మా గాంధీ వర్ధంతిని పురస్కరించుకుని, ఈ నెల 30వ తేదీన ఈ విగ్రహాన్ని ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు అధికారికంగా ప్రారంభించనున్నారు. ఈ కార్యక్రమంలో ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

# డ్రగ్స్‌పై దండయాత్ర... విజయవాడలో ర్యాలీ

**● ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ ఆధ్వర్యంలో అవగాహన ర్యాలీ... పాల్గొన్న జిల్లా పోలీసులు**




విజయవాడ (చైతన్యరథం): వైసీపీ అధినేత వైఎస్.జగన్ మోహన్‌రెడ్డిపై తెలుగుదేశం ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. జగన్ హయాంలో ఏపీని గంజాయి మయంగా మార్చారని ధ్వజమెత్తారు. వైసీపీ హయాంలో గంజాయిని స్కూల్ వరకు తీసుకువచ్చారని ఆగ్రహించారు. ఎన్టీఆర్ జిల్లా పోలీసులు ఆధ్వర్యంలో డ్రగ్స్‌పై దండయాత్ర పేరుతో బుధవారం ర్యాలీ నిర్వహించారు. రామలింగేశ్వర నగర్ నుంచి బెంజి సర్కిల్ వరకు ఈ ర్యాలీ సాగింది. ఈ సందర్భంగా గద్దె రామ్మోహన్ మీడియాతో మాట్లాడుతూ.. డ్రగ్స్‌పై దండయాత్ర పేరుతో ప్రజల్లో అవగాహన తెచ్చేలా కార్యక్రమాలు చేపట్టారని వెల్లడించారు.

**డ్రగ్స్‌పై ఉక్కుపాదం..**

చంద్రబాబు సీఎంగా బాధ్యతలు స్వీకరించాక.. నేడు ఉన్నతస్థాయిలో డ్రగ్స్‌పై సమీక్షా సమావేశం నిర్వహించారని తెలిపారు. ఈగల్‌ను ఏర్పాటుచేసి మత్తు పదార్థాల రవాణాపై తమ ప్రభుత్వం ఉక్కుపాదం మోపుతోందని చెప్పుకొచ్చారు. ఏపీలో ఎక్కడా మత్తు పదార్థాలు లేకుండా చూడాలని సీఎం ఆదేశించారని అన్నారు. నేడు కూటమి ప్రభుత్వంలో గంజాయి సాగు అనేది లేకుండా నిర్మూలించారని చెప్పుకొచ్చారు. సమాజం హితం కోసం అధికారులు డ్రగ్స్‌పై అవగాహన కల్పిస్తున్నారని తెలిపారు. ఎన్టీఆర్ జిల్లా పోలీసులు ఆధ్వర్యంలో మహిళా కానిస్టేబుళ్లు సైకిల్ యాత్ర చేస్తున్నారని వెల్లడించారు.

**డ్రగ్స్ సమాచారం తెలిస్తే పోలీసులకు చెప్పాలి..**

డ్రగ్స్ రహిత రాష్ట్రంగా మార్చేందుకు ప్రతి ఒక్కరూ సహకారం అందించాలని సూచించారు. డ్రగ్స్‌కు సంబంధించిన ఎలాంటి సమాచారం తెలిసినా వెంటనే పోలీసులకు చెప్పాలని కోరారు. ఇలాంటి అవగాహన యాత్ర ద్వారా ప్రజల్లో మార్పు రావాలని ఆకాంక్షించారు. డ్రగ్స్ బారిన పడిన వారి వివరాలు తెలిసినా చెప్పాలని పేర్కొన్నారు. వారికి కౌన్సిలింగ్ ఇచ్చి మార్పు తెస్తారని తెలిపారు. ఈ డ్రగ్స్ వల్ల ఎన్నో జీవితాలు, కుటుంబాలు వీధిన పడుతున్నాయని వెల్లడించారు. పోలీసులు స్వయంగా యాత్రలు చేపట్టి ప్రజల్లో చైతన్యం తెచ్చేందుకు ప్రయత్నించడం మంచి పరిణామమని తెలిపారు.

## చింతలపూడి బంగారం చోరీ కేసును ఛేదించిన పోలీసులు



చింతలపూడి (చైతన్యరథం): ఏలూరు జిల్లాలో సంచలనం సృష్టించిన చింతలపూడి బంగారం దొంగతనం కేసును పోలీసులు ఛేదించారు. చింతలపూడి కనకదుర్గ ఫైనాన్స్ గోల్డ్ లోన్లో చోరీకి పాల్పడిన నిందితుడిని పోలీసులు అరెస్టు చేశారు. గతేడాది సెప్టెంబరు 9న కనకదుర్గ ఫైనాన్స్ హెడ్ ఆఫీసు నుంచి ఆడిట్ చేయడానికి చింతలపూడి పట్టణంలోని కనకదుర్గా ఫైనాన్స్ శాఖకు ఆడిటర్ వడ్లమూడి ఉమామహేశ్ వచ్చారు. నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించి.. లాకర్లలోని మొత్తం బంగారాన్ని బయట పెట్టి, మధ్యాహ్నం వరకు ఆడిట్ నిర్వహించారు. సాయంత్రం సమయంలో బ్రాంచ్ మేనేజర్ ప్రవీణ్ బయటకు వెళ్లగా.. అదే అదునుగా భావించి, అక్కడున్న క్యాషియర్ను సైతం కొబ్బరినీళ్ల వంకతో బయటకు పంపారు. ముందుగా తనతో తీసుకువచ్చిన బ్యాగులో మొత్తం 378 కవర్లలోని 4.490 కేజీల బంగారు ఆభరణాలను తీసుకుని పారిపోయాడు. కనకదుర్గా ఫైనాన్స్ శాఖ ప్రతినిధుల ఫిర్యాదుతో కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించిన పోలీసులు.. ఐటీ, సైబర్ సెల్ సాయంతో కేసును ఛేదించారు. నిందితున్ని అరెస్టు చేసి.. అతడి నుంచి బంగారం స్వాధీనం చేసుకున్నట్లు జిల్లా ఎస్పీ ప్రతాప్ శివ కిషోర్ వెల్లడించారు.

## పాలు లేకుండానే నెయ్యి తయారీనా?... వైసీపీది మహాపాపం

**●శ్రీవారి లడ్డూలో 80 శాతం కెమికల్స్... సిట్ నివేదికతో వాస్తవాలు బహిర్గతం**

**●ఇప్పుడేమి సమాధానం చెబుతారని ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ ప్రశ్న**



పెదకూరపాడు (చైతన్యరథం): తిరుపతిలో శ్రీవారి లడ్డూల తయారీలో జరిగిన కల్తీ వ్యవహారం విషయంలో సుప్రీం కోర్టు ఆధ్వర్యంలోని సిట్ దర్యాప్తు స్పష్టంగా తేల్చిందని పెదకూరపాడు ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ అన్నారు. నియోజకవర్గ క్యాంపు కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ... నెయ్యిలో కల్తీ జరిగిందని, ఆ కల్తీ నెయ్యితోనే స్వామివారికి ప్రసాదాలు తయారు చేశారని సిట్ ఛార్జ్‌షీట్లు బట్టబయలు చేశాయన్నారు. "మేము ఏ తప్పూ చేయలేదు" అంటూ బుకాయించిన వైసీపీ నేతలు ఇప్పుడు ప్రజలకు, భక్తులకు ఏం సమాధానం చెబుతారో చెప్పాలని ఆయన ప్రశ్నించారు. కనీసం చుక్క పాలు లేకుండా, పూర్తిగా రసాయనాలతో నకిలీ నెయ్యి తయారు చేసి కోట్లాది లడ్డూలు సరఫరా చేయడం వైసీపీ పాలనలో జరిగిన ఘోరమైన ద్రోహమని ఎమ్మెల్యే విమర్శించారు. ఇలాంటి అభూతకల్పన 'ఇన్నోవేషన్'కి వైసీపీ మూఠాకు నోబెల్ కెమిస్ట్రీ అవార్డు ఇవ్వాల్సిందేనని ఎద్దేవా చేశారు. తప్పు చేయలేదని చెప్పేవారు anticipatory bail కోసం ఎందుకు కోర్టుల చుట్టూ తిరిగారని, ప్రశ్నించారు. "నెయ్యి కల్తీ చేయలేదు, స్వామివారికి ద్రోహం చేయలేదు" అని ప్రమాణం చేయగలరా? అని ప్రశ్నించారు. వైసీపీ ఐదేళ్ల పాలనలో మొత్తం 1.61 కోట్ల కిలోల నెయ్యి కొనుగోలు చేయగా, అందులో సుమారు 60 లక్షల కిలోలు కల్తీ నెయ్యితో 20.01 కోట్ల శ్రీవారి లడ్డూలు, ఇతర ప్రసాదాలు తయారు చేయడం మహాపాపమని అన్నారు. ఈ కుంభకోణంలో దాదాపు రూ.235 కోట్ల స్వామివారి నిధుల దుర్వినియోగం జరిగిందని ఆయన ఆరోపించారు. టీటీడీ నిబంధనలను వైసీపీ ప్రభుత్వం కావాలనే మార్చి, అర్హతలేని, విచిత్ర కంపెనీలకు టెండర్లు కట్టబెట్టి కల్తీకి రహదారి వేసిందని విమర్శించారు. వైసీపీ పాలనలో హిందూ దేవాలయాలపై దాడులు, సంప్రదాయాలపై అవమానాలు, తిరుమల పవిత్రతను దెబ్బతీసే అనేక ఘటనలు జరిగాయని గుర్తుచేశారు. ఇప్పటికైనా కల్తీగాళ్లు తమ తప్పు తెలుసుకుని స్వామివారిని, భక్తులను క్షమాపణ కోరాలని, లేకపోతే వారి పాపానికి నిష్కృతి ఉండదని పెదకూరపాడు ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ హెచ్చరించారు.

## బస్సు కిటికీలోంచి తల బయటపెట్టి.. ప్రాణం పోగొట్టుకున్న యువకుడు

ముమ్మిడివరం (చైతన్యరథం): కోనసీమ జిల్లా ముమ్మిడివరం మండలంలో ఆర్టీసీ బస్సులో ప్రయాణిస్తున్న ఇంటర్మీడియట్ విద్యార్థి ప్రమాదానికి గురయ్యాడు. అన్నంపల్లి టోల్ ప్లాజా వద్ద అతడి తలకు స్తంభం తగలడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. బస్సు కిటికీలోంచి తలను బయటకు పెట్టడంతో ఈ ఘటన చోటు చేసుకుంది. మృతుడిని అన్నంపల్లి శివారు లక్ష్మీదేవిలంకకు చెందిన సొంపల్లి వెంకట రవీంద్ర (16)గా గుర్తించారు.

## రాష్ట్రం గర్వించేలా కొండవీడు ఉత్సవాలు : ప్రత్తిపాటి

వినుకొండ (చైతన్యరథం): కొండవీడు ఉత్సవాలకు ఉన్న చారిత్రక ప్రాధాన్యత, విశిష్టత, వైభవాలను గత ప్రభుత్వం విస్మరించిందని, గతంలో చంద్రబాబునాయుడి ముఖ్యమంత్రిత్వంలో ఘనంగా ఉత్సవాలు జరిగాయని, మరలా ఇప్పుడు కూటమి ప్రభుత్వంలో ఇకపై ప్రతి ఏటా ఉత్సవాల నిర్వహించబోతున్నామని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు పేర్కొన్నారు. కొండవీడు ఉత్సవాల నిర్వహణపై వివిధ శాఖల ఉన్నతాధికారులతో మాజీమంత్రి ప్రత్తిపాటి, పల్నాడు జిల్లా కలెక్టర్ శ్రీమతి కృతికా శుక్లా బుధవారం చారిత్రక ప్రదేశంలోనే సమీక్ష నిర్వహించారు. కొండవీడును సందర్శించిన మాజీమంత్రి, జిల్లా కలెక్టర్ ఉత్సవాల ఏర్పాట్లు, పర్యాటకులకు కల్పించాల్సిన సౌకర్యాలపై విస్తృతంగా చర్చించారు. అనంతరం ఇరువురూ విలేకరులతో మాట్లాడారు.

**తొలిరోజు ఉత్సవాల ప్రత్యేక అతిథి పర్యాటక మంత్రి కందుల దుర్గేశ్**

ఫిబ్రవరి 7,8 తేదీల్లో కొండవీడు హెరిటేజ్ ఉత్సవాలను ఘనంగా నిర్వహించనున్నామని ప్రత్తిపాటి చెప్పారు. ఈ ఉత్సవాల తొలిరోజున ప్రత్యేక అతిథిగా రాష్ట్ర పర్యాటక, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేశ్ హాజరవుతారని చెప్పారు. అలానే రెండోరోజు రాష్ట్ర మంత్రులు, కేంద్ర మంత్రులు వచ్చేలా ప్రణాళికలు సిద్ధం చేశామని తెలిపారు.



**ఫిబ్రవరి 10 నుంచి వేసవి ముగిసేవరకు కొండపై ప్రత్యేక బసకు ఏర్పాట్లు**

కొండవీడు కోట కేంద్రంగా శ్రీకృష్ణదేవరాయలు, రెడ్డిరాజులు పాలన సాగించారని, ఆనాటి ఘన కీర్తికి అద్దం పట్టేలా, నాటి చరిత్ర.. వైభవం నేటి తరాలకు తెలిసేలా ఒక ప్రత్యేక గీతాన్ని రూపొందిస్తున్నట్లు ప్రత్తిపాటి చెప్పారు. తొలిరోజున ఆ గీతాన్ని విడుదల చేస్తామన్నారు. కొండవీడు కోటలో చేపట్టాల్సిన నిర్మాణాలకు సంబంధించి పురావస్తుశాఖ అనుమతులు లభించినందున కోటపై ఉన్న లక్ష్మీనరసింహస్వామి ఆలయం, దర్గా, మసీదులకు మరమ్మతులు చేయించనున్నట్టు ప్రత్తిపాటి చెప్పారు. ఫిబ్రవరి 10 వ తేదీ నుంచి వేసవి ముగిసేవరకు రాత్రిళ్లు కూడా పర్యాటకులు కోటపై బసచేసేలా ప్రత్యేక టెంట్లు ఏర్పాటు చేయబోతున్నామని, వారికి అవసరమైన వసతి, భోజన ఏర్పాట్లకోసం ప్రసిద్ధి చెందిన ఆహారతయారీ, సరఫరా కేంద్రాలను కూడా కోటపైనే ఏర్పాటు చేసేలా చర్యలు చేపట్టినట్టు ప్రత్తిపాటి పేర్కొన్నారు.

## షబేబరాత్‌కు ఏర్పాట్లు చేయండి

◆కబరస్తాన్‌లలో మౌలిక వసతులు కల్పించండి

◆శ్మశానవాటికను పరిశీలించిన గుంటూరు తూర్పు ఎమ్మెల్యే నసీర్



వచ్చే నెల మూడో తేదీన షబేబరాత్ (పెద్దల పండుగ)కు కబరస్తాన్‌లో మౌలిక వసతులు కల్పించాలని గుంటూరు తూర్పు ఎమ్మెల్యే, అసెంబ్లీ మైనారిటీస్ కమిటీ చైర్మన్ నసీర్ అన్నారు. బుధవారం గుంటూరు తూర్పు నియోజకవర్గంలోని ఆనంద పేట ముస్లిం శ్మశానవాటిక ఎమ్మెల్యే నసీర్ పరిశీలించారు. ఈ సందర్భంగా శ్మశాన వాటికలో మంచినీటి సరఫరా. శానిటేషన్ అంశాలపై అధికారులతో మాట్లాడారు. తాగునీటి పైపులైన్ల వద్ద అపరిశుభ్రంగా ఉండటంతో వెంటనే క్లీన్ చేయించాలని, నీటి సరఫరాలో ఎలాంటి ఇబ్బంది లేకుండా చూడాలని సూచించారు. శ్మశాన వాటికలో చిల్లచెట్లు పెరిగి ఉండటాన్ని గమనించిన ఎమ్మెల్యే.. వెంటనే వాటిని తొలగించేందుకు ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. ముస్లిం మైనారిటీలు రాత్రంతా జాగారం ఉండి ప్రత్యేక దువా చేస్తారని తెలిపారు. దానధర్మాలు వంటి కార్యక్రమాలు చేపడతారని, మరణించిన తమ కుటుంబీకులు, బంధువుల ఆత్మకు శాంతి కలగాలని కోరుకుంటారని తెలిపారు. ఆధ్యాత్మికంగా మనల్ని మనం శుద్ధి చేసుకునే సమయంగా భావిస్తారని చెప్పారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక శ్మశాన వాటిక అభివృద్ధికి ప్రత్యేక చొరవ తీసుకున్నామని వెల్లడించారు.

## ఇంటింటికీ తాగునీరే లక్ష్యం: ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ



వినుకొండ (చైతన్యరథం): మున్సిపాలిటీ పరిధిలో తాగునీటి ఎద్దడిని శాశ్వతంగా పరిష్కరించేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో చేపట్టిన అమృత్ పథకం పనులను ప్రభుత్వ చీఫ్ విప్, ఎమ్మెల్యే శ్రీ జీవీ ఆంజనేయులు అధికారులతో కలిసి బుధవారం పరిశీలించారు. త్రాగునీటి పథకానికి నీటి వనరులైన వెల్లటూరు ఎన్ఎస్పీ డీప్ కట్, దొండపాడు చెరువు, పట్టణానికి త్రాగునీరు సరఫరా చేసే సింగర చెరువులను చీఫ్ విప్ జీవీ పరిశీలించారు. అమృత్ స్కీం ద్వారా వినుకొండ పట్టణంలో చేపట్టాల్సిన వాటర్ ట్యాంకులు, పైప్లైన్లు, అనుబంధ పనులను ప్రతిఘటన పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఇంటింటికి త్రాగునీరు అందించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని, జలజీవన్ పథకం ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో, అమృత్, UIDF పథకం ద్వారా పట్టణ ప్రాంతాల్లో ఇంటింటికి త్రాగునీరు అందించేందుకు పనులు జరుగుతున్నాయి అన్నారు. పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించి గడువులోగా ప్రాజెక్టును అందుబాటులోకి తీసుకురావాలని పబ్లిక్ హెల్త్, మున్సిపల్ ఇంజనీర్లు అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అధికారులు, నాయకులు పాల్గొన్నారు.

**వైసీపీని వీడి టీడీపీలో చేరిన 70 కుటుంబాలు**

తెలుగుదేశం పార్టీకి ఆదరణ పెరుగుతోంది. బుధవారం వినుకొండ పట్టణంలోని ప్రభుత్వ చీఫ్ విప్ వారి కార్యాలయం నందు శావల్యాపురం మండలం, పొట్లూరు గ్రామానికి చెందిన సుమారు 70 కుటుంబాలు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీని వీడి తెలుగుదేశం పార్టీలో చేరాయి. వారికి పసుపు కండువాలు కప్పి జీవీ ఆంజనేయులు సాదరంగా ఆహ్వానించారు.

## చంద్రన్న పాలనలో మహిళా సాధికారతకు బలమైన పునాది : ఎమ్మెల్యే గళ్ళా మాధవి

◆గుంటూరు పశ్చిమ నియోజకవర్గ తెలుగు మహిళా కమిటీకి దిశానిర్దేశం



గుంటూరు (చైతన్యరథం): పశ్చిమ నియోజకవర్గ వివి తెలుగుదేశం పార్టీ తెలుగుమహిళా కమిటీ సభ్యులు ఎమ్మెల్యే గళ్ళా మాధవిని మర్యాదపూర్వకంగా కలుసుకుని, తమను కమిటీ సభ్యులుగా నియమించినందుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గళ్ళా మాధవి మాట్లాడుతూ... తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుంచే మహిళా సాధికారత, స్త్రీ సంక్షేమాన్ని ప్రధాన అజెండాగా తీసుకుని తెలుగుదేశం పార్టీ పనిచేస్తోందని ఎమ్మెల్యే గళ్ళా మాధవి తెలిపారు. మహిళలకు ఆస్తిలో సమాన హక్కులు కల్పిస్తూ తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు నందమూరి తారక రామారావు మహిళా సమానత్వానికి నాంది పలికారని గుర్తు చేశారు. అదే విధంగా తొలిసారిగా మహిళలకు 33 శాసనసభ సీట్లు, 5 మంత్రి పదవులు ఇచ్చి రాజకీయాల్లో మహిళల ప్రాతినిధ్యాన్ని పెంచిన ఘనత ఎన్టీఆర్‌దని పేర్కొన్నారు. అనంతరం చంద్రబాబు నాయుడు పాలనలో మహిళలకు మరింత గౌరవం, అవకాశాలు కల్పించబడ్డాయని తెలిపారు. శాసనసభకు తొలి మహిళా స్పీకర్‌ను అందించిన ఘనత చంద్రబాబు నాయుడుకే దక్కుతుందని, ఎన్టీఆర్ మహిళా విశ్వవిద్యాలయాన్ని స్థాపించడంతో పాటు మహిళల కోసం ప్రత్యేకంగా 'రాష్ట్ర మహిళా కమిషన్' ఏర్పాటు చేసిన దూరదృష్టి నాయకుడు కూడా చంద్రబాబునాయుడు అని అన్నారు. మహిళా సాధికారత దిశగా భారతదేశంలోనే తొలిసారిగా మహిళా పార్లమెంటు సదస్సును నిర్వహించిన ఘనత కూడా చంద్రబాబునాయుడుకే దక్కుతుందని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. ఒకప్పుడు ఇంటికే, వంటింటికే పరిమితమైన తెలుగు మహిళను ప్రగతి బాట పట్టించి, దేశ ఆర్థిక వ్యవస్థలో కీలక భాగస్వాములుగా తీర్చిదిద్దడమే కాకుండా, మహిళల ఆత్మగౌరవం, సంక్షేమానికి ఎనలేని ప్రాధాన్యత ఇచ్చిన నాయకుడు నారా చంద్రబాబునాయుడుని కొనియాడారు. భవిష్యత్తులో కూడా తెలుగుదేశం పార్టీ మహిళల సంక్షేమం, హక్కులు, సాధికారత కోసం అంకితభావంతో పనిచేస్తుందని ఎమ్మెల్యే గళ్ళా మాధవి ఈ సందర్భంగా స్పష్టం చేశారు.

## 108 ఈఎంటీలకు ఉత్తమ సేవల పురస్కారాలు

◆గణతంత్ర దినోత్సవం సందర్భంగా కలెక్టర్లు, ప్రభుత్వ ప్రతినిధుల చేతుల మీదుగా అవార్డుల ప్రదానం

◆వరదలు, రోడ్డు ప్రమాదాల్లో విశేష సేవలకు గుర్తింపు



అమరావతి (చైతన్యరథం): 76వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 108 అత్యవసర వైద్య సేవలను నిర్వహిస్తున్న భవ్య హెల్త్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్ ఆధ్వర్యంలో పనిచేస్తున్న 108 ఈఎంటీ (ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్) ఉద్యోగులకు ఉత్తమ సేవల పురస్కారాలు ప్రదానం చేశారు. ఈ పురస్కారాలను సంబంధిత జిల్లాల జిల్లా కలెక్టర్లు, ప్రభుత్వ ప్రతినిధులు అధికారికంగా అందజేశారు. చిత్తూరు, విశాఖపట్నం, ఉభయ గోదావరి జిల్లాల్లో ఇటీవల సంభవించిన వరదల సమయంలో ప్రాణాలకు తెగించి ప్రజలకు సేవలందించిన ఈఎంటీలను ప్రత్యేకంగా సన్మానించారు. అలాగే కర్నూలు, విజయనగరం జిల్లాల్లో జరిగిన రోడ్డు ప్రమాదాల్లో వేగంగా స్పందించి బాధితుల ప్రాణాలు కాపాడినందుకు 108 సిబ్బందికి ఉత్తమ సేవల పురస్కారాలు అందజేశారు. వరద ప్రభావిత ప్రాంతాల్లో రహదారులు దెబ్బతిన్నప్పటికీ, నీట మునిగిన మార్గాల మధ్య కూడా 108 అంబులెన్స్ సేవలు నిరంతరంగా కొనసాగాయని అధికారులు ప్రశంసించారు. ప్రమాదకర పరిస్థితుల్లోనూ గర్భిణీలు, వృద్ధులు, గాయపడిన బాధితులను సురక్షితంగా ఆస్పత్రులకు తరలించడంలో ఈఎంటీ ఉద్యోగులు కీలక పాత్ర పోషించారని పేర్కొన్నారు.

ఈ సందర్భంగా భవ్య హెల్త్ సర్వీసెస్ ప్రతినిధులు మాట్లాడుతూ...108 సేవలు కేవలం ఉద్యోగం మాత్రమే కాదు అది ఒక మానవీయ బాధ్యత అని అన్నారు. అత్యవసర పరిస్థితుల్లో చూపిన ధైర్యం, సేవా నిబద్ధత, మానవత్వమే ఈ పురస్కారాలకు కారణమని తెలిపారు. భవిష్యత్తులో కూడా అత్యవసర వైద్య సేవలను మరింత సమర్థవంతంగా, వేగవంతంగా ప్రజలకు అందించేందుకు శిక్షణ, సాంకేతిక సదుపాయాలను మరింత బలోపేతం చేస్తామని భవ్య హెల్త్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్ స్పష్టం చేసింది. ప్రజల ప్రాణాలను కాపాడడమే 108 సేవల ప్రధాన లక్ష్యం అని వెల్లడించింది."ప్రతి కాల్ ఒక ప్రాణం" అనే భావనతో పనిచేస్తున్న ఈఎంటీ సిబ్బంది సేవా నిబద్ధతే ఈ పురస్కారాలకు కారణమని పేర్కొన్నారు. భవిష్యత్తులో కూడా ఆధునిక సాంకేతికత, నిరంతర శిక్షణతో 108 సేవలను మరింత బలోపేతం చేసి ప్రజలకు మరింత వేగవంతమైన సేవలు అందిస్తామని భవ్య హెల్త్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్ స్పష్టం చేసింది.

## దివిసీమ అభివృద్ధికి మరింత కృషి : మండలి

ఘంటసాల (చైతన్యరథం): దివిసీమ అభివృద్ధికి అహర్నిశలు శ్రమించిన గొప్ప వ్యక్తి మండలి వెంకటకృష్ణారావు అని ఏపీఎస్ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ల నారాయణ అన్నారు. ఘంటసాలలో తెదేపా సాంస్కృతిక విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దిరిశం బాల కోటయ్య ఆధ్వర్యంలో మండలి వెంకటకృష్ణారావు శత జయంతి మహోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా వెంకటకృష్ణారావు చిత్రపటానికి పలువురు నివాళులర్పించారు. కొనకళ్ల నారాయణ మాట్లాడుతూ.. ప్రజలకు వెంకటకృష్ణారావు చేసిన సామాజిక సేవలను కొనియాడారు. ఎమ్మెల్యే మండలి బుద్ధ ప్రసాద్ మాట్లాడుతూ.. తన తండ్రి వెంకటకృష్ణారావు అడుగుజాడల్లో నడుస్తూ దివిసీమ అభివృద్ధికి మరింతగా కృషి చేస్తానన్నారు.

# కూటమి ప్రభుత్వంలో విద్యా రంగానికి పెద్దపీట

## కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి వెల్లడి



కోవూరు, (చైతన్యరథం): విద్యార్థులను సంస్కారవంతులుగా తీర్చిదిద్దే ఉపాధ్యాయుల స్థానాన్ని కంప్యూటర్ లాంటి యంత్రాలు ఎన్ని వచ్చినా భర్తీ చేయలేవని కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి పేర్కొన్నారు. ఇందుకూరుపేట మండలం పల్లిపాడు గ్రామంలో సమగ్ర శిక్ష ఆధ్వర్యంలో 13 కోట్ల 50 లక్షల రూపాయల వ్యయంతో జిల్లా విద్యా శిక్షణ సంస్థ (డైట్) లో నూతన భవన నిర్మాణాలకు ఆమె శంఖుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి మాట్లాడుతూ ఉపాధ్యాయులకు శిక్షణ అందించే జిల్లా విద్యా శిక్షణ సంస్థ (డైట్) కోవూరు నియోజకవర్గంలో ఉండడం గర్వకారణం అన్నారు. కూటమి ప్రభుత్వంలో విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ తలపెట్టిన విద్యా సంస్కరణల నేపథ్యంలో 1990లో నిర్మించిన డైట్ కళాశాల శిథిలావస్థకు చేరిన కారణంగా నేడు పునర్నిర్మాణానికి శ్రీకారం చుట్టామన్నారు. పల్లిపాడులోని జిల్లా శిక్షణ సంస్థ ఎందరో గొప్ప ఉపాధ్యాయులను అందించిందని ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి గారు తెలిపారు.

శంకుస్థాపన చేసిన నూతన భవనంలో మారిన కాలానికి అనుగుణంగా డిజిటల్ క్లాస్ రూమ్స్, అత్యాధునిక లైబ్రరీ, శిక్షణ పొందే ఉపాధ్యాయులకు డార్ మెట్రిలు, బోధనా సిబ్బందికి స్టాఫ్ క్వార్టర్స్‌విశాలమైన సెమినార్ హాళ్లను ఏర్పాటు చేస్తున్నామన్నారు. ప్రస్తుతం సాంకేతికత విద్యార్థుల అరచేతుల్లోకి వచ్చేసిందని ఉపాధ్యాయులు ఇప్పుడు కేవలం పాఠ్యపుస్తకాల బోధనలకే పరిమితం కాకుండా సాంకేతికతను విద్యార్థులు సరైన మార్గంలో ఎలా వాడాలో నేర్పే 'మెంటార్స్' గా మారాల్సిన అవసరం ఉందన్నారు. ఇక్కడ శిక్షణ పొందిన గురువులు సమాజానికి మార్గం చూపే దిక్సూచిలా ఎదగాలని ఆమె ఆకాంక్షించారు.

అత్యున్నత నాణ్యత ప్రమాణాలతో ప్రభుత్వం నిర్దేశించిన గడువులోపు నిర్మాణ పనులు పూర్తిచేయాలని కాంటాక్టర్ మరియు ఇంజినీర్లకు సూచించారు. గ్రామీణ వాతావరణంలోప్రకృతి ఒడిలో వున్న పల్లిపాడు ఉపాధ్యాయ శిక్షణ కేంద్రంలో పచ్చదనం పెంచడంలో సిబ్బంది ప్రత్యేక శ్రద్ధ చూపాలని పేర్కొన్నారు. పల్లిపాడు వద్ద పెన్నానది పొర్లుకట్టలు బలోపేతం చేయాలని స్థానికుల నుంచి వినతి పత్రాలు స్వీకరించిన ఎమ్మెల్యే మాట్లాడుతూ సమస్యను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి పెన్నా పొర్లు కట్టల బలోపేతానికి కృషి చేస్తామన్నారు. డి ఇ ఒ ఆర్ బాలాజీ రావు, సమగ్ర శిక్ష అభియాన్ ఇ ఇ వెంకటరత్నం, సమగ్ర శిక్ష కో ఆర్డినేటర్ రవి, టిడిపి సీనియర్ నాయకులు కోడూరు కమలాకర్ రెడ్డి, పిఎల్ రావు, మీవీజు డైరెక్టర్ వీరేంద్ర నాయుడు, జిల్లా పరిషత్ వైస్ చైర్ పర్సన్ శ్రీహరికోట విజయలక్ష్మి, చాముండేశ్వరి ఆలయ ఛైర్మెన్ గుండ్ర కృష్ణారెడ్డి, డిస్ట్రిబ్యూటర్ కమిటీ వైస్ ఛైర్మెన్ దేవిరెడ్డి రవీందర్ రెడ్డిలతో పాటు డైట్ కళాశాల సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

## పట్టణ మహిళలకు ఉపాధి కల్పన



పుత్తూరు, (చైతన్యరథం): పట్టణ ప్రాంత మహిళల ఉపాధి పొందేలా ప్రభుత్వం ప్రోత్సహిస్తోంది... అక్షరాస్యులైన వారిని ఎంపిక చేసి: శిక్షణ ఇస్తున్నారు.. తద్వారా వారు కుటుంబానికి అండగా నిలిచేలా పుత్తూరు మున్సిపాలిటీ పరిధిలో ఇప్పటికే తర్ఫీదునిచ్చి డిజిటల్ లక్ష్మిలుగా ఎంపిక చేశారు. పుత్తూరు మున్సిపాలిటీ పరిధిలో డిజిటల్ లక్ష్మి పథకాన్ని అమలు చేస్తున్నారు. మెప్మా ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం కొనసాగుతోంది. ఇందులో భాగంగా 45 మందికి గాను ప్రస్తుతం 15 మందికి శిక్షణ అందించారు. వారు ఇంటి వద్ద నుంచే ప్రజలకు అవసరమైన 166 రకాల సేవలు అందిస్తారు.. చరవాణి రీఛార్జి, పాన్, ఆధార్ నవీకరణ, కరెంటు బిల్లుల వసూలు, బీమా చెల్లిస్తారు. ఆయా విభాగాలను బట్టి కమీషన్ రూపంలో వారికి ఆదాయం చేకూరుతుంది. ఎటొచ్చీ నెలకు కనిష్టంగా ఒక్కో డిబిలక్ష్మికి సరాసరి నెలకు రూ.30 వేల వరకు ఆదాయం సమకూర్చాలనేది ప్రభుత్వం సంకల్పం పుత్తూరు పురపాలిక సంఘంలో మొత్తం 1,194 పొదుపు సంఘాలు ఉండగా, 11,100 మంది వరకు సభ్యులు ఉన్నారు. కేవలం పురపాలక సంఘాల్లో ఆసక్తి ఉన్న పొదుపు మహిళలను మాత్రమే ఎంపిక చేశారు. ఇంకా ఆసక్తి, అర్హత ఉన్న వారెవరైనా ఉంటే దరఖాస్తు చేసుకోవాలని మెప్మా. అధికారులు సూచిస్తున్నారు. పట్టణంలో వారి కోసం వినియోగదారుల సేవా కేంద్రాన్ని త్వరలో ప్రారంభించనున్నారు. పురపాలక సంఘ కమిషనర్ సహకారంతో పుత్తూరులో సేవా కేంద్రం ఏర్పాటుకు చర్యలు చేపడుతున్నామని సిటీ మిషన్ మేనేజరు సునీత చెప్పారు.



# పార్టీ జెండా మోసిన కార్యకర్తల కష్టం నాకు తెలుసు

## ఆత్మీయ సమావేశంలో ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి

విడవలూరు, (చైతన్యరథం): నాటి ఎన్టీఆర్ నుంచి నేటి చంద్రబాబు లోకేష్ గార్ల వరకు సంక్షేమం, అభివృద్ధే తెలుగుదేశం పార్టీ విధానమని కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి అన్నారు. విడవలూరు మండల టీడీపీ ఆత్మీయ సమావేశానికి విచ్చేసిన ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డికి స్థానిక నాయకులు, కార్యకర్తలు అపూర్వ స్వాగతం పలికారు. ఈ సందర్భంగా టిడిపి వ్యవస్థాపక అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి ఎన్టీఆర్ విగ్రహానికి ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి ు పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి మాట్లాడుతూ పది మందికి సేవ చేయాలన్న ఉద్దేశంతోనే రాజకీయాలలోకి వచ్చినట్టు పేర్కొన్నారు. అభివృద్ధి ప్రదాత ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి గారి అడుగు జాడల్లో నడుస్తూ తాను ఎమ్మెల్యేగా గెలిచిన 20 నెలలో విడవలూరు మండలంలోని ప్రతి గ్రామంలో అభివృద్ధి పనులు చేశామన్నారు. నాయకులే కాదు ప్రజలు కూడా తమ వైపు వున్నారని విడవలూరు మండలంలో టీడీపీ నాయకులందరూ ఐకమత్యంగా ఉంటూ ఇక్కడ మరో పార్టీకి అవకాశం లేదు అన్నట్టుగా కలిసికట్టుగా వుండాలని సూచించారు. పది మందికి సేవ చేయాలన్న ఉద్దేశంతోనే పలువురు నాయకులు టీడీపీలో చేరారని కొత్త పాత నాయకులు పరస్పర సమన్వయంతో పని చేసి ప్రజలకు అండగా ఉండాలని దిశా నిర్దేశం చేశారు. నాయకుల మధ్య ఏమైనా స్వల్ప విభేదాలుంటే కలిసి కూర్చొని పరిష్కారించుకోవాలని కోరారు. తన విజయం కోసం పని చేసిన ప్రతి కార్యకర్త కూడా నాయకుడినని, కార్యకర్తలకు ఏ సమస్య వున్నా స్థానిక నాయకుల దృష్టికి తేవాలని తెలిపారు. అలా కానీ పక్షంలో నేరుగా తన వద్దకు రావచ్చని ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి గారు కార్యకర్తలను కోరారు. తెలుగుదేశం పార్టీకి కార్యకర్తలే పునాదులని పార్టీ జెండా మోసిన కార్యకర్తల కష్టం తనకు తెలుసన్న ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి గారి మాటలతో సమావేశానికి హాజరైన కార్యకర్తలు సంతోషంతో కేరింతలు కొట్టారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షులు ఏటూరి శ్రీహరి రెడ్డి, టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి చిముకుల కృష్ణ చైతన్య, టీడీపీ సీనియర్ నాయకులు విజయ భానురెడ్డి, టీడీపీ జిల్లా కార్యదర్శి బెజవాడ మల్లీశ్వరి, అడపాల శ్రీధర్ రెడ్డి, బెజవాడ గోవర్ధన్ రెడ్డి, బెజవాడ వంశీకృష్ణా రెడ్డి, పాశం శ్రీహరి రెడ్డి, ఐటిడిపి రాష్ట్ర కార్యదర్శి సత్యంరెడ్డి, పూండ్ల అచ్యుత్ రెడ్డిలతో పాటు మండల నాయకులు, యూనిట్, క్లస్టర్ మరియు బూత్ కమిటీ నాయకులు పాల్గొన్నారు.

## నెల్లూరు రూరల్ నియోజకవర్గంలో

# హోరెత్తిన యువగళం.. ప్రజాగళం ర్యాలీ

నెల్లూరు రూరల్, (చైతన్యరథం): నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి ఆదేశాలతో నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి ఆధ్వర్యంలో వేలాది మందితో ర్యాలీ జరిగింది. ముఖ్య అతిథులుగా నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, తెలుగుదేశం పార్టీ నెల్లూరు పార్లమెంటరీ అధ్యక్షుడు శాసనమండలి సభ్యులు బీద రవిచంద్ర, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఇన్లాండ్ వాటర్ వేస్ అథారిటీ బోర్డ్ ఛైర్మన్ జెడ్. శివప్రసాద్, నగర ఇన్చార్జ్ మేయర్ పోలుబోయిన రూప్ కుమార్ యాదవ్, యువనేత, తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, రాష్ట్ర మంత్రి నారా లోకేష్ యువగళం పాదయాత్ర ప్రారంభించి మూడు సంవత్సరాలయిన సందర్భంగా నెల్లూరు రూరల్ నియోజకవర్గంలో నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి ఆదేశాలతో తెలుగుదేశం పార్టీ నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి ఆధ్వర్యంలో యువగళం .. ప్రజాగళం ర్యాలీ నిర్వహించారు. రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి అందుబాటులో లేకున్నా, టిడిపి నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి ఇంత పెద్ద ర్యాలీని చేపట్టడం చాలా గొప్ప విషయమని నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి పేర్కొన్నారు. రాష్ట్ర మంత్రివర్యులు నారా లోకేష్ విదార్థులకు అత్యాధునిక విద్యా బోధన అందించేందుకు అన్ని విధాల ప్రయత్నాలు చేస్తున్నారన్నారు. అదేవిధంగా రాష్ట్రంలో భారీ పెట్టుబడులను ఆకర్షిస్తూ నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలను కల్పించేందుకు కృషి చేస్తున్నారన్నారన్నారు. నారా లోకేష్ యువగళం పాదయాత్ర భారతదేశ రాజకీయాలలో ఓ పెను సంచలనంగా అభివర్ణించారు. నెల్లూరు రూరల్ నియోజకవర్గంలో భారీ స్వాగతంతో ఊపందుకుందని గుర్తు చేశారు. అదే ఉత్సాహంతో యువగళం పాదయాత్ర విజయనగరం ముగింపు వరకు సాగిందన్నారు. టీడీపీ నెల్లూరు పార్లమెంటరీ అధ్యక్షులు, శాసనమండలి సభ్యులు బీద రవిచంద్ర మాట్లాడుతూ నారా లోకేష్ యువగళం పాదయాత్ర ఆంధ్రప్రదేశ్ రాజకీయాలకి ఒక గేమ్ చేంజర్. అన్నారు. యువగళం పాదయాత్ర ఈ రాష్ట్ర రాజకీయాలని సమూలంగా మార్చిందన్నారు. టీడీపీ నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి నారా లోకేష్ యువగళం పాదయాత్ర రాష్ట్రంలో 97 నియోజకవర్గాలలో సాగిందన్నారు. అందులో 90 నియోజకవర్గాలలో కూటమి ఎమ్మెల్యేలు విజయం సాధించారన్నారు. టిడిపి నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి అన్నీ తానై వ్యవహరించి నెల్లూరు రూరల్ నియోజకవర్గంలో యువగళం ప్రజాగళం ర్యాలీని పెద్ద ఎత్తున వేలాదిమందితో నిర్వహించడం అభినందనీయమని, కార్యక్రమంలో నన్ను భాగస్వాములుగా చేసినందుకు చాలా సంతోషంగా ఉందని నగర ఇంచార్జ్ మేయర్ పోలుబోయిన రూప్ కుమార్ యాదవ్ పేర్కొన్నారు. నారా లోకేష్ యువగళం పాదయాత్రను గుర్తు చేస్తూ మళ్ళీ నెల్లూరు రూరల్ లో యువగళం - ప్రజాగళం ర్యాలీనీ నిర్వహించడం సంతోషకరమన్నారు. రాష్ట్ర ఇన్లాండ్ వాటర్ వేస్ అథారిటీ బోర్డ్ ఛైర్మన్ జెడ్. శివప్రసాద్.పై కార్యక్రమంలో క్లస్టర్ ఇంచార్జ్ లు, కో క్లస్టర్ ఇంచార్జ్ లు, కార్పొరేటర్లు, టిడిపి డివిజన్ అధ్యక్షులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# దళితులంటే జగన్‌కు కడుపు మంట

## ధ్వజమెత్తిన మడకశిర ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు



మడకశిర, (చైతన్యరథం): జగన్మోహన్ రెడ్డికి దళితులంటే కడుపు మంట అని...దళితులంటే జగన్ దృష్టిలో చేతకానివారు, అసమర్థులు అనే విషయాన్ని తాజాగా మడకశిరలో వైసీపీ నేతలు, సాక్షి మీడియా బహిర్గతం చేసింది. దళితులంటే అణువణువునా విద్వేషభావజాలం నింపుకున్న జగన్ రెడ్డి తనకు 3 పదవులు రావడంతో తనలోని అక్కసును సాక్షి మీడియా, వైసీపీ నేతలతో వెళ్లగక్కించాడని మడకశిర శాసనసభ్యులు, టీటీడీ పాలకమండలి సభ్యులు మరియు శ్రీసత్యసాయిజిల్లా తెలుగుదేశంపార్టీ అధ్యక్షులు ఎం.ఎస్.రాజు నిప్పులు చెరిగారు. మడకశిరలో లేని సమస్యను ఉన్నట్లుగా...దళితుడినైన నన్ను ప్రజలకు దూరం చేయాలనే కుట్రతో...కేవలం 2నిమిషాల వీడియో కోసం జగన్ రెడ్డి డైరెక్షన్ లో సాక్షి మీడియా, వైసీపీ నేతలు చేసిన దుర్మార్గపు చర్యలను తీవ్రంగా ఖండిస్తున్నాని ఎం.ఎస్.రాజు అన్నారు. మడకశిరలోని క్యాంపు కార్యాలయంలో బుధవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో రాజు మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు దళితుడినైన తనను ఎమ్మెల్యేను చేశారు. టీటీడీ బోర్డు సభ్యుడిగా నిలబెట్టారు. శ్రీసత్యసాయిజిల్లా తెలుగుదేశంపార్టీ అధ్యక్షులుగా నియమించారు. దళితుడినైన నన్ను నమ్మి...నామీద ఉన్న నమ్మకంతో నా భుజస్కంధాలపై పార్టీని, వెంకటేశ్వరస్వామి సేవను, మడకశిర నియోజకవర్గాన్ని పెట్టారు. దళితులంటే అసహ్యాభావజాలం ఉన్న నువ్వు...దళితులంటే చేతకానివారు, అసమర్థులు అనే చిన్నచూపు ఉన్న నువ్వు నేడు నాకు 3 పదవులు ఇచ్చారని నీ ఛానల్ లో విషం కక్కి నీ నిజ స్వరూపాన్ని మరోసారి బయటపెట్టావు. దళితుల పట్ల నీకున్న విద్వేష భావజాలాన్ని మరోసారి బయటపెట్టి నీ అసలైన స్వభావాన్ని నిరూపించావు. నీ ఐదేళ్ల పాలనలో వందలాదిమంది దళితుల ప్రాణాలు నీ పార్టీ రాక్షసుల చేతిలో బలి అయితే ఒక్క ఘటన మీద కూడా నువ్వు నోరె మెదపలేదు అంటే అప్పుడే దళితులంటే నీకు ఎంత చిన్నచూపో రాష్ట్రానికి, ముఖ్యంగా దళితులకు అర్థమైందన్నారు. మడకశిరకు నేను ఎమ్మెల్యే అయిన 18నెలల కాలంలో సుదీర్ఘ నీటి సమస్యను దశల వారీగా పరిష్కరించేందుకు 216 బోర్లు నేను ఇప్పటి వరకు ఏర్పాటు చేశానన్నారు. నీ ఐదేళ్ల పాలనలో మడకశిరకు నువ్వు ఏం చేశావో చెప్పే దమ్ము నీకుందా జగన్ రెడ్డి? అసలు మడకశిర ఎక్కడుందో, దాని నైసర్గిక స్వరూపం ఎలా ఉంటుందో నీకు కొంచెం అయినా అవగాహన ఉందా జగన్? బెంగళూరు, తాడేపల్లి ప్యాలెస్ లలో దాక్కునే నీలాంటి పిల్లికి ఇవన్నీ ఎలా తెలుస్తాయి? విలాసవంతమైన ప్యాలెస్ లలో కూర్చుని దళిత ఎమ్మెల్యేలపై విషం చిమ్మడమే నీ నైజం అని నిరూపించావని ధ్వజమెత్తారు. ఈ 18నెలల పాలనలో నేను మడకశిరకు ఏం చేశానో చెప్పడానికి నేను బహిరంగ చర్చకు సిద్ధం. నీ ఐదేళ్ల పాలనలో నువ్వు మా మడకశిరకు ఏం చేశావో చెప్పే దమ్ము నీకు, నీ పార్టీ నాయకులకు, నీ నీలిమీడియా సాక్షికి ఉందా? దమ్ముంటే బహిరంగ చర్చకు రాగలరా? అని సవాలు విసిరారు.



# టీడీపీతోనే మహిళా సాధికారత

## మహిళా ఆర్పీలు, అనిమేటర్లతో కీలక సమావేశాలు

పెనుకొండ, (చైతన్యరథం): పెనుకొండ పట్టణంలో మహిళా సాధికారత దిశగా మహిళా ఆర్పీలు, అనిమేటర్లతో కీలక సమావేశాలు విజయవంతంగా జరిగాయి. ఈ సమావేశాలు పెనుకొండ శాసనసభ్యులు, మంత్రి సవితమ్మ సూచనల మేరకు నిర్వహించారు. ఈ సందర్భంగా పెనుకొండ పట్టణంలోని తెలుగుదేశం పార్టీ పట్టణ కార్యాలయంలో (అన్నా క్యాంటీన్ కార్యాలయం సమీపంలో) మహిళా ఆర్పీలతో సమావేశం, వెలుగు కార్యాలయంలో మహిళా అనిమేటర్లతో ప్రత్యేక సమావేశంనిర్వహించారు. ఈ సమావేశాల్లో స్థానిక నాయకులు, మహిళా సంఘాల నాయకులు, మహిళా ఆర్పీలు పాల్గొని మహిళల అభివృద్ధి, స్వయం ఉపాధి అవకాశాలు, ప్రభుత్వ పథకాల అమలు, మహిళల ఆర్థిక స్వావలంబన వంటి అంశాలపై విస్తృతంగా చర్చించారు. ఈ కార్యక్రమంలో మంత్రి సవిత భర్త వెంకటేశ్వరరావు పాల్గొని, పెనుకొండ పట్టణంలోని మహిళా ఆర్పీలకు ట్యాబ్‌లను పంపిణీ చేశారు. ఇది మహిళలు సాంకేతికంగా మరింత బలోపేతం కావడానికి దోహదపడుతుందని నాయకులు పేర్కొన్నారు. మహిళలు ఆర్థికంగా, సామాజికంగా బలపడాలనే లక్ష్యంతో ఇలాంటి సమావేశాలు ఎంతో ఉపయోగకరమని, అలాగే జనాభాలో సగభాగంగా ఉన్న మహిళలకు సూపర్ సిక్స్ పథకాల అమలు ద్వారా మరియు వార్డు స్థాయి నుంచి సర్పంచ్, ఎంపీ వరకు అనేక రాజకీయ అవకాశాలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. కేవలం పదవులకే పరిమితం కాకుండా, సామాజిక మార్పులో చురుకైన భాగస్వాములుగా నిలవాలని మహిళలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మహిళా అధ్యక్షురాలు రమణమ్మ, చంద్రకాంతమ్మ, టిడిపి పట్టణ కన్వీనర్ శ్రీరాములు, మాజీ జెడ్పిటిసి నారాయణస్వామి, రాజు,డ్వాక్రా రామాంజనేయులు, సాయి ప్రసాద్, లక్ష్మీదేవమ్మ, పట్టణ మహిళా కార్యకర్తలు, నాయకురాళ్లు పాల్గొన్నారు.



# టీడీపీతోనే పేదలకు సంక్షేమ ఫలాలు

## ఆళ్లగడ్డ ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ



ఆళ్లగడ్డ, (చైతన్యరథం): పట్టణంలోని ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ కార్యాలయంలో ఏర్పాటు చేసిన గ్రీవెన్స్ కార్యక్రమంలో అధిక సంఖ్యలో అర్జీదారులు పాల్గొన్నారు. ఆళ్లగడ్డ మండల పరిధిలోని ప్రజలు 100 కు పైగా అర్జీలు ఇవ్వడం జరిగిందని, ముఖ్యంగా ఉండడానికి ఇల్లు, వృద్ధాప్య పెన్షన్, వికలాంగుల పెన్షన్ పెంపు, రెవెన్యూ సమస్యలు, సీసీ రోడ్లు డ్రైనేజ్ వంటి సమస్యలు ఎన్నో తమ దృష్టికి రావడం జరిగిందని తెలిపిన ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ వెల్లడించారు. ప్రజలు ఇచ్చిన అర్జీలకు సంబంధించిన అధికారులతో అక్కడే మాట్లాడి సమస్యలన్నీ త్వరగా పూర్తిచేయాలని అధికారులను ఆదేశించారు. ఆళ్లగడ్డ మండలంలో ఏ సమస్యలు లేకుండా ప్రతి ఒక సమస్యను పరిష్కరించి ఆళ్లగడ్డ అభివృద్ధికి ఎల్లవేళలా అండగా ఉంటామని తెలిపారు. ఆళ్లగడ్డ తాలూకాలో శ్రీకృష్ణదేవరాయల జయంతి సందర్భంగా నిన్న చెప్పినట్టుగా రుద్రవరం, చాగలమర్రి, ఆళ్లగడ్డ ఏరియాలో కాపు భవన్ కు సంబంధించి అర్జి పెట్టుకోవడం జరిగిందన్నారు. కచ్చితంగా భవనాలకు సంబంధించి అధికారులతో మాట్లాడి తక్షణమే భవనాలు కట్టే చేర్యలు తీసుకుంటారని తెలిపారు.

## రెండోసారి ఎమ్మెల్యేగా ఎన్నికై

# గుంతకల్లు చరిత్ర తిరగరాస్తా



గుంతకల్లు, (చైతన్యరథం): గుంతకల్ మండలం ఉన్న నల్లగొండ గ్రామం నుండి నల్లదాసరిపల్లి గ్రామానికి కొత్తగా కోటి 50 లక్షల రూపాయలతో నిర్మించిన బిటి రోడ్డు ప్రారంభించిన గుంతకల్ శాసనసభ్యులు గుమ్మనూరు జయరాం, గుంతకల్ మండల ఇన్చార్జ్ గుమ్మనూరు నారాయణస్వామి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నల్లగొండ నల్ల దాసరపల్లి గ్రామాల ఎన్నో ఏండ్ల కళ ఈ తారు రోడ్డు. ఆరోజు కేవలం 30 రోజుల్లోనే కర్నూల్‌లోని ఆలూరు నుండి గుంతకల్ కి ఎమ్మెల్యే టికెట్ తీసుకువచ్చిన సమయంలో మీ అందరికీ ఇచ్చిన హామీ ప్రకారం మాటను నిలబెట్టుకుంటూ కేవలం సంవత్సరం నర కాలంలో రోడ్డును పూర్తిచేసి ప్రారంభించినందుకు చాలా ఆనందంగా ఉందన్నారు. స్థానిక ఎన్నికల్లో ఎంపీటీసీ జెడ్పీటీసీ సర్పంచ్ ఎన్నికలలో అన్ని స్థానాలు సాధించుకుని మన నియోజకవర్గాన్ని అభివృద్ధి బాటలో నడుపుకుందాం. ముఖ్యంగా ఏడు చెరువుల కు నీరు అందించే మాటను కట్టుబడి ఉన్నాను, ఖచ్చితంగా 2026 లోనే నీరు అందించి గుంతకల్ నియోజకవర్గ చరిత్రను తిరగరాసి రెండోసారి ఎమ్మెల్యేగా మీ అందరి బలంతో గెలుపొందుతాను. 2024 ఎన్నికల్లో భారీ మెజారిటీతో 164 సీట్లతో గెలుపొందిన కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలు సూపర్ సిక్స్ సూపర్ హిట్ చేయడంతో పాటు సంక్షేమాన్ని అభివృద్ధిని సమానంగా అందిస్తుంది. సంక్షేమంలో భాగంగా వృద్ధులకు వితంతువులకు 4000 పింఛన్ వికలాంగులకు 6000 మంచానికి పరిమితం ఉన్న వారికి 15000 డయాలసిస్ పేషెంట్లకు పదివేల రూపాయలు అందిస్తుంది. దీపం టు పథకంతో సంవత్సరానికి మూడు ఉచిత సిలిండర్లు,మహిళల కోసం రాష్ట్రం అంతా ఉచిత బస్సు ప్రయాణం. పెట్టుబడి సాయంగా రైతులకు అన్నదాత సుఖీభవ పథకం ద్వారా సంవత్సరానికి 20 వేల రూపాయలు ఆర్థిక సహాయం. ఇప్పటికే రెండు విడతలు 14 వేల రూపాయలు నేరుగా రైతుల ఖాతాలో జమ చేయడం జరిగింది మూడో విడత ఫిబ్రవరిలో 6000 కూడా జమవుతాయన్నారు.

# 25 కోట్ల మందికి పేదరికం నుంచి విముక్తి

## పార్లమెంటు సమావేశాల్లో రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము



పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలు ప్రారంభం అయ్యాయి. ఉభయ సభలను ఉద్దేశించి రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము ప్రసంగించారు. ఎన్డీఏ పదేళ్ల పాలనలో 25 కోట్ల మందికి పేదరికం నుంచి విముక్తి కల్పించినట్లు తెలిపారు. 100 కోట్లకు పైగా గ్యాస్ కనెక్షన్లు అందించామని ఆయుష్మాన్ భారత్ ద్వారా కోట్ల మందికి వైద్య సేవలు అందిస్తున్నామన్నారు. వికసిత్ భారత్‌లో రైతులకు ప్రథమ ప్రాధాన్యం ఇచ్చామన్నారు. వ్యవసాయ మౌలిక సదుపాయాలను మెరుగుపరుస్తున్నట్లు పేర్కొన్నారు. గ్రామీణ ఉపాధి కల్పన కోసం జీ రామ్ జీ చట్టాన్ని తీసుకువచ్చామన్నారు. వెనుకబడిన వర్గాల సంక్షేమమే ప్రభుత్వ ప్రథమ ప్రాధాన్యమని వెల్లడించారు. ఆత్మనిర్భర్ భారత్ సాధన కోసం కేంద్ర ప్రభుత్వం కృషి చేస్తోందని రాష్ట్రపతి పేర్కొన్నారు. భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని దేశం సంస్కరణల పథంలో దూసుకెళ్తోందన్నారు. పీఎల్ ఐ పథకం కింద పారిశ్రామికోత్పత్తిని ప్రోత్సహిస్తున్నట్లు తెలిపారు. ఎలక్ట్రానిక్ ఉత్పత్తుల్లో గణనీయమైన ప్రగతి సాధించామన్నారు. సముద్ర వ్యాపారాన్ని మరింత పెంచేందుకు ప్రణాళికలు రచిస్తున్నట్లు వెల్లడించారు. గతేడాది నిర్వహించిన ఆపరేషన్ సింధూర్ ద్వారా భారత సైన్యం మన సత్తాను ప్రపంచానికి చాటి చెప్పిందన్నారు. భారత్పై దాడి చేస్తే ఏం జరుగుతుందో ప్రపంచం మొత్తం చూసిందన్నారు. ఈ ఆపరేషన్ తర్వాత డిఫెన్స్ ఎగుమతులు రికార్డు స్థాయిలో పెరిగినట్లు వెల్లడించారు.



# జమ్మూకశ్మీర్‌లో మంచు విలయం

## రంగంలోకి రెస్క్యూ బందాలు

జమ్మూకశ్మీర్లో గత కొన్ని రోజులుగా మంచు కురుస్తుండటంతో భారీగా మంచు చరియలు విరిగిపడ్డాయి. ఈ ఘటనకు సంబంధించి ఇప్పటివరకు ఎలాంటి ప్రాణనష్టం లేదని అధికారులు పేర్కొన్నారు. దీనికి సంబంధించిన దృశ్యాలు నెట్టింట వైరల్ అవుతున్నాయి. గండేర్బల్ జిల్లాలోని సోనామార్గ్ మంగళవారం రాత్రి ఈ ఘటన జరిగింది. పలు ఇళ్ల, రిసార్టు, వాహనాలను మంచు కప్పేసింది. ఘటన తీవ్రత ఎక్కువగా ఉన్న నేపథ్యంలో రెస్క్యూ సిబ్బంది, స్థానిక అధికారులు అక్కడికి చేరుకొని.. సహాయక చర్యలు ప్రారంభించారు. అయితే, ఇప్పటివరకు ఎలాంటి ప్రాణనష్టం లేదని అధికారులు వెల్లడించారు. మంగళవారం కాశ్మీర్ అంతటా మంచు తీవ్రంగా కురిసిన క్రమంలో.. అధికారులు జమ్మూ-శ్రీనగర్ జాతీయరహదారిని మూసివేశారు. శ్రీనగర్ విమానాశ్రయంలో పలు విమానాలను రద్దు చేశారు. దీంతో అనేకమంది పర్యాటకులు అక్కడే చిక్కుకుపోయారు.

# ఇది మీ విశ్వసనీయ ప్రభుత్వం

## మహారాష్ట్ర డీసీఎం అజిత్ పవార్ ఆఖరి మాటలు



విమాన ప్రమాదంలో మహారాష్ట్ర ఉప ముఖ్యమంత్రి అజిత్ పవార్ ప్రాణాలు కోల్పోయిన వేళ చివరిసారిగా ఆయన చేసిన సోషల్ మీడియా పోస్టు వైరల్గా మారింది. ఇటీవల రాష్ట్ర మంత్రివర్గ సమావేశంలో తీసుకున్న నిర్ణయాలను ప్రమాదం జరగడానికి కొన్ని గంటల ముందు అజిత్ పవార్ మహారాష్ట్ర ప్రజలకు సోషల్ మీడియా వేదికగా తెలిపారు. మంత్రివర్గ సమావేశంలో భాగంగా 'మీ విశ్వసనీయ ప్రభుత్వం' తీసుకున్న పలు ముఖ్యమైన నిర్ణయాలు అని పేర్కొంటూ, రాష్ట్రంలో వృత్తి శిక్షణా సంస్థలను ఏర్పాటుచేయడం, కాంట్రాక్టర్ల చెల్లింపు వ్యవస్థల్లో మార్పులు చేయడం, ప్రైవేటు కంపెనీలకు కేటాయించిన ప్రభుత్వ భూమి లీజు కాలాల పొడిగింపు వంటి విషయాలను వెల్లడించారు. త్వరలో ముంబయి, పుణె సహా పలు నగరాల్లో మున్సిపల్ ఎన్నికలు నిర్వహించనున్న నేపథ్యంలో సీఎం దేవేంద్ర ఫడణవీస్ నేతృత్వంలోని రాష్ట్ర మంత్రివర్గం తీసుకున్న నిర్ణయాలను అజిత్ పవార్ వెల్లడించారు. తన సోదరుడు, మహారాష్ట్ర డిప్యూటీ సీఎం అజిత్ పవార్ అకాల మరణంతో తాను తీవ్ర దిగ్భ్రాంతికి గురయ్యానని ఎన్సీపీ (ఎస్పీ) ఎంపీ సుప్రియా సూలే పేర్కొన్నారు. ప్రమాదం వార్త తెలిసిన వెంటనే అజిత్ సతీమణి సునేత్ర, కుమారుడు పార్థ్ కలిసి మృతదేహాన్ని తరలించిన ఆసుపత్రికి వెళ్లారు.

## ఫిబ్రవరిలో తమిళనాడులో
## కేంద్ర ఎన్నికల బృందం పర్యటన

శాసనసభ ఎన్నికలు దృష్ట్యా ఫిబ్రవరిలో కేంద్ర ఎన్నికల బృందం తమిళనాడుకు రానుంది. తమిళనాడు శాసనసభకు ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో అందుకు సంబంధించిన సన్నాహాలను కేంద్ర ఎన్నికల సంఘం చేపట్టింది. రాష్ట్రానికి ఓటర్ల తుది జాబితా ఫిబ్రవరి 17న విడుదల కానుంది. ఆ తర్వాత కేంద్ర ప్రధాన ఎన్నికల కమిషనర్ నేతృత్వంలోని బృందం రాష్ట్రానికి విచ్చేయనుంది. శాసనసభ ఎన్నికలు జరగనున్న రాష్ట్రాలకు ఈ బృందం వెళ్లి 2 రోజులపాటు అక్కడి సన్నాహాలను పరిశీలించడం ఆనవాయితీ. ఈ మేరకు చెన్నై రానున్న బృందం గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులు, జిల్లా ఎన్నికల అధికారులు, జిల్లా ఎస్పీలు, ఆదాయపన్నుశాఖ, బ్యాంకులు అధికారులు, ఈడీ అధికారులు తదితరులతో సమాలోచన నిర్వహించనుంది. దానికి ముందుగా ఎన్నికల కమిషన్ డిప్యూటీ కమిషనర్లు రాష్ట్రానికి రానున్నారు.

# విజిబులిటీ లేకే విమాన ప్రమాదం

## కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు

మహారాష్ట్ర ఉప ముఖ్యమంత్రి అజిత్ పవార్ ప్రయాణిస్తున్న విమానం ప్రమాదానికి గురైన ఘటనపై పౌర విమానయానశాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు స్పందించారు. ప్రాథమిక సమాచారం మేరకు ప్రమాద సమయంలో బారామతి ఎయిర్పోర్టులో విజిబులిటీ చాలా తక్కువగా ఉన్నట్లు తేలిందన్నారు. రన్‌వే కనిపిస్తుందా? లేదా అని పైలట్లను బారామతి ఏటీసీ అధికారులు అడిగారని, కనిపించడం లేదనే సమాధానం వచ్చిందన్నారు. దాంతో విమానం గాల్లో కొంతసేపు చక్కర్లు కొట్టినట్లు కేంద్ర మంత్రి వివరించారు.రెండోసారి ల్యాండింగుకు ప్రయత్నించే సమయంలో రన్‌వే కనిపిస్తుందా అని ఏటీసీ అడిగినప్పుడు పైలట్లు సానుకూలంగా స్పందించారని తెలిసిందన్నారు. దీంతో ల్యాండింగ్ కోసం ఏటీసీ క్లియరెన్స్ ఇచ్చిందని, ఆ వెంటనే విమానం కూలిపోయిందని వివరించారు. ఈ ఘటనపై మరింత సమాచారం కోసం చూస్తున్నామని, దీనిపై పారదర్శకంగా పూర్తిస్థాయి దర్యాప్తు చేపడతామని అన్నారు. ఇందుకోసం ఇప్పటికే డీజీసీఏ, ఏఏఐబీ (ఎయిర్క్రాఫ్ట్ యాక్సిడెంట్ ఇన్వెస్టిగేషన్ బ్యూరో) బృందాలు పుణె చేరుకున్నాయని కేంద్ర మంత్రి వెల్లడించారు.



# మహారాష్ట్రలో మహావిషాదం

## విమాన ప్రమాదంలో ఉపముఖ్యమంత్రి అజిత్‌పవార్ దుర్మరణం





మహారాష్ట్రలో విషాదం చోటు చేసుకుంది. విమాన ప్రమాదంలో ఉపముఖ్యమంత్రి అజిత్ పవార్ దుర్మరణం చెందారు. బుధవారం ఉదయం ఆయన ప్రయాణిస్తున్న విమానం బారామతిలో కుప్పకూలింది. ఈ దుర్ఘటనలో పవార్ (66)తో పాటు పలుగురు ప్రాణాలు కోల్పోయారు. జిల్లా పరిషత్ ఎన్నికల ప్రచారం నిమిత్తం "ముంబై నుంచి బారామతి వెత్తుండగా ఉదయం 8.45 గంటల ప్రాంతంలో ఈ ఘటన చోటు చేసుకుంది. విమానంలో సమస్య తలెత్తి, ఎమర్జెన్స్ ల్యాండింగ్ సమయంలో విమానం అదుపు తప్పి కూలిపోయింది. వెంటనే భారీగా మంటలు చెలరేగాయి. ప్రమాద తీవ్రతకు విమానం రెండు ముక్కలైనట్లు తెలుస్తోంది. విమాన ప్రమాదంపై డీజీసీఏ స్పందించింది. విమానంలో ఎవరూ బతికి లేరని వెల్లడించింది. అజిత్ పవార్‌తో పాటు ముంబయి పీఎస్‌వో వదీప్ జాదవ్, కెప్టెన్ సుమిత్ కపూర్, కెప్టెన్ శాంభవి పాఠక్, ఫ్లైట్ అటెండెంట్ పింకీ మాలి మరణించినట్లు తెలిపింది.అజిత్ పవార్ 1959 జులై 22న జన్మించారు. ఆయన తండ్రి అనంతరావు పవార్.. సీనియర్ రాజకీయ నాయకుడు, మహారాష్ట్ర మాజీ సీఎం శరద్ పవార్‌కు సోదరుడు. బాబాయి శరద్ పవార్ అడుగుజాడల్లో రాజకీయాల్లోకి అడుగుపెట్టిన అజిత్ పవార్ 1982లో తొలిసారి కోఆపరేటివ్ షుగర్ ఫ్యాక్టరీ బోర్డుకు ఎన్నికయ్యారు. ఆ తర్వాత 16 ఏళ్ల పాటు పుణె జిల్లా సెంట్రల్ కోఆపరేటివ్ బ్యాంక్ చైర్మన్‌గా వ్యవహరించారు. 1991లో తొలిసారి బారామతి పార్లమెంటరీ నియోజకవర్గం నుంచి లోకసభకు ఎన్నికయ్యారు. అనంతరం బాబాయి శరద్ పవార్ కోసం ఆ సీటును త్యాగం చేసి, రాష్ట్ర రాజకీయాల్లోకి వచ్చారు. 1991 ఉప ఎన్నికల్లో బారామతి అసెంబ్లీ స్థానం నుంచి గెలుపొందారు. ఈ నియోజకవర్గం నుంచి ఎనిమిది సార్లు మహారాష్ట్ర ఎమ్మెల్యేగా విజయం సాధించారు. ప్రస్తుతం సీఎం దేవేంద్ర ఫడణవీస్ నేతృత్వంలోని మహాయుతి ప్రభుత్వంలో ఉప ముఖ్యమంత్రిగా పనిచేస్తున్నారు. అజిత్ పవార్‌కు భార్య, ఇద్దరు కుమారులు ఉన్నారు. భార్య సునేత్ర పవార్ రాజ్యసభ ఎంపీగా వ్యవహరిస్తున్నారు.

# తనపై యుద్ధానికి తానే నిధులిస్తున్న ఈయూ

## భారత్-ఈయూ వాణిజ్య ఒప్పందంపై అమెరికా



వాషింగ్టన్: భారత్-యూరోపియన్ యూనియన్ (ఈయూ) స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందంపై అమెరికా స్పందించింది. భారత్‌తో వాణిజ్య ఒప్పందం చేసుకున్న ఈయూ.. ఐరోపా దేశాలపై రష్యా చేస్తున్న యుద్ధానికి తానే స్వయంగా నిధులు సమకూ రుస్తున్నట్టు అయిందని అమెరికా ఆర్థిక మంత్రి స్కాట్ బెసెంట్ హెచ్చరించారు. "రష్యా నుంచి చమురు కొనుగోలు చేస్తుందని భారత్?పై 25% సుంకాలు విధించాం ఇప్పుడేం జరిగిందో చూడండి. భారత్‌తో వాణిజ్య ఒప్పందంపై ఈయూ సంతకం చేసింది. రష్యా నుంచి భారత్?కు తొలుత చమురు వెళుతోంది. అక్కడి రిఫైనరీల్లో శుద్ధి చేసిన తర్వాత వచ్చే చమురు ఉత్పత్తు లను ఐరోపా వాసులు కొనుగోలు చేస్తారు. తమపై యుద్ధానికే వాళ్లే నిధులు ఇస్తున్నారు" అని స్కాట్ బెసెంట్ పేర్కొన్నారు. అయితే, రష్యా-ఉక్రెయిన్ సమస్య విషయంలో ఐరోపా దేశాలతో పోలిస్తే అమెరికానే ఎన్నో త్యాగాలు చేసిందని బెసెంట్ వెల్లడించారు. అమెరికా అధ్యక్షుడు ట్రంప్ నాయకత్వంలోనే రష్యా-ఉక్రెయిన్ యుద్ధానికి తెరపడుతుందని స్పష్టం చేశారు.

# ల్యాండింగ్ గేర్ లేకుండానే..

### దిగిన నాసా విమానం




అమెరికా అంతరిక్ష పరిశోధన సంస్థ 'నాసా'కు చెందిన ఓ రీసెర్చ్ విమానం మంటల్లో చిక్కుకుంది. ల్యాండింగ్ గేర్ లేకుండానే హ్యూస్టన్ విమానాశ్రయంలో ల్యాండ్ అయింది. దీంతో భారీగా మంటలు చెలరేగాయి. ఈ ఘటనకు సంబంధించిన వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ఈ ప్రమాదం నుంచి సిబ్బంది అందరూ సురక్షితంగా బయటపడ్డారు. ఈ ఘటనపై దర్యాప్తునకు ఆదేశించినట్టు నాసా వెల్లడించింది. నాసాకు చెందిన రీసెర్చ్ విమానం ల్యాండ్ గేర్‌లో సాంకేతిక సమస్య తలెత్తింది. దీంతో ఆ విమానాన్ని హ్యూస్టన్‌లోని ఎల్లింగ్టన్ విమానాశ్రయంలో అత్యవసర ల్యాండింగ్ చేశారు. ల్యాండింగ్ సమయంలో ఆ విమానం రన్‌వేపై ఒక వైపునకు వంగిపోయింది. దాంతో విమానం వెనుక భాగం నుంచి మంటలు చెలరేగాయి. విమానాశ్రయంలోని రెస్క్యూ సిబ్బంది వెంటనే స్పందించి మంట లను అదుపులోకి తీసుకొచ్చారు. విమానం కాక్‌పిట్‌లో ఉన్న పైలెట్‌ను రెస్క్యూ సిబ్బంది కాపాడారు. ఈ ఘటనపై నాసా స్పందించింది. ల్యాండింగ్ సమయంలో తమ విమానం ప్రమదా నికి గురైనట్టు ధ్రువీకరించింది. ఈ ప్రమాదం నుంచి సిబ్బంది అందరూ సురక్షితంగా బయటపడ్డారని పేర్కొంది. ఈ ఘటనపై దర్యాప్తునకు ఆదేశించినట్టు వెల్లడించింది.

# ఆ విషయంలో వెనక్కి తగ్గేదేలే

### కెనడా పీఎం మార్క్ కార్నీ



అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, కెనడా ప్రధాని మార్క్ కార్నీ మధ్య మాటల యుద్ధం నడుస్తోంది. దావోస్ మీటింగ్‌లో ట్రంప్.. కెనడాపై వంద శాతం దిగుమతి సుంకాలను విధిస్తానని హెచ్చరించిన సంగతి తెలిసిందే. అప్పటినుంచి ట్రంప్, కార్నీ మధ్య వాణిజ్యపరమైన ఉద్రిక్తతలు మరింత పెరిగిపోయాయి. కార్నీ.. దావోస్ ప్రకటనలో చేసిన వ్యాఖ్యలు ఉపసంహరించు కున్నట్లు అమెరికా ట్రెజరీ కార్యదర్శి స్కాట్ బెస్సెంట్ ఒక న్యూస్ ఛానల్ ద్వారా వెల్లడించినట్టు తెలుస్తోంది. అయితే ఈ విషయంపై కెనడా ప్రధాన మంత్రి తీవ్రంగా స్పందించారు. జనవరి 27న ఒట్టావాలో విలేకరుల సమావేశంలో కార్నీ మాట్లాడుతూ.. 'ట్రంప్‌తో జరిగిన ఫోన్ కాల్‌లో ఉక్రెయిన్, వెనెజువెలా, ఆర్కిటిక్ భద్రత, కెనడా - చైనా వాణిజ్య ఒప్పందం వంటి అంశాల గురించి చర్చించాం. మా దేశ వ్యూహం, చైనాతో స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం గురించి మాట్లాడుకున్నాం. నేను దావోస్‌లో ఏం చెప్పానో దానికే కట్టుబడి ఉన్నాను. ఇదే విషయాన్ని ఆయనకు(ట్రంప్) స్పష్టం చేశాను' అని అన్నారు. కాగా.. స్విట్జర్లాండ్‌లోని దావోస్‌లో జరిగిన ప్రపంచ ఆర్థిక వేదికను ఉద్దేశించి కార్నీ 'ప్రధాన శక్తుల ఒత్తిడి ఎదుర్కోవడానికి ప్రపంచంలోని అన్ని శక్తులు ఏకం కావాలన్నారు. అప్పటి నుంచి ట్రంప్ - కార్నీల మధ్య మాటల యుద్ధం నడుస్తోంది.

# ఇరాన్ దిశగా యుద్ధనౌకలు

## మరోసారి ట్రంప్ హెచ్చరికలు



అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఇరాన్‌కు మరోసారి హెచ్చరికలు చేశారు. మరిన్ని యుద్ధనౌకలు ఆ దేశం దిశగా కదులుతున్నాయని పేర్కొన్నారు. వాటిని వినియోగించే అవసరం రాకూడదని తాను ఆశిస్తున్నట్లు తెలిపారు. ఇప్పటికే యూఎస్కు చెందిన విమాన వాహకనౌక యూఎస్ఎస్ అబ్రహం లింకన్ పశ్చిమాసియాకు చేరుకొన్న సంగతి తెలిసిందే. ఈ క్రమంలో మరిన్ని యుద్ధనౌకల గురించి ట్రంప్ చేసిన వ్యాఖ్యలు ఉద్రిక్తతలను మరింత పెంచాయి. 'ప్రస్తుతం మరో అందమైన యుద్ధనౌక ఇరాన్ వైపు ప్రయాణిస్తోంది. వారు ఒక ఒప్పందం చేసుకుంటారని ఆశిస్తున్నాం. ఇప్పటికే వారు దాన్ని చేసుకోవాల్సి ఉంది. అయితే అందుకు వారు సిద్ధంగా ఉన్నారని నాకు తెలుసు. వాళ్ళు నాకు చాలాసార్లు ఫోన్ చేశారు' అని ట్రంప్ అన్నారు. అదనపు వైమానిక రక్షణ వ్యవస్థలను ఈ ప్రాంతానికి తరలిస్తున్నట్లు అమెరికా అధికారి ఒకరు తెలిపారు. ఇరాన్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఆందోళనలు జరుగుతున్న సంగతి తెలిసిందే. ఈ సందర్భంగా జరిగిన ఘర్షణల్లో వేల మంది ప్రాణాలు కోల్పోయారు. దీనిపై ట్రంప్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ క్రమంలో అబ్రహం లింకన్ వాహక నౌకతో సహా పలు యుద్ధ నౌకలను పశ్చిమాసియాలో మోహరించారు. దీంతో ఇరాన్పై యూఎస్ ఏ క్షణాన దాడి చేస్తుందోనన్న భయాందోళనలు నెలకొన్నాయి.

# ఒక డాలర్‌కు 15 లక్షల రియాల్స్

## ఇరాన్‌లో అమెరికా భయం..
## హెచ్చరిస్తూ వెలసిన బిల్ బోర్డ్



ఒకవైపు అమెరికా దాడి చేస్తుందనే భయాలు, మరోవైపు ఆర్థికపరమైన ఆంక్షలతో ఇరాన్ ఉక్కిరిబిక్కిరి అవుతోంది. ఈ పరిణామాలతో పాటు అంతర్గత సంక్షోభం కూడా చల్లారడం లేదు. దీంతో ఇరాన్ కరెన్సీ మరోసారి పతనమైంది. డాలర్?తో పోల్చుకుంటే సరికొత్త కనిష్టానికి దిగజారింది. డాలర్?తో పోల్చుకుంటే రియాల్ కరెన్సీ విలువ ఏకంగా 15 లక్షలకు పడిపోయింది. అంటే ఒక్క డాలర్‌కు 15 లక్షల రియాల్స్. ఇది చరిత్రలోనే అత్యంత కనిష్టం. 2015లో అమెరికా, ఇరాన్ అణు ఒప్పందం చేసుకున్నాయి. అప్పటికి ఒక డాలర్‌కు 32 వేల రియాల్స్ ఉండేవి. అప్పట్నుంచి క్రమంగా పతనమవుతున్న రియాల్.. ట్రంప్ రెండో సారి అమెరికా అధ్యక్షుడు అయిన తర్వాత వేగంగా పడిపోతూ వస్తోంది. మరోవైపు ఇరాన్‌పై అమెరికా ఏ క్షణాన దాడి చేస్తోందో అనే భయం ఆ దేశంలో నెలకొంది. యూఎస్ విమాన వాహక నౌక యూఎస్ఎస్ అబ్రహం లింకన్ పశ్చిమాసియాకు చేరుకుంది. అలాగే పలు ఫైటర్ జెట్లు, మిలిటరీ కార్గో విమానాలను కూడా పశ్చిమా సియాకు అమెరికా తరలించనున్నట్టు కథనాలు వస్తున్నాయి. అమెరికా దాడి చేస్తుందనే ఊహాగానాల నడుమ ఇరాన్ కూడా హెచ్చరికలు జారీ చేస్తోంది. తమపై దాడి చేస్తే తగిన మూల్యం చెల్లించక తప్పదని అమెరికాను హెచ్చరిస్తూ ఇరాన్ రాజధాని టెహ్రాన్‌లో బిల్‌బోర్డ్‌లు కనిపిస్తున్నాయి. అమెరికా దాడికి దిగితే తాము కూడా గట్టిగా ప్రతిస్పందిస్తామని ఇరాన్ నాయకులు ప్రకటనలు జారీ చేస్తున్నారు. ఈ నేపథ్యంలో ఏ క్షణాన ఏం జరుగుతుందో అని పశ్చిమాసియాలో ఇతర దేశాలు కూడా అప్రమత్తంగా వ్యవహరిస్తున్నాయి.

# హెచ్1బీ వీసాల జారీ నిలిపివేయాలి

### టెక్సాస్ గవర్నర్ గ్రెగ్ అబాట్ కీలక నిర్ణయం




హెచ్1బీ వీసాల జారీపై అమెరికాలోని టెక్సాస్ గవర్నర్ గ్రెగ్ అబాట్ కీలక నిర్ణయం తీసుకున్నారు. కొత్త హెచ్-1బీ వీసా దర ఖాస్తులను వెంటనే నిలిపివేయాలని రాష్ట్రంలోని విశ్వవిద్యాలయా లు, రాష్ట్ర ఏజెన్సీలకు ఆదేశాలు జారీ చేశారు. 2027 మే 31 వరకు ఇది అమల్లో ఉంటుందని పేర్కొన్నారు. హెచ్-1బీ వీసా కార్యక్రమం దుర్వినియోగం అవుతోందని అబాట్ ఆరోపించారు. అమెరికన్ ఉద్యోగాలు దేశ కార్మికులకే దక్కాలని ఆయన వ్యాఖ్యానించారు. 'హెచ్-1బీ వీసా కార్యక్రమం దుర్వినియోగం అయ్యిందని ఇటీవల నివేదికలు అందాయి. అమెరికన్ ఉద్యోగా లు.. దేశ ప్రజలకే వెళు _న్నాయని నిర్ధారించుకునేందుకు దీనిపై సమీక్ష జరగనుంది. ఈ క్రమంలో కొత్త వీసా పిటిషన్లను వెంటనే నిలిపివేయాలని రాష్ట్ర ఏజెన్సీలను ఆదేశిస్తున్నా' అని అబాట్ ఏజెన్సీలకు రాసిన లేఖలో పేర్కొన్నారు. టెక్సాస్ కార్మికులు, ఉద్యోగుల ప్రయోజనం కోసం రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ పనిచేయాలని అబాట్ పిలుపునిచ్చారు. ముఖ్యంగా పన్ను చెల్లింపుదారులతో కూడిన ఉద్యోగ నియామకాల్లో రాష్ట్రం ఆదర్శంగా నిలవాలన్నారు. ఈ సందర్భంగా అర్హత కలిగిన అమెరికన్ కార్మికులను నియ మించుకునే అవకాశం ఉన్నప్పటికీ.. విదేశీ ఉద్యోగులను నియ మించుకుని కొందరు ఈ వీసా కార్యక్రమాన్ని దుర్వినియోగం చేశారని అబాట్ ఆరోపించారు. కొన్ని సందర్భాల్లో అమెరికన్ కార్మికులను తొలగించి మరీ తక్కువ వేతనాలు తీసుకునే హెచ్-1బీ ఉద్యోగులను యజమానులు నియమించుకున్నారని పేర్కొ న్నారు. కాలిఫోర్నియా తర్వాత అమెరికాలో అత్యధిక హెచ్-1బీ హోల్డర్లు ఉన్న రాష్ట్రం టెక్సాస్. యూఎస్ సిటిజన్ షిప్ అండ్ ఇమిగ్రేషన్ సర్వీసెస్ డేటా ప్రకారం.. 2025లో 6,100 మంది యజమానుల వద్ద ఉద్యోగం చేసేందుకు 40 వేల మందికి పైగా హెచ్ -1బీ వీసాలు మంజూరయ్యాయి. టెక్సాస్ ప్రభుత్వ విశ్వవిద్యాలయాల్లో దాదాపు 1200 మంది పనిచేస్తున్నారు.

# నాలుగో టీ20లో కివీస్ ఘన విజయం







విశాఖపట్నం: న్యూజిలాండ్‌తో జరిగిన నాలుగో టీ20 మ్యాచ్‌లో భారత్ 50 పరుగుల తేడాతో ఓటమి పాలైంది. 216 పరుగుల లక్ష్యంతో బ్యాటింగ్‌కు దిగిన టీమ్ ఇండియా.. 18.4 ఓవర్లలో 165 పరుగులకు ఆలౌట్ అయింది. శివమ్ దూబె (65; 23 బంతుల్లో 3 ఫోర్లు, 7 సిక్సులు) ఒక్కడే పోరాడగా.. రింకు సింగ్ (39; 30 బంతుల్లో 3 ఫోర్లు, 2 సిక్సులు), సంజు శాంసన్ (24; 15 బంతుల్లో 3 ఫోర్లు, 1 సిక్స్) ఫర్వాలేదనిపించారు. అభిషేక్ శర్మ డకౌటవ్వగా.. సూర్యకుమార్ యాదవ్ (8), హార్దిక్ పాండ్య (2) నిరాశపర్చారు. కివీస్ బౌలర్లలో మిచెల్ శాంట్నర్ 3, జాకబ్ డఫీ 2, ఇష్ సోధి 2, మ్యాట్ హెన్రీ, జాక్ ఫౌక్స్ చెరో వికెట్ పడగొట్టారు. సిరీస్లో చివరి మ్యాచ్ శనివారం (జనవరి 31) తిరువనంతపురంలో జరగనుంది. తొలి మూడు మ్యాచ్ భారత్ గెలిచిన సంగతి తెలిసిందే.

**దూబె మెరిసినా...**

లక్ష్యఛేదనకు దిగిన భారత్.. తొలి రెండు ఓవర్ల లోనే అభిషేక్, సూర్యకుమార్ వికెట్లను కోల్పోయింది. ఈ దశలో రింకు, శాంసన్ దూకుడుగా ఆడటంతో భారత్ పవర్ ప్లే ముగిసేసరికి 53/2తో నిలిచింది. అయితే, స్వల్ప వ్యవధిలో శాంసన్.. తర్వాత వచ్చిన హార్దిక్ పెవిలియన్ చేరారు. కాసేపటికే రింకు కూడా ఔట్ కావడంతో భారత్ 82/5తో కష్టాల్లో పడింది. ఈ క్రమంలో శివమ్ దూబె ఒక్కసారిగా చెలరేగిపోయాడు. ఇష్ సోధి వేసిన 12 ఓవర్లో మూడు సిక్సులు, రెండు ఫోర్లు బాదేశాడు. తర్వాత రెండు సిక్సు కొట్టి 15 బంతుల్లోనే అర్ధ శతకం పూర్తి చేసుకున్నాడు. హెన్రీ వేసిన 15 ఓవర్లో సిక్స్, ఫోర్ కొట్టిన దూబె.. అదే ఓవర్లో చివరి బంతికి రనౌటయ్యాడు. స్ట్రైకింగ్‌లో ఉన్న హర్షిత్ బంతిని బలంగా బాదాడు. బౌలర్ చేతికి తగిలిన బంతి నాన్ స్ట్రైకర్ ఎండ్లో స్టంప్సు తాకింది. అప్పటికే హర్షిత్ క్రీజులోంచి బయటికి రావడంతో దూబె రనౌట్గా వెనుదిరిగాడు. దీంతో భారత్ ఓటమి ఖాయమైపోయింది. టాస్ ఓడి తొలుత బ్యాటింగ్ చేసిన కివీస్ నిర్ణీత 20 ఓవర్లలో 7 వికెట్ల నష్టానికి 215 పరుగులు చేసింది. ఓపెనర్లు టిమ్ సిఫెర్ట్ (62, 36 బంతుల్లో 7 ఫోర్లు, 3 సిక్సులు), డెవాన్ కాన్వే (44; 23 బంతుల్లో 4 ఫోర్లు, 3 సిక్స్ లు) అదరగొట్టారు. ఈ జోడీ తొలి వికెట్‌కు 100 పరుగులు భాగస్వామ్యం నెలకొల్పింది. డారిల్ మిచెల్ (39; 18 బంతుల్లో 2 ఫోర్లు, 3 సిక్సులు) చివర్లో దూకుడుగా ఆడాడు. గ్లెన్ ఫిలిప్స్ (24), జాక్ ఫోక్స్ (13), మిచెల్ శాంట్నర్ (11) పరుగులు చేశారు. భారత బౌలర్లలో కుల్దీప్ యాదవ్ 2, అర్ష్దీప్ సింగ్ 2, బుమ్రా, రవి బిష్ణోయ్ ఒక్కో వికెట్ తీశారు.

# బ్రాడ్‌కాస్టింగ్ పాలసీలో మార్పులు

**రోహిత్, కోహ్లీల ఎఫెక్ట్... మారనున్న నిబంధనలు!**



టీమిండియా స్టార్ బ్యాటర్లు రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ గురించి ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. వీరిద్దరికీ భారీగా ఫ్యాన్ ఫాలోయింగ్ ఉంది. అందుకే మ్యాచులతో సంబంధం లేకుండా వీరిని చూసేందుకే చాలా మంది మైదానాలకు వస్తుంటారు. ఇది ఇలా ఉంటే.. తాజాగా రోహిత్, కోహ్లీ దెబ్బకు బీసీసీఐ.. ఓ నిబంధనను మార్చనుందని సమాచారం. సెంట్రల్ కాంట్రాక్ట్ పొందిన భారత క్రికెటర్లు కచ్చితంగా దేశవాళీల్లో పాల్గొనాలనే నిబంధన బీసీసీఐ తీసుకొచ్చిన సంగతి తెలిసిందే. దీంతో అంత ర్జాతీయ మ్యాచ్‌లు లేనప్పుడు స్టార్ క్రికెటర్లు సైతం దేశవాళీల్లో పాల్గొంటున్నారు. గతేడాది విరాట్ కోహ్లీ ఢిల్లీ వేదికగా రంజీ ట్రోఫీ మ్యాచ్ ఆడాడు. దీంతో అరుణ్ జైట్లీ స్టేడియం అభిమాను లతో నిండిపోయింది. అలాగే తాజాగా విజయ్ హజారే ట్రోఫీ నేపథ్యంలో జైపూర్‌లో ముంబై తరపున రోహిత్ శర్మ ఆడిన మ్యాచులకు పెద్దసంఖ్యలో అభిమానులు మైదానానికి వచ్చారు. అయితే రో-కో పాల్గొన్న మ్యాచ్‌ల లైవ్ లేకపోవడంతో అభిమానులు నిరాశకు గురయ్యారు. సోషల్ మీడియా వేదికగా తమ ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. దీంతో బీసీసీఐ బ్రాడ్‌కాస్టింగ్ పాలసీలో మార్పులు తెచ్చే దిశగా అడుగు వేస్తున్నట్లు సమాచారం. ఈ విషయం గురించి బీసీసీఐ సెక్రటరీ దేవ్‌జిత్ సైకియా ఓ స్పోర్ట్స్ మ్యాగజైన్‌తో మాట్లాడారు. 'ఇంటర్నేషనల్ మ్యాచులు ఆడే క్రికెటర్లు దేశవాళీ మ్యాచుల్లో కూడా ఆడుతున్నారు. ఇది ఇటీవలి కాలంలో వచ్చిన అతిపెద్ద మార్పు. దీంతో దేశవాళీ మ్యాచులకు ఆదరణ బాగా పెరిగింది. అయితే ఇదే సమయంలో మాకు అభిమానుల నుంచి కొన్ని ప్రశ్నలు ఎదురయ్యాయి. మ్యాచ్‌లు ఎక్కడ ప్రసారమవుతున్నాయి, ఆ మ్యాచ్‌లు ఎందుకు లైవ్ ఇవ్వడం లేదు అని అభిమానులు అడుగుతున్నారు. అయితే బీసీసీఐ ప్రస్తుతం 100 దేశవాళీ మ్యాచ్‌లను మాత్రమే ప్రత్యక్ష ప్రసారం చేస్తోంది. కానీ త్వరలోనే ఆ పాలసీని మార్చనున్నాం. స్టార్ క్రికెటర్లు ఆడుతున్నందున.. లైవ్ మ్యాచ్‌ల సంఖ్యను పెంచేందుకు కసరత్తు చేస్తున్నాం' అని దేవజిత్ సైకియా వెల్లడించారు.

# జెమీమా రోడ్రిగ్స్‌కు బిగ్‌షాక్

భారత మహిళా జట్టు స్టార్ ప్లేయర్, ఢిల్లీ క్యాపిటల్స్ కెప్టెన్ జెమీమా రోడ్రిగ్స్‌కు చేదు అనుభవాలు ఎదురవుతున్నాయి. డబ్ల్యూ పీఎల్-2026 డీసీ జట్టు సారథిగా ప్రమోషన్ పొందిన జెమీమా.. కెప్టెన్‌గా ఆకట్టుకోలేకపోతోంది. ఇప్పటికే ఈ టీమిండియా స్టార్ సారథ్యంలో వరుస పరాజయాలు చవిచూసిన ఢిల్లీ జట్టు.. తాజాగా మంగళవారం గుజరాత్ జెయింట్స్‌తో జరిగిన మ్యాచ్‌లోనూ స్వల్ప పరుగుల తేడాతో ఓటమిపాలైంది. ఫలితంగా ఇప్పటికి ఏడు మ్యాచ్‌లు పూర్తి చేసుకున్న ఢిల్లీ ఖాతాలో నాలుగో పరాజయం నమోదైంది. గుజరాత్ చేతిలో ఓటమితో షాక్‌లో ఉన్న ఢిల్లీ క్యాపిటల్స్ కెప్టెన్ జెమీమా రోడ్రిగ్స్‌కు మరో బిగ్‌షాక్ తగిలింది. స్లో ఓవర్ కారణంగా ఆమెకు జరిమానా పడింది. గుజరాత్‌తో మ్యాచ్‌లో నిర్ణీత సమయంలో ఓవర్ల కోటా పూర్తి చేయనందున జెమీమాకు రూ.12 లక్షల జరిమానా పడింది. ఈ విషయాన్ని డబ్ల్యూపీఎల్ అధికారిక ప్రకటన విడుదల చేసింది.

'వడోదర వేదికగా మంగళవారం గుజరాత్ జెయింట్స్‌తో మ్యాచ్‌లో స్లో ఓవర్ కారణంగా ఢిల్లీ క్యాపిటల్స్ కెప్టెన్ జెమీమా రోడ్రిగ్స్‌కు జరిమానా విధించడమైనది. ఈ సీజన్‌లో ఆమె స్లో ఓవర్ రేట్ మెయింటెన్ చేయడం ఇదే తొలిసారి. కావున డబ్ల్యూపీఎల్ నిబంధనల ప్రకారం రూ.12 లక్షల జరిమానాతో సరిపెట్టాము' అని డబ్ల్యూపీఎల్ యాజమాన్యం పేర్కొంది. ప్రపంచ కప్-2025 సెమీ ఫైనల్‌లో ఆస్ట్రేలియాతో జరిగిన మ్యాచులో జెమీమా (127 పరుగులు) అద్భుతమైన బ్యాటింగ్‌తో ఓవర్ నైట్ స్టార్ అయింది. ఇంకా చెప్పాలంటే.. ఆ మ్యాచుతోనే జెమీమా గురించి ప్రపంచానికి బాగా తెలిసింది. ప్రపంచ కప్‌లో వచ్చిన ఫేమ్‌తో ఆమెకు డబ్ల్యూపీఎల్‌లో ప్రమోషన్ వచ్చింది. ఢిల్లీ కెప్టెన్‌గా బాధ్యతలు తీసుకున్నారు. ఈ సీజన్‌లో ఢిల్లీకి కప్ అందించాలని జెమీమా



భావించింది. అయితే అందుకు భిన్నం గా ఢిల్లీ ఓటములు చవిచూస్తుంది. ప్రస్తుతం పాయింట్స్ పట్టికలో డీసీ నాలుగో స్థానంలో ఉంది. తన చివరి మ్యాచ్ యూపీ వారియర్స్‌తో ఫిబ్రవరి 1న తలపడనుంది.

## టీ20 ర్యాంకింగ్స్..
## సత్తాచాటిన భారత ఆటగాళ్లు



అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్(ఐసీసీ) బుధవారం టీ20 ర్యాంకింగ్స్‌ను ప్రకటించింది. తాజాగా ర్యాంకింగ్స్‌లో భారత ఆటగాళ్లు సత్తాచాటారు. ముఖ్యంగా బ్యాటర్లు భారీగా తమ ర్యాంకులను మెరుగుపర్చుకున్నారు. న్యూజిలాండ్ టీ20 సిరీస్‌లో తొలి మూడు టీ20ల్లో అద్భుత ప్రదర్శనలు చేసిన టీమిండియా కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ ఏకంగా ఐదు స్థానాలు మెరుగు పర్చుకొని 12వ స్థానం నుంచి ఏకంగా 7వ స్థానంలోకి దూసు కొచ్చాడు. ప్రస్తుతం సూర్య 717 రేటింగ్ పాయింట్లతో ఏడో స్థానంలో నిలిచాడు. టీమిండియా విధ్వంసకర బ్యాటర్ అభిషేక్ శర్మ చాలా కాలం నుంచి అగ్రస్థానంలోనే కొనసాగుతున్న సంగతి తెలిసిందే. తాజాగా ర్యాంకింగ్స్‌లో తన రేటింగ్ పాయింట్లను మరింత పెంచుకున్నాడు. ప్రస్తుతం 929 రేటింగ్ పాయింట్లతో అగ్రస్థానంలో కొనసాగుతున్నాడు. మిగతా భారత బ్యాటర్ల విషయానికి వస్తే స్టార్ ఆల్ రౌండర్ హార్దిక్ పాండ్యా 53, శివమ్? దూబే 59, రింకూ సింగ్ 68 స్థానాల్లో ఉన్నారు. గాయం? కారణంగా న్యూజిలాండ్ సిరీస్‌కు దూరంగా ఉన్నా తిలక్ వర్మ తన మూడో స్థానాన్ని కాపాడుకున్నాడు. ఇక భారత బౌలర్ల విషయానికి వస్తే వరుణ్ చక్రవర్తి టాప్ ప్లేసులోనే కొనసాగుతున్నాడు. స్టార్ పేసర్ జస్ప్రీత్ బుమ్రా 4 స్థానాలు ఎగబాకి 13కు, రవి బిష్ణోయ్? 13 స్థానాలు ఎగబాకి 19కి, హార్దిక్ పాండ్యా 18 స్థానాలు ఎగబాకి 59వ స్థానానికి చేరారు. మిగతా భారత బౌలర్లలో అర్షదీప్ సింగ్ 16, కుల్దీప్ యాదవ్ 25 స్థానాల్లో కొనసా గుతున్నారు. ఇక ఆల్‌రౌండర్ల విషయానికొస్తే.. భారత ఆటగాళ్లు హార్దిక్ పాండ్యా, శివమ్ దూబే ఒకటి, 6 స్థానాలు మెరుగు పర్చుకుని 3, 12 స్థానాలకు ఎగబాకారు. సికందర్‌రజా, సైమ్ అయూబ్ టాప్-2 ప్లేసుల్లో కొనసాగుతున్నారు.

చైతన్య రథం సినిమా

గురువారం 29 జనవరి 2026

# సక్సెస్ వేటలో విలక్షణ డైరెక్టర్లు

టాలీవుడ్‌లో హిట్ ఫ్రాంచైజీ చిత్రాలతో తనకంటూ ఓ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నాడు దర్శకుడు శైలేష్ కొలను. పూర్తి క్రైమ్ అండ్ థ్రిల్లర్ సబ్జెక్టులను తనదైన రీతిలో ఎంగేజింగ్‌గా బాక్సాఫీస్ దగ్గర సాలిడ్ హిట్స్ అందుకున్నాడు. ఇక 'హిట్-3' చిత్రంతో బాక్సాఫీస్ దగ్గర బ్లాక్?బస్టర్ హిట్‌ను చూశాడు ఈ డైరెక్టర్. అయితే, బ్యాక్ టు బ్యాక్ క్రైమ్ థ్రిల్లర్ చిత్రాలను రూపొందించిన ఈ డైరెక్టర్ ఇప్పుడు తన రూటు మార్చేందుకు నిర్ణయించుకున్నాడు. తన నెక్స్ట్ చిత్రం కోసం తన జోనర్ మార్చుతున్నట్లు ఆయన హింట్ ఇచ్చాడు. ఇక తాను రొమాంటిక్ కథను ప్రేక్షకులకు వివరించేందుకు సిద్ధమవుతున్నట్లు తెలిపాడు. దీంతో శైలేష్ కొలను ఒక్కసారిగా క్రైమ్ థ్రిల్లర్ జోనర్ వదిలి ఎలాంటి ప్రేమకథను వినిపిస్తాడా అని అందరూ ఆసక్తిగా చూస్తున్నారు. ఇక తన నెక్స్ట్ చిత్రానికి సంబంధించిన మరిన్ని వివరాలను త్వరలో వెల్లడించేందుకు ఈ క్రేజీ డైరెక్టర్ రెడీ అవుతున్నాడు.





# రియల్ హీరోగా పవన్ కళ్యాణ్

## సమాజహితం కోరి రూ. కోట్లు కాదనుకున్న డీసీఎం

పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ అంటే కేవలం రీల్ హీరో మాత్రమే కాదు.. రియల్ హీరో అని చాలా సార్లు ప్రూవ్ చేశారు. అయితే, ఆయన తన నైతిక విలువలతో మరోసారి అందరినీ ఆకట్టుకున్నారు. లక్షలాది మంది యువతకు ఆదర్శంగా నిలిచే ఆయన, సమాజ హితం కోసం తీసుకున్న ఒక నిర్ణయం ఇప్పుడు సినీ సర్కిల్స్?లో హాట్ టాపిక్‌గా మారింది. ఇటీవల ఒక ప్రముఖ పొగాకు కంపెనీ తమ బ్రాండ్ ప్రకటన కోసం పవన్ కళ్యాణ్?కు ఏకంగా రూ. 40 కోట్ల భారీ ఆఫర్‌ను ఇచ్చింది. అయితే, యువత ఆరోగ్యంపై చెడు ప్రభావం చూపే పొగాకు, సిగరెట్ వంటి హానికర ఉత్పత్తులను తాను ఎట్టి పరిస్థితుల్లోనూ ప్రమోట్ చేయనని ఆయన ఆ ఆఫర్?ను ఏమాత్రం ఆలోచించకుండా వెంటనే రిజెక్ట్ చేశారు. డబ్బు కంటే విలువలే ముఖ్యమని చాటిచెప్పిన పవన్ నిర్ణయంపై సోషల్ మీడియాలో ప్రశంసల వర్షం కురుస్తోంది. తమ హీరో కోట్లు ఇచ్చినా తప్పుడు పనులు చేయరంటూ అభిమానులు గర్వంగా చెప్పుకుంటున్నారు. ఈ ఒక్క పనితో పవన్ తన అభిమానుల్లో మరోసారి రియల్ హీరోగా మారిపోయారు.




# విశ్వంభరకు వెనకా, ముందా!

## మూహూర్తపు వలలో చిక్కుకున్న రామచరణ్ పెద్ది

ప్రస్తుతం మన టాలీవుడ్ లో పలు బిగ్గెస్ట్ ప్రాజెక్ట్ ల తాలూకా రిలీజ్ డేట్‌లు ఎలా మారుతున్నాయో చూస్తూనే ఉన్నాం. ఎప్పుడో అనౌన్స్ చేసిన ఈ సినిమాలు కూడా ఇప్పుడు సకాలానికి వచ్చే పరిస్థితులు లేవు. ఇందులో మెగా పవర్‌స్టార్ రామ్ చరణ్ హీరోగా ఇప్పుడు నటిస్తున్న చిత్రం పెద్ది కూడా ఒకటి. ఈ సినిమా మార్చ్ నుంచి మే, ఇప్పుడు మే నుంచి దసరా సీజన్ అంటూ పుకార్లు షికార్లు చేస్తున్నాయి. ఒకవేళ ఈ సినిమా మే నెల నుంచి కూడా తప్పుకుంటే మాత్రం ఆ టైం లో మెగాస్టార్ 'విశ్వంభరకి మంచి స్కోప్ ఉండొచ్చు. పైగా మే నెలలోనే మెగాస్టార్ నుంచి పలు భారీ హిట్ చిత్రాలు కూడా ఉన్నాయి. సో సెంటిమెంట్ ప్రకారం కూడా విశ్వంభర మే నెల రిలీజ్ కి పాజిటివ్ అయ్యే ఛాన్స్ ఉంది. కానీ ప్రస్తుతం ఈ సినిమా వీఎఫ్ ఎక్స్ అవుట్ పుట్ పైనే అందరి కళ్ళు ఉన్నాయి. మేకర్స్ అయ్యితే ఎక్కడా కాంప్రమైజ్ కాకుండా బెస్ట్ క్వాలిటీ అందించే పనిలో ఉన్నారు. సో విశ్వంభర మే రిలీజ్ ని ఆక్యుపై చేస్తుందా లేదా అనేది వేచి చూడాల్సిందే.




# భక్తిమార్గంలో క్రేజీ హీరోలు

## ఇరుముడి, రణబాలి సినిమాల ఫస్ట్ లుక్ పోస్టర్స్ కి మంచి రెస్పాన్స్

మన తెలుగు సినిమా నుంచి కూడా చాలా తక్కువ మంది హీరోలు తమ స్పేస్ ని దాటి అప్పుడపుడు మంచి ప్రయోగాలు కూడా చేస్తూ ఉంటారు. అది తాము ఎంచుకునే స్క్రిప్ట్ పరంగా కానీ ఆయా చిత్రాలకి తమ లుక్స్ పరంగా కానీ ఆడియెన్స్‌లో మంచి థ్రిల్స్ చేస్తూ ఉండడం జరుగుతూ ఉంటుంది. ఇలా లేటెస్ట్ గా ఇద్దరు హీరోస్ మన టాలీవుడ్ నుంచి ఫ్యాన్స్ కి మంచి ఫీస్ట్ ఇచ్చారు. మాస్ మహారాజ రవితేజ అలాగే సెన్సేషనల్ స్టార్ విజయ్ దేవర కొండలు నటిస్తున్న తమ చిత్రాలు ఇరుముడి, రణబాలి సినిమాల ఫస్ట్ లుక్ పోస్టర్స్ కి మంచి రెస్పాన్స్ ఇప్పుడు నమోదు అవుతోంది. పైగా రెండు సినిమాల పోస్టర్స్ లో కూడా ఇద్దరు స్టార్స్ డివోషన్ మోడ్ లో కనిపిస్తూ ఉండడం విశేషం.అంతే కాకుండా రణబాలి లుక్ కి అయితే మన స్టార్స్ అందరి వెర్షన్ లోనూ ఏఐతో ఫోటోలు చేసేస్తున్నారు. ఇందులో మాస్ మహారాజ్ లుక్ కూడా ఉంది. ఇలా మన స్టార్స్ నుంచి ఏకకాలంలో వచ్చిన రెండు పోస్టర్స్ కి కూడా సాలిడ్ రెస్పాన్స్ రావడం అనేది విశేషం. ఇక ఇరుముడి చిత్రాన్ని శివ నిర్వాణ తెరకెక్కిస్తుండగా రణబాలి బాధ్యతలు దర్శకుడు రాహుల్ అందుకున్నాడు.

# శృతిహాసన్‌కు పుట్టిన రోజు కానుక

## 'ఆకాశంలో ఒక తార' కొత్త పోస్టర్ విడుదల




మలయాళ హీరో దుల్కర్ సల్మాన్ నటిస్తున్న లేటెస్ట్ చిత్రం 'ఆకాశంలో ఒక తార' ఇప్పటికే ప్రేక్షకుల్లో సాలిడ్ అంచనాలు క్రియేట్ చేసింది. ఈ సినిమాను దర్శకుడు పవన్ సాదినేని డైరెక్ట్ చేస్తుండగా వైవిధ్యమైన కథతో ఈ చిత్రాన్ని రూపొందిస్తున్నారు. ఇక ఈ సినిమా నుంచి ఇప్పటికే రిలీజ్ అయిన పోస్టర్స్ ఈ సినిమాపై మంచి బజ్ క్రియేట్ చేశాయి. ఈ సినిమాలో దుల్కర్ సల్మాన్ సరసన కొత్త హీరోయిన్ సాత్విక వీరవల్లి పరిచయం అవుతోంది. అయితే, ఈ సినిమాలో స్టార్ బ్యూటీ శ్రుతి హాసన్ కూడా ఓ కీలక పాత్రలో నటిస్తోంది. బుధవారం శ్రుతి పుట్టినరోజు కానుకగా ఆమెకు సంబంధించిన పోస్టర్‌తో ఈ సినిమాలో ఆమె నటిస్తుందనే విషయాన్ని మేకర్స్ రివీల్ చేశారు. ఈ సినిమాలో ఆమె బోల్డ్ పాత్రలో నటిస్తున్నట్లు తెలుస్తోంది. ఇక ఈ సినిమాకు జీవీ ప్రకాష్ కుమార్ సంగీతం అందిస్తుండగా, స్వప్న సినిమాస్, గీతా ఆర్ట్స్ బ్యానర్లు సంయుక్తంగా ఈ చిత్రాన్ని ప్రొడ్యూస్ చేస్తున్నాయి. దీంతో ఈ సినిమాలో ఇంకా ఎలాంటి సర్‌ప్రైజ్‌లు ఉన్నాయా అని అందరూ ఆసక్తిగా చూస్తున్నారు.

# ఓటీటీలోకి అన్నగారు వస్తారు




కోలీవుడ్ స్టార్ నటుడు కార్తీ హీరోగా నటించిన లేటెస్ట్ చిత్రమే 'వా వాథియర్'. దీనినే తెలుగులో 'అన్నగారు వస్తారు'గా కూడా డబ్బింగ్ చేశారు. కానీ తెలుగులో ఈ చిత్రం రిలీజ్ కాలేదు. అయితే కేవలం 14 రోజుల్లోనే నేరుగా అమెజాన్ ప్రైమ్ వీడియో ఓటిటిలోనే తెలుగులో వచ్చేసిన ఈ సినిమా ఎలా ఉందో సమీక్షలో.... సరిగ్గా సీనియర్ ఎన్టీఆర్ కన్నుమూసిన సమయంలోనే రాము రామారావు (కార్తీ) తాత (కిరణ్ రాజ్) కూడా పుడతాడు. దీనితో ఎన్టీఆర్ కి వీరాభిమాని అయ్యిన తన తాత (రాజ్ కిరణ్) అన్నగారే మళ్ళీ పుట్టారు అని తన మనవడిని ఎన్టీఆర్ లానే పెంచడం మొదలు పెడతాడు. కానీ ఒక్క సంఘటనతో రాము తన మనసు మార్చుకొని హీరోగా కాకుండా విలన్ గా బతకడం మొదలు పెడతాడు. అలా ఇన్స్పెక్టర్ అయ్యిన రాముకి ఏమవుతుంది? ఈ క్రమంలో పాలిటిక్స్ వేలు పెడుతున్న పేరు మోసిన బిజినెస్ మెన్ భక్తవత్సలం (సత్యరాజ్) పాలిటిక్స్, యూట్యూబర్, ఒక తాంత్రికురాలు వూ (కృతి శెట్టి), పసుపు ముఖం గా పిలవబడే (గ్రూప్ హ్యాకర్స్)ల పాత్రలు ఏంటి అనేవి తెలియాలి అంటే ఈ సినిమా చూసి తెలుసుకోవాలి.